డిసెంబర్ - 2020

DECCAN LAND, HYDERABAD

100

₹30


# దక్కన్ ల్యాండ్


సామాజిక రాజకీయ మాసపత్రిక





- గురుకుల పాఠశాలలు బలోపేతం
- కొల్లాపురం రాగిరేకు శాసనం
- సైన్స్ - మానవత
- నగర పాలనలో మన పాత్ర


# దక్కన్ ల్యాండ్ ఎనిమిది సంవత్సరాల ప్రస్థానం...









తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2020 డిసెంబర్ సంచికతో 100 నెలలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తిచేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' కృషి చేసింది. ఇప్పటి వరకు వెలువడిన సంచికలను 12 నెలలకు ఒక సంపుటిగా (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో వచ్చే సంచికలను కూడా ఇదేవిధంగా తీసుకువస్తామని తెలియజేస్తున్నాం. ఆసక్తికలవారు ఒక్కో సంపుటిని రూ.400/-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం). 'ఐఎస్ఎస్ఎన్' ఆమోదం పొందిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక పట్ల చూపుతున్న ఆదరణకు ధన్యవాదాలు.











**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**

ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
3-6-712/2, స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288

Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com

**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAKMAHINDRABANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007




## గొంగడి (నల్లని ఉన్ని)

ఒకప్పుడు భారత సాయుధ దళాలకు సేవలందించింది 'గొంగడి' (సాంప్రదాయ నల్లని ఉన్ని నుండి నేసిన దుప్పట్లు). సరిహద్దుల్లో కఠినమైన శీతాకాలంను తట్టుకునేందుకు గొంగడి ఎంతో ఉపయోగపడుతుంది. ప్రత్యేకమైన నల్ల-ఉన్ని డెక్కానీ గొర్రెల జాతిని కోల్పోవడం మరియు మారిన స్థానిక మార్కెట్ వల్ల గొంగడి క్రాఫ్ట్ కనుమరుగైంది. తెలంగాణలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాల్లో గొంగడి నేతలు 600 కుటుంబాలు ఉన్నాయి. ఇంతకు ముందు ఈ సంప్రదాయం కురుమ సమాజానికి మాత్రమే పరిమితం చేయబడింది. కానీ ఇప్పుడు గొంగడి పునరుద్ధరించబడిన తరువాత, అన్ని కుల అడ్డంకులను అధిగమించింది. ప్రతి కులం మరియు సమాజం ఇప్పుడు ఈ వృత్తిలో పాలుపంచుకున్నాయి.

TELANGANA RESOURCE CENTRE

**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: desk.deccan@gmail.com website : www.deccanland.com







## మితవాది ముందుముల నరసింగరావు

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన 'తెలంగాణ తేజోమూర్తులు'లో రచయిత షబ్నవీజ్ వెంకట రంగారావు మితవాది అయిన ముందుముల నరసింగరావు గురించి చాలా విపులంగా రాసారు. మళ్లీ దక్కన్ ల్యాండ్ పత్రిక ముందుమల నరసింగరావు గురించి చాలా క్లుప్తంగా వివరించింది. నరసింగరావు పాత్రికేయుడిగా, రెండు ఆంధ్ర మహాసభ సమావేశాల అధ్యక్షునిగా, రయ్యత్ పత్రిక సంపాదకుడిగా, సంస్థానంలో హిందూ ముస్లిం సమైక్యత కోసం తన శక్తి మేరకు కృషి చేసిన దార్శనికుడిగా, ఆత్మకథా కర్తగా, రాజకీయ మేధావిగా చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. నాటి త్యాగధనుల్ని గురించి తిరిగి గుర్తు చేసిన, రయ్యత్ పత్రిక ద్వారా వారు సాగించిన సామాజిక సేవలను గుర్తు చేసిన దక్కన్‌ల్యాండ్ సంపాదకులకు ధన్యవాదాలు.

– ఎ. మధుసూదన్, రంగారెడ్డి జిల్లా

❖ ❖ ❖

## అలంపురం శాసనం

రచయిత స్థపతి ఈమని శివనాగిరెడ్డి 'బాదామీ చాళుక్య విజయాదిత్యుని అలంపురం ప్రశస్తి శాసనం'ను రేఖా చిత్రాలతో చాలా చక్కగా వివరించారు. దక్షిణకాశీగా పేరుగాంచిన, తుంగభద్రానది పక్కనున్న అలంపూరులోని బాలబ్రహ్మేశ్వరాలయంలోని శిల్పాల గురించి, అక్కడి శాసనాల గురించి విపులంగా వివరించారు. పులకేశి, వనవాసి కాదంబులు, అలూపులు, లాటులు, పశ్చిమగాంగ, కొంకణ మౌర్యులు, ఘూర్జరులు, చాళుక్యులు, కోసల, కళింగ, కుబ్జవిష్ణు వర్ధనుడు, విక్రమాదిత్యుడుల యుద్ధాలు, వారు నిర్మించిన దేవాలయాలు, గ్రామాలు, సంస్థానాలు గురించి కళ్లకు కట్టినట్లు తెలిపారు. అలంపురం విజయాదిత్యుని ప్రశస్తి శాసనం అలనాటి మేటి తెలంగాణా శాసనాల్లో ఒకటి. అది మొదటిసారిగా దక్కన్‌ల్యాండ్ ద్వారా చదవడం చాలా ఆనందంగా ఉంది.

– వెంకట చైతన్య, మహబూబ్‌నగర్

## ఆకట్టుకున్న కవర్ పేజీ

బంగారు తీగల 'జర్దొసి' ఎంబ్రాయిడరీ కవర్ పేజీ చాలా అద్భుతంగా ఉంది. జర్దొసి భారతదేశంతో పాటుగా ఇరాన్, అజార్ బైజాన్, ఇరాక్, కువైత్, టర్కీ, సెంట్రల్ ఆసియా, పాకిస్తాన్, బంగా తదితర దేశాలలో ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. జర్దోసికి కావల్సిన వస్తువులు, తయారు చేయు విధానం, 17వ శతాబ్దంలో ఎంతటి ప్రాచుర్యం పొందిందో తెలిపారు.

– పి. కళాంజలి, హైదరాబాద్

❖ ❖ ❖

## అడవి బిడ్డలకు డిజిటల్ పాఠాలు

నేటి కంప్యూటర్ యుగంలో ఆడుతూ పాడుతూ కళ్ళలో కదిలే చిత్రాలో పాఠాలను బోధిస్తే విద్యార్థుల మెదడులో నిక్షిప్తమవుతుందని భావించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఈ – డిజిటల్ పాఠాలను మొదలు పెట్టింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఈ పకథకాలు చక్కగా అమలు అయ్యేటట్లు తెలంగాణ రాష్ట్ర గిరిజన మంత్రిగా సత్యవతి రాథోడ్ బాధ్యతలు చేపట్టి అడవి బిడ్డల అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారు. వారి కోసం అమలు అవుతున్న పథకాలు తదితర విషయాలు తెలిపిన దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు కృతజ్ఞతలు.

– భూక్యా నాయక్, ఖమ్మం

❖ ❖ ❖

## సైన్స్ – నమ్మకం

లచ్చయ్య సర్ రాసిన 'ప్రకృతే నియంత్రిస్తుంది! – ప్రకృతే శాసిస్తుంది!!'లో సైన్స్ గురించి చాలా చక్కగా వివరించారు. రేపటి తరం ఆరోగ్యకరమైన వ్యవస్థలో ఎలా బతకాలో, ఉపాధ్యాయులకు విధిగా, ప్రజాస్వామిక, లౌకిక, శాస్త్రీయ, మానవీయ కోణాలు వుండాల్సిందే అంటారు. మరో రచయిత నాగసూరి వేణుగోపాల్ మౌఢ్యంతో పోరాడిన హేతువాది, న్యూక్లియర్ సైంటిస్ట్ 'డా॥ హెచ్. నరసింహయ్య'ను మననం చేసుకుంటూ వర్ధంతి సందర్భంగా సైన్స్ అండ్ హ్యూమనిజం తెలుగు అనువాదం చాలా బాగుంది.

– సుప్రియ, కడప ద

## పరిశోధకులకు శుభవార్త దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక** ISSN (International Standard Serial Number) **ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా** ISSN **2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింప జేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**
**"చంద్రం"** 3-6-712/2, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029 Telangana.
**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**
E-mail: desk.deccan@gmail.com
website: www.deccanland.com

- ఎడిటర్

ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 9 సంచిక : 4 పేజీలు : 60

డిసెంబర్- 2020


# లోపలి పేజీల్లో...




వేముల పెరుమాళ్ళు ........................ డా॥ దేవరాజు మహారాజు ........ 6

వికసించిన నూరు పూలు (ఎడిటోరియల్) ........................ ఎం. వేదకుమార్ ........ 7

ప్రణయ - చరిత్రకు పట్టం ........................ సంగిశెట్టి శ్రీనివాస్ ........ 9

కొల్లాపురం రాగిరేకు శాసనం (క్రీ.శ.672) ........................ ఈమని శివనాగిరెడ్డి ........ 13

ముసల్మానుల కన్నా ముందే వెలిసిన 'పహాడీ షరీఫ్ దర్గా' ........ పరవస్తు లోకేశ్వర్ ........ 17

5జీ టెక్నాలజీ..!! ........................ పుట్టా పెద్ద ఓబులేసు ........ 19

నగర పాలనలో మన పాత్ర ........................ మానవ హక్కుల వేదిక ........ 22

పవనశక్తిని వాడుదాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం ........ డా॥ బుర్ర మధుసూదన్‌రెడ్డి ........ 24

సీడీఎఫ్‌డీ జన్యు పరీక్షలకు కీలకం ........................ సువేగా ........ 26

గురుకుల పాఠశాలలు బలోపేతం ........................ కట్టా ప్రభాకర్ ........ 27

గొంగడి (నల్లని ఉన్ని దుప్పటి) ........................ చరిత ........ 35

సైన్స్ - మానవత ........................ డా॥ నాగసూరి వేణుగోపాల్ ........ 37

శాస్త్రీయ దృక్పథం - పద్ధతి!-6 ........................ డా॥ లచ్చయ్య గాండ్ల ........ 41

శబ్ద కాలుష్యం - సమస్యలు -చట్టం ........................ ముత్తన్నగారి రాజేందర్‌రెడ్డి ........ 45

మంటో కోపం ........................ మంగారి రాజేందర్ (జింబో) ........ 47

పిచ్చయ్య గారి బస్సు ........................ తడకమళ్ళ మురళీధర్ ........ 49

ఏ1 మరియు ఏ2 పాలు మానవాళి ఆరోగ్యంపై ప్రభావము ... డా॥కె. ప్రణయ్ కుమార్ ........ 51

గిరిజన మ్యూజియం ........................ ద్యావనపల్లి సత్యనారాయణ ........ 53

ఉప్ప మర ........................ బాలచెలిమి ........ 55

కాలుష్య నియంత్రణ దినోత్సవం ........................ దక్కన్ న్యూస్ ........ 57

పుస్తక పరిచయం ........................ దక్కన్ న్యూస్ ........ 58



సంపాదకులు

**మణికొండ వేదకుమార్**

9848044713

editordeccan@gmail.com

సహాయ సంపాదకులు

**కట్టా ప్రభాకర్**

**జుగాష్ విలి**

సర్క్యులేషన్

**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు

**సయ్యద్ ఖైజర్ భాష**

9030626288

ఫొటోగ్రాఫర్

**టి.స్వామి**

8374995555

కవర్‌పేజీ

**గొంగడి**

చిత్రాలు

**కూరెళ్ల శ్రీనివాస్**

layout & composing @

CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS

ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA

Mobile: 9030626288 Fax: 040-27635644

E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**


దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.




'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **'దక్కన్ ల్యాండ్'** లక్ష్యం.

# వేముల పెరుమాళ్ళు

ఇంటికి వాకిలి సాక్షి అన్నట్టు ఈ తెలుగింటికి, ఈ తెలంగాణ ఇంటికి వాకిలి లాంటి వాడు వేముల పెరుమాళ్ళు. తెలుగు భాషా సంస్కృతుల గూర్చి, తెలుగు జీవనానికి సంబంధించిన జాతీయాల గూర్చి వేముల పెరుమాళ్ళు ఒక జీవిత కాలపు కృషి చేశారు. అయితే ఆ కృషి గురించి తెలుగు సాహితీ లోకంలో జరగాల్సినంత చర్చ జరగకపోవడం విచారకరం. పెరుమాళ్ళు మాటల్లోనే చెప్పాలంటే మన సాహిత్య చర్చలన్నీ 'ఉత్తుత్తి పుట్నాలు – మూడు మూడు కుప్పలన్నట్లుగా సాగుతున్నాయి'.



మంచి మనిషిగా, నిగర్విగా గుర్తింపు ఉన్న పెరుమాళ్ళు కొంతకాలం రాజకీయాలలో కూడా ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి కరీంనగర్ జిల్లాలోని రాయికల్ మండల అధ్యక్షులుగా ఎన్నికై కొద్దికాలం పనిచేశారు. 1989లో శాసనసభకు కూడా పోటీచేశారు. కానీ గెలవలేకపోయారు. అయినా ఆయన ప్రజా జీవితానికి దూరం కాలేదు. సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండేవారు. అందువల్లే లేబర్ కాంట్రాక్టు సహకార సంఘం అధ్యక్షుడిగా, రాష్ట్రం టెలిఫోన్ కమిటీ సభ్యులుగా చాలాకాలం కొనసాగారు. అస్వస్థులై 17 సెప్టెంబర్, 2005 కన్నుమూసే నాటికి ఆయన వయసు 62 మాత్రమే.




వేముల పెరుమాళ్ళు 8 జనవరి, 1943న కరీంనగర్ జిల్లా రాయికల్ గ్రామంలో జన్మించారు. కోరుట్ల, జగిత్యాల, శ్రీకాళహస్తిలో హైస్కూలు చదువు పూర్తిచేసి గ్రామీణాభివృద్ధిలో డిప్లమా తీసుకున్నారు. ఇక సాహిత్య రంగాన 'గౌతమి సాహిత్య సమాఖ్య' కరీంనగర్ కార్యవర్గ సభ్యులుగా అనేక సభలు నిర్వహించారు. స్వయంగా ప్రసంగాలు చేశారు. 'తెలంగాణ జాతీయాల'పై ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం నుంచి ఎన్నో ప్రసంగాలు చేశారు. అవి గాఢమైన చింతనతో సూటిగా, స్పష్టంగా ఉండేవి. తన అనుభవాల్ని, ఆలోచనల్ని రంగరించి జాతీయాలను విశ్లేషిస్తూ ఉంటే ఎవరో వృద్ధ పండితుడు మాట్లాడుతున్నట్టు ఉండేది. నిజానికి అప్పుడాయన వయసు నలభైకి పైచిలుకు. చదువు స్కూలు పైనలే. కానీ ఆయన వాక్యం రసాత్మకం. శైలి ఒక ప్రవాహం. నిగూఢమైన అంశాల్ని వంగడిస్తున్నప్పుడు, వివరిస్తున్నప్పుడు ఆయనది మహా మేధావుల స్థాయి.

ఒక పది పుస్తకాలు ప్రచురించడానికి సరిపడినన్ని జాతీయాలు సేకరించిన పెరుమాళ్ళు అతి కష్టం మీద 2 వందల 70 పేజీల 'తెలంగాణ జాతీయాలు' 1998లో ప్రచురించగలిగారు. ఆ ఒక్క పుస్తకం అచ్చువేయడానికి పెద్దమొత్తంలో అప్పుకావడం వల్ల అది తనకు 'చిన్న ముండకు పెద్ద శోకం' అంటే శక్తికి మించిన పని అయ్యిందని చెప్పుకున్నారు. ఆ పుస్తకం చదివిని వారికి ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. ఎవరూ పట్టించుకోని జాతీయాల్ని ఉడతా భక్తిగా సేకరించి, వాటికి వివరణలు, వ్యాఖ్యానాలు రాసి ప్రసంగిస్తుంటే వినడం ఒక గొప్ప అనుభవం. ఆ విషయాన్ని ఆచార్య బిరుదురాజు రామరాజు, ఆచార్య యానకి కృష్ణకుమారి, డాక్టర్ దాశరథి రంగాచార్య వంటి నాటి సాహితీ ప్రముఖులు పుస్తకానికి రాసిన ముందు మాటలలో వివరించారు.

విశ్వవిద్యాలయాలు, అకాడమీలు సాహిత్య సంస్థలు చేయాల్సిన పనిని వేముల పెరుమాళ్ళు ఒంటరిగా చేశారు. ఉడుంపట్టు, దీక్ష, కార్యశూరత్వం గలవారు ఎలాంటి మహాకార్యాన్నయినా అలవోకగా చేయగలరని 'తెలంగాణ జాతీయాలు' పుస్తకం చూస్తే తెలుస్తుంది. పాఠకులు 'తంతే పరుపులో పడ్డట్టు పడతారు'.

తెలుగు సంస్కృతి అంతా ఒకటే! అయినా తెలంగాణ సంస్కృతిలో కొంత భిన్నత్వం ఉంది. భాషలో, యాసలో ప్రత్యేకత ఉంది. అందుకు కారణం సుమారు ఎనిమిది వందల సంవత్సరాలకు పైగా ఇతర జాతీయులు ఈ ప్రాంతాన్ని పాలించారు. తెలుగు చదవడం, రాయడం నిషేధింపబడ్డ రోజుల్లో కూడా తెలంగాణ ప్రజలు వారి భాషను, యాసను పదిలపర్చుకున్నారు. వారి సామెతల్ని, మౌళిక సాహిత్యాన్ని, లిఖిత సాహిత్యాన్ని భద్రపరుచుకున్నారు.

నిజాం పాలకులు సృష్టించిన ప్రతికూలమైన పరిస్థితులలో కూడా ఇక్కడి ప్రజలు వాటిని కాపాడుకోవడం ఒక సాహసవంతమైన చర్య. వ్యవసాయ పరంగా చూస్తే ఈ ప్రాంతపు భూములు పెద్దగా

(మిగతా 8వ పేజీలో)


# వికసించిన నూరు పూలు

నూరు పూలు వికసించనీ, వేయి భావాలు పరిమళించనీ..

ఇది నూరవ సంచిక. తెలంగాణ మలిదశ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో సెప్టెంబర్ 2012లో తొలి సంచిక వెలువడింది. ఒక సామాజిక రాజకీయ మాసపత్రికగా దక్కన్ ల్యాండ్ నిరాటంకంగా నూరు సంచికలు వెలువడటం సంతోషదాయకం.

సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలకు అందుబాటులో లేని తెలంగాణ ప్రాచీన చరిత్ర, వారసత్వ సంపద, భాష-సాహిత్యం- జానపద కళారూపాలతో కూడిన సాంస్కృతిక వైభవం, పోరాట తెగువ వంటి తరతరాల మౌలిక సంపదతో పాటు, సమైక్య పాలకుల అధిపత్యవిధానాలు, వివక్షత, నీరు, నిధులు, నియామకాలు వంటి ప్రాధాన్యతా అంశాలతో పాటు, ప్రజల ఆకాంక్షలకీ, పోరాటాలకీ అక్షర రూపం యిచ్చిన విశాలమైన కాన్వాస్ దక్కన్ ల్యాండ్.

తెలంగాణకు సంబంధించిన పలు మౌలిక అంశాలపై తెలంగాణ రిసోర్స్ సెంటర్ (TRC) నిర్వహించిన 200 "చర్చ"లకు, "ఫోరం ఫర్ ఎ బెటర్ హైద్రాబాద్" మరియు ఇతర వ్యక్తులు, సామాజిక సంఘాల కృషికి, సర్వేలకీ, విశ్లేషణలకీ, సలహాలకు, సూచనలకీ అక్షర రూపం దక్కన్ ల్యాండ్. తెలంగాణ సాధనలో ప్రజలను చైతన్యపరచి, ఉద్యమగమనంలో భాగస్వామిగా నిలిచిన పత్రిక దక్కన్ ల్యాండ్.




తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ పునర్‌నిర్మాణ కృషిలో తన పాత్రను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నది. తెలంగాణ ఏర్పాటుకు ముందూ ఆతర్వాతా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వివిధ అంశాలపై సామాజిక, రాజకీయ, సాంకేతిక, భాషా, సాహిత్య, సాంస్కృతిక మేధావుల విశ్లేషణాత్మక అభిప్రాయాలకు వేదికగా నిలిచి ప్రజల ముందుంచింది.

తెలంగాణ సర్వతోభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలు కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, హరితహారం, ఐటీ రంగం, గురుకుల పాఠశాలలు, వృత్తికులాలు, హెరిటేజ్ కాంప్రి హెన్సివ్ యాక్ట్ బిల్లు, మూసీరివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ఏర్పాటు, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో చేస్తున్న కృషి మరియు హైద్రాబాద్ నగరాభివృద్ధికి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ వంటి వాటిని ప్రభుత్వం చేపట్టిన అనేక ఇతర అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తెలియపరిచింది.


కోవిడ్-19 ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న సమయంలో దాని పుట్టుక - కారణాలు - నివారణ చర్యలు, రాజకీయ, సామాజిక, ఆర్థిక, మానవీయ సంబంధాలలో వచ్చే మార్పులు గురించి వివిధ రంగాలకు చెందిన పలువురు మేధావులను ఇంటర్వ్యూ చేసి వాటిని వరుసగా ప్రచురించింది.

వారసత్వ, పర్యావరణ, సామాజిక, సహజ వనరుల, జీవ వైవిధ్య పరిరక్షణ వెరశి ప్రజా సంక్షేమమే దక్కన్ ల్యాండ్ మౌలిక భావన.

ఇక ముందు కూడా ఈ కర్తవ్యాలతో ముందుకు సాగుతుంది. దీనికి మీ ఆదరాభిమానాలు, సూచనలు, సలహాలు మాకు అండగా నిలుస్తాయని ఆశిస్తున్నాం.

వేదకుమార్.యం
(మణికొండ వేదకుమార్)
ఎడిటర్

పంటలు పండేవి కావు. రాళ్ళు, రప్పలు, గుట్టలు, నీటికొరత, వ్యాపారానికి కూడా అనువైన ప్రదేశం కాదు. అందువల్ల ఆర్థికంగా బలపడే అవకాశాలే లేవు. అంటే అన్ని రకాల ప్రతికూల పరిస్థితులలో తెలంగాణ ప్రజలు తమ భాషను, యాసను, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ వచ్చారన్నది మనం గ్రహించాలి. సహృదయంతో అందులోని గొప్పతనం అర్థం చేసుకోగల వారికైతే అది అర్థమవుతుంది. అది అర్థం చేసుకునే ఒక అవకాశం వేముల పెరుమాళ్ళు మనకిచ్చారు. 'ఇది గుర్రం – ఇది మైదానం' అన్నట్లు తేటతెల్లం చేశారు.



'తెలంగాణ జాతీయాలు' ఏకాగ్రతతో మనసుపెట్టి చదివిన వారికి తెలుగు జాతి ఔన్నత్యం గూర్చి తెలుస్తుంది. మన పండుగలు, పబ్బాలు, పెళ్ళిళ్లు, పేరంటాలు, క్రీడలు, విందులు, వినోదాలు, నమ్మకాలు, కట్టుబాట్లు, ఆచరణలో ఉన్న వివిధ విధానాలు, వాటి వాటి ప్రత్యేకతలు అన్నీ కొంతవరకైనా తెలుస్తాయి. ఇంగ్లీష్ చదువులు ఎక్కువైపోయి, విదేశీ సంప్రదాయాలు మక్కువైపోయి తమ అస్థిత్వాన్ని తామే వదులుకుంటూ పరాయీకరణ చెందుతున్న నేటి యువతరం ఎంత సత్వరంగా తమను తాము గుర్తించుకుంటే అంత మంచిది. ఎన్నెన్నో అవరోధాల్ని తట్టుకుంటూ కొన్ని వేల సంవత్సరాల నుంచి అఖండ దీపంలా వెలుగుతూ వస్తున్న మన జానపద సంస్కృతి విలువను నేటితరం అర్థం చేసుకోవాలి. 'ఇంటోడు దొంగల్ని కల్సినట్టు కాకూడదు'.

మన పాతతరం మనుషులు ఏ రెండు నిముషాలు మాట్లాడినా అందులో పుష్కలంగా జాతీయాలు, సామెతలు, పొడుపు కథలు, పదాలు అలవోకగా వినిపించేవి. ఇప్పుడు ఈ మారిన కాలంలో అన్నీ మారిపోయాయి. 'చిత్తు బొత్తయ్యింది' అంటే తారు మారయ్యింది. భాష కాలుష్యమై పోయింది. యాస కాలుష్యమైపోయింది. జానపదుల ఆత్మసౌందర్యం గుబాళించే జాతీయాలు కనుమరుగై పోతున్నాయి. ఈ కనిపించని వరదల్లోంచి, ఉప్పెనలోంచి, వాయుగుండాల్లోంచి, సునామీల్లోంచి మనల్ని మనం రక్షించుకోక తప్పదు. అలాంటి ముఖ్యమైన విషయాన్ని ఎత్తిచూపి మన బాధ్యతను మనకు గుర్తు చేసిన పెరుమాళ్ళు చిరస్మరణీయులు.

పరభాషా దురాక్రమణ వల్ల మన జాతీయాలెన్నో కాలగర్భంలో కలిసిపోయాయని ఆయన ఆవేదన చెందారు. 'పోయింది పొట్టు, ఉన్నది గట్టి' అన్న పెద్దల వాక్యానికి కట్టుబడి, ఆయన తెలంగాణ మారుమూల పల్లెల్లోంచి జాతీయాలు పోగుచేశారు. ఆయనకు అదొక యజ్ఞం. అదొక తపస్సు. ఒక్కోసారి జాతీయం వెంట సామెత, సామెత వెంట జాతీయం కలిసి ఉంటాయి. తల్లీ పిల్లల్లాగా, అది విడదీయరాని బంధం, జాతీయాల్లో అక్కడక్కడా కొంత బూతు తొంగిచూస్తుంది. అయితే అది నాగరికులైన అక్షరాస్యుల దృష్టి కోణంలో మాత్రమే బూతు. వారి దృష్టిలో అంటే జానపదుల లేదా నిరక్షరాస్యుల దృష్టిలో అది బూతు కాదు. వారు అమాయకంగా, సహజంగా, స్వచ్ఛంగా, స్వచ్ఛందంగా పదాలు వాడతారు. మనం వాటిని వారి కోణంలోంచే, వారి స్థాయిలోంచే పరిశీలించాలి.

వేముల పెరుమాళ్ళు ఈ విషయంలో ఎంతో సాహసవంతుడు. తెలంగాణ జాతీయాల్ని పరిరక్షించడం తన కర్తవ్యమని, జీవిత ధ్యేయమని భావించారు. యధాతథంగా జాగ్రత్తగా వాటిని గ్రంథస్తం చేశారు. ఒక విధంగా చెప్పాలంటే తరతరాల తెలంగాణ సామాజిక చరిత్రను గ్రంథస్తం చేశారన్న మాట. 'పిర్రలు చూసి పీటలు వేసే కాలమిది' వేముల పెరుమాళ్ళు వంటి వారి గూర్చి ఎవరు మాట్లాడుతారు?

*(తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన*
***'తెలంగాణ తేజోమూర్తులు'*** *నుంచి)*

–డా॥ దేవరాజు మహారాజు

చందాదారులుగా చేరండి! **దక్కన్ ల్యాండ్** చందాదారులను చేర్పించండి!

'ఎం.వేదకుమార్ సంపాదకత్వంలో ప్రజాఉద్యమాల వేదికగా ఆరంభమైన 'దక్కన్‌ల్యాండ్' తెలుగు సామాజిక రాజకీయ మాసపత్రిక పర్యావరణం, వారసత్వం, విపత్తునివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వృత్తి కులాలు, వారి నైపుణ్యత, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూలతో పాఠకులకు మరింత చేరువ అవుతుంది. పత్రిక మరిన్ని వర్గాలకు చేరడంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావుల అమూల్య సహకారాన్ని కోరుతున్నాం. చందాదారులుగా చేరడంతోపాటు తమకు తెలిసినవారిని చందాదారులుగా చేర్పించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

**మా చిరునామా**

DECCAN LAND
**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029. Mob: 9030626288
E-mail:desk.deccan@gmail.com, www.deccanland.com


**చందా వివరాలు:**

| | | |
|---|---|---|
| వార్షిక చందా | : | రూ. 300 |
| 2 సం॥లకు | : | రూ. 600 |

*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎం.ఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

# ప్రణయ - చరిత్రకు పట్టం

తెలుగునాట ఎంతోమంది సాహితీవేత్తలు తమ ఇంటి పేరు తోనే ప్రసిద్ధులు. ఆ రచయితలు సీమాంధ్ర ప్రాంతం వారైనా వారి ఇంటిపేర్లున్న ఊళ్లు తెలంగాణలో ఉన్నాయి. వాళ్లు కూడా తమకు తెలంగాణాతో అనుబంధమేదో ఉన్నదనే భావించారు. ముఖ్యంగా బ్రాహ్మణులు తాము పౌరోహిత్యం చేస్తున్న/ నివసిస్తున్న ఊరిపేర్లనే ఇంటిపేరుగా స్థిరపరచుకున్నారు. అట్లాంటి వారిలో రాచకొండ విశ్వనాథశాస్త్రి, కందుకూరు వీరేశలింగం, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, ముదిగొండ వీరభద్రమూర్తి, ఆదిభట్ల నారాయణ దాసు, తెలకపల్లి రవి ఇట్లా కొన్ని వందలమంది పండితులు, రచయితలున్నారు. ఇంకా చెప్పాలంటే వారందరికీ కలిపి ఉమ్మడిగా 'గోలకొండ' వ్యాపారస్తులు అని పేరు. తెలం గాణలో కూడా అనేకమంది తమ ఇంటిపేరుకి బదులుగా ఊరిపేరుతోనే ప్రఖ్యాతులయిన వారున్నారు. దేవులపల్లి రామానుజాచార్యులు, జమలాపురం కేశవరావు ఇంకా చాలామంది ఉన్నరు. హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రామకృష్ణా రావు మహారాష్ట్ర ప్రభావంతో తన 'పుల్లమ రాజు' ఇంటి పేరును పుట్టినూరుని బట్టి బూర్గులగా మార్చుకున్నడు. మహా రాష్ట్రలో ఎక్కువమంది తమ పేరుపక్కన ఊరుపేరుని జోడించుకుంటరు. ఉర్దూ రచయితలు ఇలా ఊరిపేరుని తమ పేరుకు జోడించు కోవడం ఆనవాయితి. షకీల్ బదాయునీ, సాహిర్ లూథియాన్వీ, జోష్ మలియాబాద్, మజ్రూ సుల్తాన్‌పురీ ఇట్లా చాలా మంది ఉన్నరు. కన్నడంలో ఇటీవల హత్యకు గురైన మల్లేషప్ప మడివాళ్లప్ప (ఎం.ఎం) 'కల్బుర్గి' తన ఊరిపేరు తోనే ప్రసిద్ధి. అయితే తన ఊరిపేరును కావాలనే కలం పేరుగా మార్చుకున్నవాడు దోరవేటి. రంగారెడ్డి జిల్లాలోని నేటి మండల కేంద్రం ధారూరు పూర్వనామం దోరవేటి.




ఈ దోరవేటి రచనలతో ముఖ్యంగా కథలతో 20-25 యేం డ్లకుపైగా పరిచయమున్నప్పట్టికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం దోర వేటిని సన్నిహిత మిత్రుడిని చేసింది. సోదరుడిగా మార్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో మార్పులు తీసుకురావడానికి వేసిన కమిటీలో దోరవేటి ఉన్నాడు. నేను కూడా అందులో భాగస్వామిని కావడంతో ఇద్దరం రోజూ కలుసుకోవడానికీ, ఆయన బహుముఖ ప్రజ్ఞను ప్రత్యక్షంగా చూడ్డానికి అవకాశం చిక్కింది. కథ, నవల, కవిత, పద్యం, పాట, వ్యాస ప్రక్రియలతోబాటుగా అవధానం, గాత్రం, చిత్రలేఖనంలో కూడా ప్రతిభను ప్రదర్శించాడు. అట్లాంటి దోరవేటి వెలువరిస్తున్న 'అసమా న వీరుడు-అనురాగ దేవత' చారిత్రక నవల తెలుగు నవలా సా హిత్యానికి మేలైన జోడింపు. ఒక రకంగా ఇంతకుముందు రాసిన మరోశివాజీ నవలకు ఇది కొనసాగింపు. కథ దానికి తగ్గట్టుగా కథనం. ఆ కథనం ఆకట్టుకునే విధంగా ఉండడమే గాకుండా, కమనీయంగా కండ్ల ముందట బొమ్మల్ని సాక్షాత్కరింపజేసిన నవల ఇది. టైమ్ మెషిన్‌లో మూడు వందల యేండ్ల ఎనుకకు తీసుకు పోయిన నవల ఇది.

'ఉన్నది ఉన్నట్లుగా రాస్తే అది చరిత్రవుతుంది'. దానికి కల్పన జోడించి రాస్తే కావ్యం, నవల, కథ అవుతుంది. తెలుగు సాహిత్యంలో శ్రీపాద కృష్ణమూర్తి నాటకం 'తిలక్ మహారాజు', విశ్వనాథ, కొడాలి ఆంజనేయులుల సంయుక్త రచన 'అవతార పరివర్తనం', దువ్వూరి రామిరెడ్డి 'కాంగ్రేస్ వాలా' స్వాతంత్ర్యోద్యమ సందర్భంలో వచ్చిన చారిత్రక నాటకాలు. రాజశేఖర శతావధాని- అమరసింహ చరిత్ర, పుట్టపర్తి నారాయణా చార్యులు- షాజి, సి పాయి పితూరి ఖండ కావ్యాలు, మధునా పంతుల సత్యనారాయణ -ఆంధ్రపురాణం, ముదిగొండ వీరభద్ర మూర్తి - ఝాన్సీరాణి, వందేమాతరం, సి. నారాయణ రెడ్డి -కర్పూర వసంతరాయలు, విశ్వనాథ నాయకుడు లాంటి చారిత్రక కావ్యాలు భారతదేశ గత వైభవాన్ని, ఘనతను అక్షరీక రించాయి. నోరి నరసింహశాస్త్రి, విశ్వనాథ సత్యనారా యణ, అడివి బాపిరాజు, ఒద్దిరాజు సోదరులు, సురవరం ప్రతాపరెడ్డి తదితరుల చారిత్రక నవలలు తెలుగుసాహిత్యంలో 1861 నుంచి వెలువడ్డాయి. తెలుగు సాహిత్యంలో వెలువడ్డ తొలి నవల కంబుకంధర చరిత్ర కూడా చారిత్రక నవలే! దీన్ని రాసింది తెలంగాణకు చెందిన తడకమళ్ళ వేంకటకృష్ణారావు. ఆ తర్వాత రంగరాజ చరిత్ర, రాజ శేఖర చరిత్ర, హేమలత, హేలావతి ఇలా అనేక చారిత్రక నవలలు వెలువడ్డాయి.

తొలుత తెలుగు సాహిత్యంలోకి బెంగాలీ నవలలు తర్జుమా అయ్యాయి. తెలంగాణలో ఉర్దూ, ఇంగ్లీషు, మరాఠీ ప్రభావంతో నవలలు వెలువడ్డాయి. అవి స్థానిక చరిత్రను ప్రతిఫలింపజేశాయి. సురవరం ప్రతాపరెడ్డి అలభ్య నవల 'శుద్ధాంతకాంత', ఒద్దిరాజు

సోదరుల 'రుద్రమదేవి', బిరుదురాజు రామరాజు 'సదాశివరెడ్డి' మొదలైనవున్నాయి. అడివి బాపిరాజు రాసిన నవలల్లో ఒకటి రెండు తప్ప అన్నింటికీ వస్తువు తెలంగాణే! ఆయన హైదరాబాద్‌లో మీజాన్ పత్రిక సంపాదకుడిగా ఉన్న కాలంలో (1944-47) అందులో సీరియల్‌గా అచ్చేశాడు. రుద్రమదేవి సినిమా ద్వారా ఇటీవల పాపులర్ అయిన 'గోన గన్నారెడ్డి'ని మొట్టమొదట నవలగా మలిచిండు. ఏరోజు కారోజు బాపిరాజుగారు కూర్చొని డిక్టేట్ చేస్తూ ఉంటే వాటిని కంపోజ్ చేసేవారట. దీంతో విషయంపై బాపిరాజు గారి కున్న పట్టు తెలుస్తుంది. అట్లాంటి ప్రజ్ఞనే దొరవేటి ఈ నవలలో ప్రదర్శించాడు.

రొమాన్స్, సాహసం, యుద్ధ వ్యూహాలు, ఎత్తుగడలు, దేశభక్తి, మతవిశ్వాసాలు, బ్రాహ్మణాధిపత్యం, రాజనీతిజ్ఞత అన్నీ కలగలిపి బాజీరావు-మస్తానీల సాహస, ప్రేమకథను దొరవేటి నవలగా మలిచిండు. 18 ఏండ్లకే మరాఠా రాజ్య ప్రధానమంత్రి పదవి చేపట్టి, చేసిన అన్ని యుద్ధాల్ని గెలిచి కేవలం 42వ యేట 1740లో మరణించిన బాజీరావు గురించిన కథ ఇది. శివాజీని ఆదర్శంగా తీసుకొని వాటిని చివరి వరకూ కొనసాగిస్తూ దేశ శ్రేయస్సు కోసం అవసరమైతే సర్వం త్యాగం చేయాలని చెప్పే కథ ఇది. మతమేదైనా ప్రేమించిన స్త్రీని ఎట్టి పరిస్థితుల్లోనూ, ఎన్ని అడ్డంకులు, ఇబ్బందు లెదురైనా పాణంగా చూసుకోవాలని చెప్పే కథ ఇది. మత విశ్వాసాలేవైనా కార్యనిర్వహణలో అవి అడ్డంకి కారాదు అని చెప్పిన కథ ఇది. సమాజంపై బ్రాహ్మణాధిపత్యం, అందులో దక్కనీ బ్రాహ్మణులపై కొంకణస్థ బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని రికార్డు చేసిన నవల ఇది. దాదాపుగా 1720-1742 సంవత్సరాల మధ్యకాలంలో మరాఠా రాజ్యం దాని పరిసరాల్లోని నిజాం, బుందేల్‌ఖండ్, మాళవ, గుజరాత్, ఢిల్లీ, ఆగ్రాలతో చేసిన యుద్ధాలు/ సయోధ్యలు ఇందులో చోటు చేసుకున్నాయి.

**రొమాన్స్, సాహసం, యుద్ధ వ్యూహాలు, ఎత్తుగడలు, దేశభక్తి, మతవిశ్వాసాలు, బ్రాహ్మణాధిపత్యం, రాజనీతిజ్ఞత అన్నీ కలగలిపి బాజీరావు-మస్తానీల సాహస, ప్రేమకథను దొరవేటి నవలగా మలిచిండు. 18 ఏండ్లకే మరాఠా రాజ్య ప్రధానమంత్రి పదవి చేపట్టి, చేసిన అన్ని యుద్ధాల్ని గెలిచి కేవలం 42వ యేట 1740లో మరణించిన బాజీరావు గురించిన కథ ఇది. శివాజీని ఆదర్శంగా తీసుకొని వాటిని చివరి వరకూ కొనసాగిస్తూ దేశ శ్రేయస్సు కోసం అవసరమైతే సర్వం త్యాగం చేయాలని చెప్పే కథ ఇది. మతమేదైనా ప్రేమించిన స్త్రీని ఎట్టి పరిస్థితుల్లోనూ, ఎన్ని అడ్డంకులు, ఇబ్బందులెదురైనా పాణంగా చూసుకోవాలని చెప్పే కథ ఇది.**

ఈ నవల రాసిన సందర్భం వేరు ఇప్పుడు పుస్తకంగా వస్తున్న సందర్భం వేరు. మొదట 'భారతీయ పరిరక్షణ' అనే జాతీయ మాస పత్రికలో ఈ నవల డిసెంబర్ 2013 నుంచి జూలై 2015 వరకు సీరియల్‌గా అచ్చయింది. సీరియల్‌గా వెలువడుతున్న కాలంలో మతసహనం/అసహనంపై దేశంలో పెద్దగా చర్చ లేదు. నిజానికి అది ఎన్నికల సంధికాలం కాబట్టి అంతా 'సంయమనం' పాటించారు. ఇప్పుడు పరిస్థితి వేరు. ధబోల్కర్, పన్సారే, కల్బుర్గిలు ఛాందసుల చేతిలో హతమయ్యిండ్రు. ఇందులో మొదటి ఇద్దరూ నవలా క్షేత్రమయిన షాహు పాలనా ప్రాంతం వారే! ఇక తినే తిండిపై ఎన్నడూ లేని విధంగా దుమారం రేగుతోంది. ఆంక్షలు విధిస్తున్నారు. బీఫ్ ఈటర్లపై దాడులు జరుగుతున్నయి.

సరిగ్గా ఇదే అసహనాన్ని ఈ నవల్లో బ్రాహ్మణాధిపత్యం ప్రదర్శించింది. బాజీరావు పీష్వా కులం రీత్యా బ్రాహ్మణుడైనప్పటికీ వృత్తిరీత్యా ప్రధాని కావడంతో అందుకు తగ్గట్టుగానే అలవాట్లు మారాయి. యుద్ధ సమయాల్లోనూ, విందుల్లోనూ మాంసం తినే వాడు. మాంసం తిన్నందున అతన్ని, అతడితో పాటు కుటుంబాన్ని కులం నుంచి వెలివేయాలని ప్రయత్నిస్తారు. బుందేల్‌ఖండ్ రాజు ఛత్రసాల్‌కు ముస్లిం స్త్రీ వల్ల పుట్టిన మస్తానీని వివాహమాడినందుకు మత భ్రష్టుడయ్యిండంటూ బాజీరావుని సామాజిక బహిష్కరణకు బ్రాహ్మణులు పూనుకుంటారు. మొత్తం మరాఠా రాజ్య ప్రధానికే మాంసం తినడం సమస్య అయ్యిందంటే ఇక సామాన్య ప్రజలపై ఈ బ్రాహ్మణాధిపత్యం ఏవిధంగా ఉండిందో అంచనా వేయొచ్చు. బయట బహిష్కరణల పర్వం కొనసాగుతుండగానే మస్తానీని అంతః పురంలో అంతంజేసేందుకు బాజీరావు తల్లి రాధాబాయి, మొదటి భార్య కొడుకు బాలాజీరావులు కుట్ర పన్నుతారు. అయితే ఈ కుట్రని బాజీరావు మొదటి భార్య కాశీబాయి పసిగట్టి విఫలం జేస్తుంది. అయినప్పటికీ నవల విషాదాంతంగా ముగుస్తుంది.

మస్తానీతో రోమాన్స్‌తోపాటు శత్రువుల గుండెల్లో నిద్రబోయే అవిశ్రాంత పోరాట యోధుడిగా, రణతంత్ర వీరుడిగా, ప్రధానిగా, తండ్రిగా, భర్తగా, అన్నగా, ప్రజా పక్షపాతిగా, భావుకుడిగా బాజీరావు భిన్న పార్శ్వాలను దొరవేటి సమర్థవంతంగా తీర్చి దిద్దిండు. ఇందులో ఉపయోగించిన భాష కథతోపాటుగా మనం నడిచేందుకే గాకుం డా వస్తువుని ఇంటర్నలైజ్ చేస్తుంది. వాచ్యం చేయకుండానే కంఠస్వరం కనబడుతది. వినబడుతది. భాషతోనే హావభావాలు, కరవాలాల ఝుళిపింపులు వినబడతయి. దాదాపు 300 యేండ్ల కిందటి కథను ఇయ్యాలటి భాషలో రాస్తుండడంతో ఆనాటి వాతావరణం కళ్లముందర కనిపించేలా చేయడం వర్ణనల ద్వారా కొంత మేరకే సాధ్యమైతది. అయినా దొరవేటి ఆ అడ్డంకిని అధిగమిం చిండు. పాత్రోచిత భాష రాయడమనేది కొంచెం కష్టమే! కాపలా దారుడు, ప్రధాని ఇద్దరూ మాట్లాడుకునే సమయంలో వెంట వెంటనే భాష మారడం. మారిన భాష పాఠకుడికి ఇబ్బంది లేకుండా సాఫీగా సాగడం కష్ట సాధ్యమైన పని. దాన్ని దొరవేటి హైవే మీద రోల్స్ రాయిస్‌లో ప్రయాణంగా చేసిండు. ఈ నవల చదివిన తర్వాత నాకు ఎదురైన అనుభవమది. ఎందుకంటే దొరవేటి ఫోన్‌చేసి అన్న నువ్వు నా నవలకు ముందుమాట రాయాలని అడుగంగనే. ఇప్పటికీ పుస్తకావిష్కరణల తేదీలు నిర్ణయించుకొని నా

ముందుమాట కోసం ఆగిన ప్రచురణలు నాలుగైదున్నయి. మళ్ళీ ఇది ఒప్పుకోవడమంటే ఇబ్బంది అయితదేమో అని కొంచెం ఆలోచించిన. అయితే అంతకు కొద్దిరోజుల ముందే మరోశివాజీ నవల సదివిన కాబట్టి సరే అన్న. సరే అంటూనే టైమియ్యాలె అని కూడా చెప్పిన. టైమియ్యాలే అంటే నా ఉద్దేశం ఓ నెల రోజుల సమయం తీసుకుందామనుకున్న. కాని వారం రోజుల్లోనే అన్న రాసుడయిందా అని అడిగిండు. ఆవి ష్కరణ డేట్ కూడా చెప్పిండు. ఇగ తప్పదని నవల చదవడం ఆరంభిస్తే ఎక్కడ ఆగకుండా పూర్తి చేసిన. ఈ మధ్య కాలంలో ఒకే సిటింగ్‌లో కంప్లీట్‌గ చదివిన పుస్తకమది.

దేశ సమగ్రత నిలవాలన్నా, మనమంతా ఒక్కటే అనే భావన పెంపొందాలన్నా, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలన్నా ఒక భాషలోని సాహిత్యం ఇంకో భాషలోని వారికి అందుబాటులోకి రావాలి. అలాగే ఒక ప్రాంతంలోని చరిత్ర, చారిత్రక వ్యక్తులు, వారి ఘనత, ప్రాధాన్యత ప్రజలందరికీ తెలియాలి. లేదంటే ఎక్కడేమి జరిగినా కన్సర్న్ లేకుండా పోతుంది. మనవాళ్ళే అనే భావన సన్నగిలుతుంది. ఇది జాతి మనుగడకే ముప్పుతెస్తుంది. ఈ ముప్పుని అధిగమిం చడంలో జాతీయ స్థాయిలో సాహిత్య అకాడెమీ, జాతీయ బుక్‌ట్రస్ట్ కొంతమేరకు ఈ పనిని చేస్తున్నాయి. అయితే అవి ఆశించిన స్థాయిలో లేవు. అయితే సంస్థలు, ప్రభుత్వాలు చేయాల్సిన పనిని తన భుజస్కంధాలపై వేసుకొని చారిత్రక, సాంస్కృతిక ఆదాన్– ప్రదాన్‌లో భాగంగా వెలువడుతున్న ఈ 'అసమానవీరుడు– అనురాగ దేవత'కు స్వాగతం.

> **దేశ సమగ్రత నిలవాలన్నా, మనమంతా ఒక్కటే అనే భావన పెంపొందాలన్నా, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలన్నా ఒక భాషలోని సాహిత్యం ఇంకో భాషలోని వారికి అందుబాటులోకి రావాలి. అలాగే ఒక ప్రాంతంలోని చరిత్ర, చారిత్రక వ్యక్తులు, వారి ఘనత, ప్రాధాన్యత ప్రజలందరికీ తెలియాలి. లేదంటే ఎక్కడేమి జరిగినా కన్సర్న్ లేకుండా పోతుంది. మనవాళ్ళే అనే భావన సన్నగిలుతుంది. ఇది జాతి మనుగడకే ముప్పుతెస్తుంది. ఈ ముప్పుని అధిగమించడంలో జాతీయ స్థాయిలో సాహిత్య అకాడెమీ, జాతీయ బుక్‌ట్రస్ట్ కొంతమేరకు ఈ పనిని చేస్తున్నాయి. అయితే అవి ఆశించిన స్థాయిలో లేవు.**

ఈ నవలకు తెలంగాణకు కూడా సంబంధముంది. నిజాము, నాజర్ జంగ్‌తో బాజీరావు యుద్ధ సన్నివేశాలే కాదు. నవలా నాయిక మస్తానీ మూలాలు తెలంగాణలో ఉన్నాయి. అయితే చరిత్రకారుల్లో ఈ విషయంలో భిన్నాభిప్రాయాలుండడంతో బహుశా దొరవేటి ఆ విషయాన్ని దాటవేసి ఉండొచ్చు. మస్తానీ తల్లి రుహానీ బాయి పర్షియన్. ఈమె నిజాం ఖాందాన్‌లోని మహిళ. ఈ విషయాన్ని జి.ఎస్. ఛాబ్రా తన 'అడ్వాన్స్ స్టడీ ఇన్ ద హిస్టరీ ఆఫ్ ఇండియా 1707–1803, భాగం –1' పేర్కొన్నడు. ఇక్కడ మస్తానీ గురించి కొంచెం చెప్పుకోవాలె. రజియా సుల్తానాలాగా మస్తానీ కూడా యుద్ధరంగంలో ఆరితేరిన యోద్ధ. కత్తిసాములోనూ, గుర్రపు స్వారీలోనూ, బల్లెం విసరడంలోనూ ఆమెకు తిరుగులేదు. ఈ విషయాన్ని నవలలో బాజీరావు తమ్ముడు చిమ్మాజీతో ఆమె తలపడ్డప్పుడు దొరవేటి చెప్పిండు. ఇంతటి అసమాన పోరాట పటిమతో పాటు నృత్యం, సంగీతంలోనూ ఆమెకు ఎదురులేదు. నిజానికి బాజీరావు ఫిదా అయింది ఆమె గాత్రానికే! ఆమె నృత్యానికి ఒక ప్రత్యేకత ఉందని మస్తానీ జీవిత చరిత్రను మరాఠీలో రాసిన ఇనాందార్ పేర్కొన్నాడు. అందెల రవళితోనే రాగాలు పలికించేదని ఆయన చెప్పిండు. అలాగే 'మస్తానీ' జీవిత చరిత్రను మరాఠీలో డి.జి.గాడ్సే 1989లో రాసిండు. మస్తానీకి బాజీరావు పీష్వా వల్ల కలిగిన ఏకైక సంతానం శంషేర్. ఈతడు ఇప్పటి గోవా–మహారాష్ట్ర సరిహద్దులోని బందా జాగీర్దారుగా ఉండి పానిపట్టు యుద్ధంలో మరాఠాల తరఫున పాల్గొన్నడు.

ఈ మధ్యకాలంలో టీవీల్లో రాణాప్రతాప్, రజియా సుల్తానా, జోధా అక్బర్, ఝాన్సీ లక్ష్మీబాయి, టిప్పుసుల్తాన్, రాణి పద్మిణీ, శివాజీ, రాణి చెన్నమ్మ ఇట్లా అనేక చారిత్రక సీరియళ్ళు ప్రసారమై నయి. ఒకప్పటి రామాయణ, మహాభారత ట్రెండ్ తర్వాత ఇప్పుడు చారిత్రక సీరియళ్లదే కాలమని చెప్పొచ్చు. వీటికి ప్రేక్షాకాదరణ కూడా ఎక్కువ గానే ఉన్నది. రాత్రి పదిగంటలకొచ్చే మహారాణా ప్రతాప్ సీరియల్‌ని స్కూలు పిల్లలు కూడా చూసి చర్చించుకుంటున్నారంటే దాని పాపులారిటీని అర్థం చేసుకోవొచ్చు.

ఇక సినిమాలకొస్తే బాహుబలి, రుద్రమదేవి తెలుగువారు తీసిన సినిమాలు. ఇవి దేశవ్యాప్తంగా తెలంగాణవారి ప్రతిభతో పాటు చరిత్రను (కొంత కల్పితమున్నా) రికార్డు చేశాయి. అలాగే హిందీలో రజియా సుల్తానా అంతకు ముందు నుంచి రాబోయే బాజీరావు మస్తానీ వరకు అనేక చారిత్రక సినిమాలు తెరకెక్కాయి. సంజయ్ లీలాభన్సాలీ గత రెండేండ్లుగా సస్పెన్స్‌లో పెట్టి నిర్మించిన 'బాజీరావు మస్తానీ' త్వరలో విడుదల కానున్నది. గతంలో ధీరు బాయి దేశాయి 1955లోనే 'మస్తానీ' పేరుతో ఈ కథను తెరకెక్కిం చిండు. చరిత్రను దృశ్యమానం చేసినట్లయితే నిరక్షరాస్యులకు కూడా అది అర్థమవుతుంది. నిరక్షరాస్యులు అధికంగా ఉన్న మన దేశంలో అందుకే సినిమాలు అంత పాపులారిటీని సంతరించుకున్నాయి.

చరిత్ర విలువ తెలువని వాండ్లు హైటెక్కు యుగంలో 'చరిత్ర చదువులు' అవసరం లేదని అహంభావాన్ని ప్రదర్శించిండ్రు. పండితులు శివాజీ మొదలు టిప్పుసుల్తాన్‌లను కాంట్రవర్షియల్ చేస్తున్నరు. ఇట్లాంటి సందర్భంలో విషాదాంతమే అయినప్పటికీ ఒక అద్భుతమైన రొమాంటిక్ హిస్టారిక్ నవలను వెలువరిస్తున్న దొరవేటిని అభినందిస్తూ, అభిమానంతో ముందుమాట రాయమని అడిగినందుకు ధన్యవాదాలు.

–సంగిశెట్టిశ్రీనివాస్,
m:98492 20321
e: sangishettysrinivas@gmail.com






## సదర్ ఉత్సవాలు

సదర్‌తో హైదరాబాద్ అనుబంధం విడదీయలేనిది. ఎన్నో దశాబ్దాలుగా నగరంలో జరిగే ఈ వేడుకలు పశుపోషణతో ప్రజలకు గల అనుబంధాన్ని చాటుతున్నాయి. ఒకప్పుడు రూ.లక్షల విలువైన మహిషాలు ఈ వేడుకలకు వన్నె తీసుకు వచ్చాయి. నేడు రూ. కోట్లు విలువజేసే మహిషాలను సైతం దూరప్రాంతాల నుంచి ఈ వేడుకల్లో పాల్గొనేందుకు రప్పిస్తుండడం విశేషం. ఎంతో మంది యాదవులు, ఇతర వర్గాల వారు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. **– దక్కన్ న్యూస్**



అలనాటిమేటి తెలంగాణ శాసనాలు-4

# బాదామీ చాళుక్య మొదటి విక్రమాదిత్యుని

# కొల్లాపురం రాగిరేకు శాసనం(క్రీ.శ.672)

కొల్లాపురం. మళ్లీ అలంపురం తరువాత నేను జీవితంలో గుర్తుంచుకోవాల్సిన రెండో తెలంగాణా పట్టణం. అలంపురంలో ఉద్యోగం చేస్తున్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లా, కొల్లాపూర్ తాలూకా, జటప్రోలు దేవాలయాలు శ్రీశైలం జలాశయ నీటి ముంపుకు గురౌతున్నందున, వాటిని ఎగువకు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొల్లాపురంలో అందుకోసం దేవదాయశాఖ, సబ్‌డివిజన్ ఉన్న జటప్రోలు, మంచాలకట్ట, మల్లేశ్వరం, చిన్నమారూరు దేవాలయాల చిత్రాలు గీసి, రాయి రాయికీ నంబర్లు వేసే పనికి చాలా మంది శిల్పులు కావాలి. గాబట్టి అలంపూరు నుంచి నన్ను కొన్నాళ్లపాటు కొల్లాపూరుకు డిపుటేషన్ మీద పంపారు. అలంపూరులో బస్సెక్కి మారమునగాల దగ్గర దిగి, అరిగిలి (పుట్టి)పై కృష్ణానదిని దాటి (తొలి అనుభవం) వనపర్తి తాలూకా, యాపర్లకు చేరుకొని, మళ్లీ బస్సెక్కి కొల్లాపురం చేరుకొన్నాం. సబ్‌డివిజన్ ఆఫీస్‌లో బస. ఆరోజు ఆదివారం. ఊరు చూద్దామని బయలుదేరా. ముందుగా జటప్రోలు రాజప్రసాదం, దాని ముందు విశాలమైన రోడ్డు, ఆ రోడ్డు కిరువైపులా సంత, సంతలో జనం, కొత్తగా అనిపించింది. రాజాగారి ప్యాలెస్ ముందు గంటకొట్టే విధానం, ఎత్తైన ధర్వాజ, యూరోపియన్ శైలి నిర్మాణం వింతగా ఉన్నాయి. కొల్లాపూర్ అయ్యంగారి హోటల్లో భోంచేసి విశ్రాంతి తీసుకున్నాం.

> బాదామీ చాళుక్య మొదటి విక్రమాదిత్యుని రాగిరేకు శాసనం ఇంతకు ముందు నేను చెప్పిన కొల్లాపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో అప్పటి ప్రధానోపాధ్యాయుడు 1967లో రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించినది. అతని పేరేమిటో, అతనికి ఎలా దొరికాయో వివరాల్లేవు.

మరుసటిరోజు మల్లేశ్వరానికి జీపులో ప్రయాణం. నేను, నాతోపాటు ప్రస్తుత యాదాద్రి ఆలయ నిర్మాణ స్థపతి వేలు. ఇంకా నా సహోద్యోగులు సుబ్రమణి, భారతి, రాజేంద్ర అందరం కలిసి జీపులో ఉన్నాం. మల్లయ్యగారనే సూపర్‌వైజర్ జీపును గతుకుల రోడ్డుపై కొండలు, గుట్టలూ దాటుకుంటూ తీసుకెళ్తుంటే ఎక్కడో స్విట్జర్‌లాండ్‌లో ప్రయాణిస్తున్నామా అన్న ఆలోచన. గంటసేపటికి మల్లేశ్వరంలో ఓ ఇంట్లో దిగాం. పునరావాసం కింద ఖాళీ అయే ఊరు గాబట్టి, కరెంటు లేదు. మట్టిరోడ్లు. దిగుడుబావి నీళ్లు. అలా ఊరుబయట కెళ్దామని బయలుదేరాం. ఎదురుగా ఎటుచూచినా కొండలే. కొండ, కోనల్లో కవ్విస్తూ కదలాడుతున్న కృష్ణానది కనిపించింది. మనసు పులకరించింది. దిగి స్వచ్ఛమైన నీళ్లు తాగి, ఊడదీసే గుళ్ల దగ్గర కెళ్లాం. ఆశ్చర్యం! ఒకే చోట 12 గుళ్లు. కొంచెం పక్కగా మరో 3. మొత్తం 15 దేవాళాలు. ఒక చక్కటి తోరణ ద్వారం. ఆలయ సముదాయం చుట్టూ మట్టి పేరుకు పోయింది. ఈ ఆలయాలన్నింటికీ నంబర్లు వేసి రాయిరాయి కొలతలు తీసి, ఉన్నవి ఉన్నట్లుగా డ్రాయింగు వేసి భద్రపరచి, వాటి ఆధారంగా ఎగువన పునర్‌నిర్మించాలని మాకు అప్పటి డిప్యూటీ స్థపతి పెరుమాళ్లుగారు తర్ఫీదునిచ్చారు.

మళ్లీ ఊళ్లో కొచ్చి ఆగిరి బాలస్వామి అంగట్లో సబ్బు, పేస్టు కొనుక్కొని బసకు చేరుకున్నాం. మాకు మల్లేశ్వరం బాలయ్య వంట చేసే వాడు. ఆరోజు రాత్రి పెట్రో మాక్సులైటు వెలుతురులో జొన్న రొట్టె, పుంటికూర (గోంగూర) పప్పు. ఎంత బాగుందో. మొదటిసారిగా జొన్నరొట్టె తినటం. చాలా రుచిగా ఉంది. కొన్నాళ్లు పని చేసిన తర్వాత, మళ్లీ సోమశిల మీదుగా, కొల్లాపూర్‌కు ప్రయాణం. దాదాపు 12 కి.మీ.లు కొండలు, లోయలు, దట్టమైన అడవి, అపురూపమైన నెమళ్లు, జింకలు, పక్షులు. ఒక్కసారిగా మను చరిత్రలో ప్రవరాఖ్యుడు దిగిన ప్రదేశం గుర్తుకొచ్చింది. కొల్లాపురం డివిజన్ ఆఫీసులో ఒకరోజు విశ్రాంతి. ఆఫీసు పక్కనే విశాలమైన కొల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డిగారు. కొంచెం సేపు ముచ్చటించిన తర్వాత మళ్లీ ఆఫీసు. ఆరోజు మ్యాట్నీ చూచి, పొద్దు కూకుతుండగా, కాలినడకన మళ్లీ మల్లేశ్వరం ప్రయాణం. ఇది 1980 జనవరి నెల సంగతి.

ప్రస్తుతం చర్చిస్తున్న బాదామీ చాళుక్య మొదటి విక్రమాదిత్యుని రాగిరేకు శాసనం ఇంతకు ముందు నేను చెప్పిన కొల్లాపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో అప్పటి ప్రధానోపాధ్యాయుడు 1967లో రాష్ట్ర పురావస్తు శాఖకు అప్పగించినది. అతని పేరేమిటో, అతనికి ఎలా దొరికాయో వివరాల్లేవు. ఈ శాసన సంక్షిప్త వివరాలు ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ వార్షిక శాసన నివేదిక 1967 పే.20లో ఉన్నాయి. అటు తరువాత, ఎన్. మార్కండేయశర్మ, **'కొల్హాపురం ప్లేట్స్ ఆఫ్ విక్రమాదిత్య-1'** పేరిట **ఎ.పి. గ్రాఫికా ఆంధ్రిక-4లో** పే.9-12లో ఆంగ్లంలో ఒక వ్యాసాన్ని ప్రచురించారు. ప్రభుత్వం ప్రకటించిన

మహబూబ్‌నగర్ జిల్లా శాసన సంపుటాల్లోగానీ, తెలంగాణా శాసనాల్లో గానీ, తెలంగాణా శాసన సంపుటాల్లోగానీ ఈశాసనం లేదు. **ఈ శాసనాన్ని తెలుగులో ప్రచురించిన ఘనత దక్కన్‌ల్యాండ్‌కే దక్కుతుంది.**


శాసనాన్ని విడుదల చేసింది మొదటి విక్రమాదిత్యుడు. బాదామీచాళుక్య చక్రవర్తి రెండో పులకేశి, మూడో కొడుకు. ఇతన్ని గురించిన ప్రస్తావన ఐహోలు శాసనం (కెవి రమేష్ 1984, పే.101)లో కనిపిస్తుంది. మొదటి విక్రమాదిత్యుడు తురిమెళ్ల శాసనాన్ని (ఎఇ 29, పే.160), కర్నూలు శాసనాన్ని (జెబిబిఆర్ఏఎస్-16, పే.223-233), తెబుర్ణి (మహారాష్ట్ర) శాసనాల్ని (జెఇఎస్ఐ- IX పే1. జెఇఎస్ఐ 1983, పే.32), గద్వాల శాసనాన్ని (ఇఐ-10, పే.100) హైదరాబాదు రాగిరేకు శాసనాల్ని (ఇండియన్ యాంటిక్వరీ-6, పే.75), సవనూరు రాగిరేకు శాసనాన్ని (ఇఐ-27, పే.115), రామాపురం శాసనాన్ని (జెఇఎస్ఐ-7, పే.78), ఆముదాలపాడు రాగిరేకు శాసనాన్ని (ఎఇ-32, పే.175), అలంపూరు శాసనాన్ని (ఇఐ.వా.40,పే.31), పణ్యాల శాసనాన్ని (తెలంగాణా శాసనాలు-2, పే.5), తలమంచి రాగిరేకు శాసనాన్ని (ఇఐ-9 పే.98), రత్నగిరి శాసనాన్ని (జెబిబి ఆరుఏ ఎస్-16, పే.227) విడుదల చేశాడు. ఈ శాసనాన్ని కాక, విజయాదిత్యుని అలంపురం ప్రశస్తి శాసనం, దక్కన్‌లాండ్, నవంబర్ 2020, విక్రమాదిత్యుని గురించిన వివరాలనందిస్తున్నాయి. ఒక్కసారి, బాదామీ చాళుక్య వంశక్రమాన్ని పరిశీలిస్తే, జయసింహుడు మూలపురుషుడు. అతనికి రణరాగుడు, రణవిక్రముడు బుద్ధవర్మ అని ముగ్గురు కొడుకులు. రణరాగుని కొడుకైన మొదటి పులకేశికి కీర్తివర్మ, మంగళేశులతో చాళుక్యుల పాలన స్థిరపడింది. కీర్తివర్మ క్రీ.శ.566 నుంచి క్రీ.శ.591 వరకూ, మంగళేశుడు క్రీ.శ.591 నుంచి క్రీ.శ.609 వరకూ పాలించారు. క్రీ.శ.610 నుంచి క్రీ.శ.642 వరకు పాలించిన రెండో పులకేశి పాలనలో తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు చాళుక్యుల ఆధీనంలో కొచ్చాయి. రెండో పులకేశి కాలంలో తీరాంధ్రలో, అతని తమ్ముడు కుబ్జ విష్ణువర్ధనుడు రాజుగా, తూర్పు లేక వేంగీచాళుక్యరాజ్యం ప్రారంభమైంది.

రెండో పులకేశికి నలుగురు కొడుకులు (ఆదిత్య వర్మ, చంద్రాదిత్య, మొదటి విక్రమాదిత్య, ధరాశ్రయ జయసింహుడు)ల్లో మూడో వాడైన మొదటి విక్రమాదిత్యుడు క్రీ.శ.654 నుంచి క్రీ.శ.681 వరకూ పాలించారు. బాదామి నుంచి పాలించినా, కన్నడ నాడులోనూ, అతని ఆధీనంలోనున్న తెలంగాణా, రాయలసీమల్లో అతని శాసనాలు దొరికాయి. వీటిలో ఒక శాసనమే ప్రస్తుత కొల్లాపూర్ రాగిరేకు శాసనం.

**శాసనపాఠం :**


**మొదటిరేకు రెండో పక్క :**

1. జయత్యావిష్కృతం విష్ణోర్వారాహంక్షోభితార్ణవం దక్షిణోన్నత దంష్ట్రాగ్ర విశ్రాంతభువనంవపుః
2. శ్రీమతాం సకలభువన సంస్తూయ మానమానవ్యస గోత్రాణాం హారతీపుత్రాణాం సప్తలోక



3. స్వస్తి మాతృభిస్సప్త మాతృభిర్వర్ధితానాం కార్తికేయ పరిరక్షణ ప్రాప్త కళ్యాణపరం
4. పరాణాం భగవన్నారాయణ ప్రసాద సమాసాదితవరాహ లాంఛనేక్షణ
5. వశీకృతాశేష మహీభృతాం చలుక్యానాంకులమలంకరిష్ణో రాశ్వమేధావభృధస్నాన
6. పవిత్రీకృతగాత్రస్య శ్రీపొలికేశి వల్లభ మహారాజస్య ప్రపౌత్రః పరాక్రమాక్రాన్త వ
7. నవాస్యాది పరన్నృపతిమణ్డల ప్రణివద్ధ విశుద్ధకీర్తేః శ్రీ కీర్తివర్మ పృధివీవల్ల
8. భమహారాజస్య పౌత్రః సమరసంసక్తసకలోత్తరాపధేశ్వర శ్రీహర్షవర్ధనపరా


**రెండో రేకు - మొదటి పక్క :**



9. జయోపలబ్ధ పరమేశ్వరా పరమ్రనామధేయస్య సత్యాశ్రయ శ్రీ పృధివీవల్లభ మహారాజాధిరాజ
10. పరమేశ్వరస్య ప్రియతనయః రణశిరసి రిపునరేంద్రాన్ది శిధిశి జిత్వా వ(స్వ) వంశజాలక్ష్మీ ప్రా(ప్తః)ప్య
11. (చ) పరమేశ్వరతాం అనివారిత విక్రమాదిత్యః అపిచైక(ఏ) వచిత్ర కష్ట(ణ్ణ) కాఖ్యదివ్యాశ్వేనస
12. ర్వం (ర్వా) న్నాయాదావి (న్వి) జే (జి) త్య స్ప విక్రమాక్రాన్త సకల మహీమండలాధిరాజ్యా(జ్యో) విక్రమాదిత్యసత్యా
13. శ్రయ శ్రీపృధివీవల(ల్ల)భ మహారాజాధిరాజ పరమేశ్వర స్సర్వ(ర్వా)నాజ్ఞా పయతి విదితి

14. మస్తువో స్మాభి(భిః) స్వరాజ్య విజే(జ)య సత్తత్సశ (సప్తదశ) సంవత్సరే ప్రి(పృ)థివీపతి రాజేన విజ్ఞాపితే కార్తీక
15. పౌర్ణ మాష్యా(స్యా)ం మాతా పిత్రోరాత(త్మ)నశ్చ పుణ్యయశోభి వృద్ధయే భారద్వాజ ప(స) గోత్రాయశ్రీ
16. స్వామి (నః) పుత్రాయ సోమవర్మాణేతచ్చుపు (త్పుపు) త్రాయ వాద్ద ఊణ్ణ (భ) తు(కృ)ష్ణవేణ్ణస్సే (స్యో)త్తర తోటీ కొట్టాత్తశీ

**రెండో రేకు రెండో పక్క :**



17. మస్యా(ని) ఆదిరాజమానేన అష్టోత్తరశత నివర్తనం క్షేత్రం (చ) దత్తం అస్మద్వంశైః (స్యై) రన్యైశ్చ
18. పరిపాలనీయ(న్త) స్యో పదధాతకా(కాం) పన్చ మహాపాతక సంయుక్తా భవన్తయు (ఉ) క్తంచ భ
19. (గ) వతాదే (వే) దవ్యాసేన వ్యాసేన। బహుభిర్వసుధాభుతా (క్తా) రాజభిస్సక (గ) రాభి(ః) యస్యయస్య
20. యదాభూమి త్య(స్త్ర) స్యతస్య తథా ఫల(మ్) స్వ ద్రత్తాం పరదత్తాం వా యో హరేత వసుం
21. ధరాం షష్టిం వర్ష సహస్రాణి విష్టాయాం జాయతే క్రిమిః

ఈ శాసనంలోని మానవ్యస గోత్రానికి చెంది, హారీతి పుత్రులుగా, సప్తమాతల చేత వృద్ధి, కార్తికేయని పరిరక్షణలో కళ్యాణ పరంపరను పొందుతున్న వారు, భగవన్నారాయణుని చేత వరాహలాంఛనాన్ని పొందిన వారుగానూ చెప్పబడింది. చాళుక్య కుల తిలకునిగా కీర్తి గడించిన, అశ్వమేధయాగం చేసి అవవృధస్నానంతో పవిత్రుడైన శ్రీ పులకేశివల్లభమహారాజు మునిమనుముడును, పరాక్రమంతో, వనవాసి మొదలైన రాజులచే కీర్తించబడిన కీర్తివర్మ పృధ్వీవల్లభమహారాజు మనుమడును, ఉత్తరాపశ్వరుడైన శ్రీహర్ష వర్ధనుని ఓడించిన సత్యాశ్రయ పృధ్వీవల్లభ మహారాజాధిరాజైన రెండో పులకేశి ప్రియతనయుడూ, దైవాశ్వమైన చిత్రకంఠంపై అధిరోహించి యుద్ధాల్లో అనేక మంది రాజుల్ని, దాయాదుల్ని జయించి సకల మహామండలాధిరాజుగా, సత్యాశ్రయునిగా, పరమేశ్వరునిగా కీర్తి గించిన (మొదటి) విక్రమాదిత్యుడు, పృధివీపతి రాజు విజ్ఞప్తితో, మాతాపితరులకు పుణ్యంకోసం, భరద్వాజ గోత్రానికి చెందిన స్వామి మనుమడు, సోమశర్మకును కొడుకును మారు రెండు గ్రామంలో 108కు, కృష్ణానది ఉత్తర ఒడ్డునగల కొట్టాత్త సీమలో ఆదిరాజమానంలో 108నివర్తనాల భూమిని దానం చేసినట్లు పేర్కొనబడింది. మొదటి విక్రమాదిత్యుడు ఈ శాసనాన్ని క్రీ.శ.672వ సం॥లో విడుదల చేశాడు. శాసన లిపి క్రీ.శ.7వ శతాబ్దినాటి తెలుగు – కన్నడ లిపిగా చెప్పుకోవచ్చు. ఈ శాసనాక్షరాలు, తూర్పు చాళుక్య మొదటి జయసింహుని శాసనాక్షరాలను పోలి ఉన్నాయి.

ఈ శాసనం సంస్కృత భాషలో ఉంది. అక్షరాల పొందికలో, మ, షలకు తేడాలేదు. 'నృపతి మండల'లోని 'మ' 'ష'లాగ ఉంది. తొలి చాళుక్య రాజుల శాసనాల మాదిరిగానే, రేఫానికి ముందు ద్విత్వాక్షర ముంది (కాత్తి ్ కేయ). వార్తిమా(ష్యా)(స్యా)లో 'స' బదులు 'ష' అక్షరముంది. 'ల' 'ళ' కారాల తేడా కనిపిస్తుంది. 'విజయ సంవత్సరే' కి బదులు 'విజయ సంత్సరే' అని ఉంది. 'వ', 'ఫ' అక్షరాల మధ్య తేడా కనిపించటంలేదు. అలాగే పృధ్వి అన్న పదం 'ప్రిధ్వి'గా ఉంది. పాలనా సం॥న్ని పేర్కొంటూ దాన్ని 'సప్తదశ' 'సత్తత్సశ' అని చదువుకోవాలి.

ఈ రాగి రేకు శాసనంలో రెండు రేకులు ఒక కడియానికి బిగించబడి ఉంది. కడియం పైన చాళుక్య చిహ్నమైన వరాహ లాంఛనముంది. ఒక్కో రేకు 23×7.3 సెం.మీ. కొలతలతో ఉన్నాయి. మొదటిరేకు రెండో పక్క 8, రెండో రేకు మొదటి పక్క 8, రెండో పక్క 5, మొత్తం 21 పంక్తులున్నాయి. రెండురాగిరేకులూ కడియమూ కలిపి 1000 గ్రా. బరువున్నాయి.

తెలుగు భాషలో తొలిసారిగా **దక్కన్‌ల్యాండ్**లో ప్రచురించబడిన ఈ శాసనం తెలంగాణాలోని కొల్లాపూరులో దొరకటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎక్కడ బాదామి, ఎక్కడ కొల్లాపురం!

**–ఈమని శివనాగిరెడ్డి–స్థపతి**
m : 9848598446
e : nagireddy@malaxmi.in

ద

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbrachitecture.com

# MNR EDUCATIONAL TRUST

# 2-23 B / 350, Bhagyanagar (Phase III), Near HMT Hills, Opp : JNTU Kukatpally, Hyderabad – 500 072,
Ph : +91-40 - 23890835, 23899795, Fax : +91-40 -23897380

## MNR HIGHER EDUCATION CAMPUS

MNR Nagar, Narsapur Road, Sangareddy,Gr. Hyderabad - 502 294, A.P.
Cell : (0) 99597 36679, (0) 99662 33332, (08455) 230524, 230525.
E-mail : info@mnrindia.org website : mnrindia.org

*Enriching Lives Through Education & Health ...*



MEDICAL
DENTAL
AYURVEDA
PHARMACY
NURSING
ENGINEERING
PHYSIOTHERAPY
EDUCATION
ARTS & SCIENCE
SCHOOLS

♦ 42 Top Grade Institutions ♦ 35 Years Track Record ♦ 42000 Students ♦ 1800 Faculty Members

**MNR EDUCATIONAL TRUST** established in 1974 at Hyderabad is a leading education power house in South India. The Trust governs 42 Institutions with 42,000 students & 1800 teaching staff in its various institutions. MNR Educational Trust offers courses ranging from Primary education to Graduation / Post – Graduation & Research.



## Facilities

- 110 acres Lushgreen campus
- Central Library
- Separate Hostels for Boys & Girls
- Virtual Class rooms
- Outdoor & Indoor Sports
- Well connected by Air, Rail and Road
- Airport pick-up on request
- Separate & Secured (A/c, Non-A/c) hostels for Boys & Girls
- Wi-fi Internet Facility on campus
- Frequent Academic updation to Parent
- Modern Mess/Canteen facility serving delicious food
- Sports Complex with GYM, Indoor & Outdoor games
- Super Market & Canteen Facility
- 24 Hrs. Medical Facility in campus
- ATM Banking Facility
- Digital Classrooms

## 42 top Grade Institutions

- MNR Medical College
- MNR Dental College
- MNR Ayurveda Medical College
- MNR College of Physiotherapy
- MNR Master of Science (Medical) College
- MNR Institute of Paramedicals
- MNR College of Nursing
- MNR School of Nursing
- MNR College of Pharmacy
- MNR College of Engineering & Tech.
- MNR PG Teacher Education Colleges (M.Ed)
- MNR Teacher Education Colleges (B.Ed)
- MNR Elementary Teacher Education Colleges (D.Ed)
- MNR Rural PG College of Education (M.Ed)
- MNR TPT Teacher Education Colleges
- MNR Degree Colleges
- MNR Junior Colleges
- MNR Residential Junior Colleges
- MNR Residential Schools
- MNR Group of Schools



M N Raju
Chairman





M. Ravi Varma
Director.


# ముసల్మానుల కన్నా ముందే వెలిసిన

# 'పహాడీ షరీఫ్ దర్గా'

గణగణగంటలు మ్రోగే గుళ్ల గోపురాలు, అజాలు వినిపించే గుంబజ్‌లు మినార్లు, ఆదివారం ప్రాతఃకాలం ప్రార్థనలతో కళకళలాడే చర్చ్‌లు, చాపెల్స్‌లు లేకపోతే ఈ హైద్రాబాద్ నగరం ఇంత అందంగా కనబడేదా? హారం ఒకటే కాని అందులోని పువ్వుల రంగులు మాత్రం వేరువేరు.

**"తూ హిందు బనేగ న / ముసల్మాన్ బనేగ**
**ఇన్సాన్ కి ఔలాద్ హై / ఇన్సాన్ బనేగ"**

సరిగ్గా ఈ తత్వాన్నే సూఫీ ఇజం ప్రచారం చేసింది. వైష్ణవ మత ప్రచారానికి ఆళ్వార్లు ఎలాగో, శైవ మత ప్రచారానికి నాయనార్లు ఎలాగో, ఇస్లాంను ప్రచారం చేసిన వారే సూఫీ తత్వవేత్తలు. వీరు కాలధర్మం చెందాక భక్తులు వీరికి సమాధులను నిర్మించి ప్రార్థనలు, కీర్తనలు చేసారు. ఉర్దూలో వాటిని దర్గాలు అంటారు. నగరంలో పహాడీ షరీఫ్ దర్గా, జాహంగీర్ పీర్ దర్గా, మౌలాలీ దర్గా, యూసుఫియాన్ దర్గా, హుస్సేన్ షా వలీ దర్గా చాలా మహిమ కల్గిన, పవిత్రమైన దర్గాలు. హిందూ ముస్లింలందరూ భక్తి ప్రపత్తులతో వెళ్లి పూజలు, ప్రార్థనలు చేసి ఫాతెహాలను సమర్పించి, మన్నత్‌లను మొక్కుకుంటారు. హిందూ పూజా విధానంలోని పద్ధతులు, పువ్వులను సమర్పించటం, దీపాలు అగరొత్తులు వెలిగించటం, ప్రసాదం పంచటం లాంటి వన్నీ మనం ఈ దర్గాలలో చూడవచ్చు. హిందూ, ముస్లిం సమైక్యతకు సరిఐన సంకేతాలు ఈ దర్గాలు.



సరే ఇక పహాడీ షరీఫ్‌కు వెళ్దాం పదండి.

పహాడీ షరీఫ్ అంటే పవిత్రమైన గుట్ట అని అర్థం. చార్మినార్ నుండి 85వ నంబర్ బస్సు ఎక్కితే అలియాబాద్, ఫలక్‌నుమా, చెన్నరాయని గుట్ట అంటే చంద్రాయణ్ గుట్ట, బార్కాస్ దాటితే శ్రీశైలం వెళ్లే దారిలో కుడివైపు ప్రశాంతమైన పచ్చని వాతావరణంలో ఈ పహాడీ షరీఫ్ కనబడుతుంది. అంచెలంచెలుగా వొంపుసొంపులు తిరుగుతూ రాతిమెట్లు పైవరకూ ఉంటాయి. వాటిపై భక్తి ప్రపత్తులతో పాదం మోపగానే ప్రతి రాయి "రామపాదం సోకిన రాయిలా" మనల్ని పులకింపచేస్తుంది.

ఇంతకూ దీని మహత్తు ఏమిటో?

హైద్రాబాద్, హైద్రాబాద్ నగరంగా రూపొందక ముందు కాకతీయుల కాలంలో ఇదొక చిన్న పల్లె. దాని ముద్దుపేరు మంగళాపురం. ఆ పల్లెను ఒక గొల్లరాణి పరిపాలించేది. ఆమె ఒక కొండమీద ఒక చిన్న కోటను కట్టించింది. ఆ యాదవరాణి నిర్మించిన కోటను స్థానికులు "గొల్లకొండ" అని పిలవసాగారు. తర్వాత పొరుగునే ఉన్న బలమైన రాజ్యం బహమనీ నవాబు మొదటి మహ్మద్‌షా ఆ యాదవరాణిని ఓడించి ఆ గొల్లకొండను గోల్‌కొండ అన్నాడు. మంగళాపురం అని నోరు తిరగక తన పేరు వచ్చేటట్లు మహమ్మద్ నగర్ అన్నాడు. కుతుబ్‌షాహీల కాలంలో మహమ్మద్ నగర్ మళ్లీ పేరు మార్చుకుని హైద్రాబాద్‌గా అవతరించింది.

సరే మళ్లీ కొంచెం వెనక్కి వెళ్దాం.

కాకతీయుల కాలంలో మంగళాపురంలో ఇంకా ముసల్మానులు ప్రవేశించని కాలంలో సుమారు క్రీ.శ. 1250లో అనగా ఇప్పటికి 665 సం॥ల క్రింద బాబా షర్ఫొద్దీన్ అనే సూఫీ యోగి మంగళాపురంలోకి ప్రవేశించాడు. అతను అరేబియా దేశస్తుడు. అష్టకష్టాలు పడి కాలినడకన అంబరాన్ని చుంబించే హిందూకుష్ పర్వతాలలోని కైబర్, బోలాన్ కనుమలు దాటి హిందుస్థాన్‌కు వచ్చి మరొక సూఫీ తత్వవేత్త నిజాముద్దీన్ ఔలియాను ఢిల్లీలో కలిసి ఆయనకు శిష్యుడయ్యాడు. గురువు ఆదేశాల మేరకు దక్కన్‌కు ఒంటరిగా ప్రయాణం ప్రారంభించాడు. అంబరాన్ని చుంబించే వింధ్య పర్వతాలను అధిగమించి, నర్మదా నదిని దాటి దక్షిణదేశ ముఖద్వారం బుర్హాన్‌పూర్ ద్వారా మంగళాపురం చేరి మూసీనదికి దక్షిణాన ఉన్న ఒక గుట్టపై నివసించసాగాడు. తనకు తెలిసిన వనమూలికల వైద్యం ద్వారా స్థానిక ప్రజలకు ఆప్తుడయ్యాడు. భాష రానందున మౌనమునిలా ఆ గుట్టపైనే తన ఏకాంత మనో వల్మీకంలో నిరంతర ధ్యానంలో మునిగి తేలేవాడు. పసుల కాపర్లు ఇచ్చే పాలు, పండ్లు అపుడపుడూ స్వీకరించేవాడు. అతను ఏ దేశస్తుడో, ఏ మతమో తెలియని ఆ పల్లె ప్రజలు అతనిని సాధువుగా భావించి పూజించారు.

**జో జిస్సే మిలా సీఖా హమ్నే / గైరోఁకోభీ అప్నాయా హమ్నే**

(ఎవరు కలిసినా వారి నుండి నేర్చుకున్నాం. ఇతరులను కూడా మనవాళ్లుగా మార్చుకున్నాం)

ఇదీ మన భారతీయ మనస్తత్వం.

ఒకరోజు గుట్టక్రింది సమీప గ్రామానికి వచ్చి తనకో సహాయం చేయమని సైగల ద్వారా అభ్యర్థించాడు. చిత్తం అని ప్రజలు వినయంగా చేతులు జోడించారు. కొండమీద ఒక ఆవు చనిపోయింది. దాని అంత్యక్రియలకు మీరు సహాయం చేయాలి అన్నాడు. పదండి అన్నారు ప్రజలు. బాబా షర్ఫొద్దీన్ ముందుకు సాగి గుట్టను అధిరోహిస్తున్నాడు. ప్రజలు గౌరవంగా కాస్తా వెనకగా అనుసరి స్తున్నారు. కొండ పై భాగం చేరుకోగానే ఒక దివ్యశక్తి ఆయన చుట్టూ ఒక వలయంగా కమ్ముకుంది. కండ్లు మిరుమిట్లు గొల్పుతుంటే ఆ శక్తి నెమ్మదినెమ్మదిగా అంతరించింది. దాంతో పాటే బాబా కూడా అంతర్ధానమైనాడు. అదే స్థలంలో ఒక ఆవు నిర్జీవంగా నేలపై పడి ఉంది. దాని తలపై ఒక వస్త్రం కప్పబడి ఉంది. భక్తులు ఆ వస్త్రాన్ని కొంచెం తొలగించి చూడగా ఆ ఆవు తలలో వారికి బాబా ముఖం కనిపించింది. ప్రజలు భక్తి ప్రపత్తులతో అక్కడే సమాధి కట్టారు. పర్షియన్ భాషలో సమాధిని "దర్గా" అంటారు.

ఒక ముస్లిం సూఫీ సాధువుకు హిందూ ప్రజలు కట్టిన సమాధిపేరే "పహాడీ షరీఫ్ దర్గా".

ఆగండాగండి. అప్పుడే అయిపోలేదు. ఈ సందర్భంలో దర్గాకు సంబంధించి మరో రెండు కథలు కూడా చెప్పుకుందాం.

ఆరవ నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ బాబా షర్ఫొద్దీన్ భక్తుడు. ఎంత కులాసాల, విలాసాల భోగజీవితం గడిపినా అదే సమయంలో చిత్తశుద్ధితో కూడిన ఆధ్యాత్మిక జీవితాన్ని కూడా గడిపేవాడు. అది ఆయన జీవన వైరుధ్యం. ఒంటికాలిపై నిలుచుని గంటల తరబడి ప్రార్థనలు చేయడం, రోజుల తరబడి ఉపవాసాలు చేయడం ఆయన విపరీత మనస్తత్వం.

*ఆరవ నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ బాబా షర్ఫొద్దీన్ భక్తుడు. ఎంత కులాసాల, విలాసాల భోగజీవితం గడిపినా అదే సమయంలో చిత్తశుద్ధితో కూడిన ఆధ్యాత్మిక జీవితాన్ని కూడా గడిపేవాడు. అది ఆయన జీవన వైరుధ్యం. ఒంటికాలిపై నిలుచుని గంటల తరబడి ప్రార్థనలు చేయడం, రోజుల తరబడి ఉపవాసాలు చేయడం ఆయన విపరీత మనస్తత్వం.*

ఆయన బాబా సమాధి వద్ద కొన్ని రోజుల తరబడి ఉండేవాడు. అక్కడ ఆయన ఉన్నన్ని రోజులు అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుండేది. అక్కడున్న సమీప గ్రామాలలో హిందువులు, శాఖాహారులు కావున ప్రత్యేకంగా శాఖాహార భోజనాలు కూడా ఏర్పాటు చేసేవారు. భోజనాలకు వచ్చిన వారెవరు మిగిలిన పదార్థాలను ఇంటికి పట్టుకెళ్లరాదనే నియమం ఒకటి అమలులో ఉండేది.

ఒకనాడు ఒక పేద బ్రాహ్మణ బాలుడు తను భోజనం చేసిన తర్వాత మరికొన్ని పదార్థాలను రహస్యంగా తన పంచె చివరలో మూటగట్టుకుని వెళ్లుతుండగా కాపలాదారులు గమనించి అతడిని పట్టుకున్నారు. ఆ సంగతి అక్కడే మకాం వేసిన నవాబుకు కూడా తెలిసింది. ఆ బాలుడిని పిలిపించారు. వాడు రాగానే నవాబుగారి పాదాలపై మోకరిల్లి క్షమించమని ప్రార్థించాడు. అక్కడి కొండ క్రిందనే ఉన్న చిన్న పల్లెలో తన ఇల్లు ఉందని, అక్కడ తన అక్క నిండు గర్భిణిగా ఉండి ఇంతదూరం నడిచి రాలేక తనకు ఈ పని అప్పగించిందని విన్నవించుకున్నాడు. మనస్సు కరిగిన నవాబుగారు వెంటనే సేవకులకు ఆజ్ఞాపించి ఒక పెద్ద వెండి పళ్లెంలో షడ్రుచుల శాఖాహార పదార్థాలను అమర్చి ఆ బాలుడి వెంట వెళ్లి ఆమెకు అందచేయమని అన్నాడు. సేవకులు తిరిగి వచ్చి ఆ బాలుడు చెప్పింది నిజమేనని నవాబుకు తెలియచేసారు. దానితో దయార్ద్రహృదయుడైన ఆ నవాబు తానున్న అన్ని రోజులు ఆ గర్భిణికి భోజనం సరికొత్త వెండి పళ్లెంలో పట్టుకెళ్లాలని, ఆ పళ్లాన్ని తిరిగి తీసుకు రాకుండా ఆమెకే ఇచ్చి వేయాలని హుకుం జారీ చేసాడు. పైగా ఆ యువతి పండంటి పిల్లడిని కనాలని ప్రతిరోజు బాబా దర్గా వద్ద మొక్కుకునేవాడు.

మరొక మజేదార్ కహానీ కూడా వినండి.

నవాబ్ మహబూబ్ అలీగారు ఒకనాడు ఒక బంగారు బాలికను చూసి మనసు పారేసుకుని ఆమె తల్లిని రప్పించి "నీ కూతుర్ని నాకు నజరానాగా సమర్పించగలవా" అని సున్నితంగా అడిగాడు. దాంతో ఆమె ఉబ్బితబ్బిబై "మహా ప్రభూ ఒక నా కూతురే కాదు మీరు ఆజ్ఞాపిస్తే నేను కూడా మీ సేవకు సిద్ధమే" అని విన్నవించుకున్నది. ఆ రాత్రే ఆ కన్యారత్నం నవాబుగారి శయ్యాగృహంలోకి ప్రవేశపెట్టబడింది. నిజంగానే పాల్గారే చెక్కిళ్ల ఆ అమాయకపు బాలిక నవాబుగార్ని చూడగానే భయంతో ఏడ్చేసింది. కనుసైగ చేస్తే చాలు పరుగెత్తుకొచ్చి వొడిలో వాలే కన్నెపిల్లల గురించి మాత్రమే తెలిసిన నవాబుగారు ఆశ్చర్యంతో ఎందుకు భయపడుతున్నావూ అని బుజ్జగించి అడిగాడు.

"మీరు దయామయులు, ధర్మప్రభువులు. ఇంత వరకు నేను మిమ్మల్ని ఒక తండ్రిగానే భావించాను". అని ఎక్కిళ్ల మధ్య కన్నీళ్లు కారుస్తూ చెప్పింది.

దాంతో ఆ నవాబుగారి శిరస్సు అవనతమై, నేత్రాలు అశ్రు సిక్తమైనాయి.

ఆ కన్నె పిల్లను ఆరాత్రే సగౌరవంగా కానుకలతో సాగనంపి మరుక్షణమే ప్రాయశ్చిత్త నిమిత్తమై పహాడీ షరీఫ్ దర్గాకు పయనమైనాడు. మూడు రోజుల ఏకాంత వాసంలో ఉపవాస దీక్ష నాచరించి ఒంటికాలి మీద నిలబడి ఆధ్యాత్మిక చింతనతో తనను తాను శుభ్రపరచుకున్నాడు. రామపాదం సోకిన రాయి నాతిగా మారినట్లే పవిత్రమైన పహాడీ షరీఫ్ మహాత్యం వలన ఒక కాముకుడు నిష్కాముకుడిగా మారిపోయినాడు.

**ఎక్కడో అరేబియా ఇసుక ఎడారులలో ప్రారంభమైన బాబా షర్ఫొద్దీన్ మహాప్రస్థానం చివరాఖరికి దక్కన్ పీఠభూమిలోని హైద్రాబాద్ గుట్టపై మహాభినిష్క్రమణం చెంది "పహాడీ షరీఫ్"గా మిగిలిపోయింది.**

*(షహర్ నామా (హైద్రాబాద్ వీధులు - గాథలు) పుస్తకం నుంచి)*

**-పరవస్తు లోకేశ్వర్,**

m: 91606 80847

e : lokeshwar.hyderabadi@gmail.com

# సమాచార ప్రసార రంగంలో మరో నూతన తరం..

# 5జీ టెక్నాలజీ..!!

*(అక్టోబర్ సంచిక తరువాయి)*

**5జీ (భవిష్యత్ తరం) :**

5జీ ప్రస్తుతం మన దేశంలో అభివృద్ధిదశలో ఉంది. అయితే ముందే చెప్పుకున్నట్లు చైనా, దక్షిణ కొరియాలాంటి దేశాలు ఇప్పటికే 5జీ టెక్నాలజీని ప్రవేశపెట్టాయి. 4జీతో పోలిస్తే, 5జీ చాలా మెరుగైనది మరియు వినియోగదారులకు మరింత వేగవంతంగా సేవలు అందించగలదని సాంకేతిక రంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఎన్నో ప్రత్యేకతలు :**

4జీ తో పోలిస్తే 5జీ లో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. వేగం విషయానికొస్తే 5జీ వేగం, 4జీ కన్నా 35 రెట్లు ఎక్కువ. 5జీ ద్వారా లక్షించిన గరిష్ఠ వేగం 35-46 జీబీపీఎస్. అయితే ఒక ప్రభుత్వ కమిటీ అధ్యయనం ప్రకారం నెట్‌వర్క్ రద్దీగా ఉన్న సమయంలో డేటా వేగం 2-20 జీబీపీఎస్‌గా ఉంటుందని అంచనా. ఇదే సమయంలో 4జీ వేగం మన దేశంలో 6-7 ఎంబీపీఎస్‌గానూ, విదేశాలలో 25 ఎంబీపీఎస్‌గానూ ఉంటుందని తెలిపింది.

4జీ లేటెన్సీ 200 ఎమ్ఎస్ (మిల్లీ సెకండ్స్) కాగా, 5జీ లేటెన్సీ కేవలం 1 ఎమ్ఎస్ మాత్రమే. ఈ విధమైన లక్షణాల వల్ల మనం 5జీ ద్వారా అంతర్జాలం నుండి దేన్నైనా త్వరితగతిన డౌన్లోడ్ (దిగుమతి) మరియు అప్లోడ్ (ఎగుమతి) చేయవచ్చు.




ఒకే పౌనఃపున్యం వద్ద అసంఖ్యాకంగా వినియోగదారులు 5జీ సేవలను పొందవచ్చు. (Higher connection density)

4జీలో డిజిటల్ వేవ్ సిగ్నల్స్‌ను వినియోగించగా, 5జీలో మిల్లీమీటర్ వేవ్ సిగ్నల్స్‌ని వినియోగించారు. ప్రతి నిర్దిష్ట ప్రాంతాన్ని కొన్ని చిన్న చిన్న విభాగాలుగా (Small Cells) విభజించి ప్రతి చిన్న ప్రాంతాన్ని కూడా చేరే విధంగా 5జీలో వినూత్న సాంకేతికతను పొందుపరిచారు. అదేవిధంగా Massive Mimo (Multple input and multiple out put) లై-ఫై (Li-fi) తదితర అధునాతన సాంకేతికతలను ప్రవేశపెట్టారు.

**మరెన్నో ప్రయోజనాలు :**

5జీ యొక్క సైబర్ - ఫిజికల్ నెట్‌వర్క్ అనేది కేవలం ప్రజలను ఒకరితో మరొకరిని అనుసంధానించడమే కాకుండా యంత్రాలు (Machines), వస్తువులు (Objects), పరికరాలను (Objects) కూడా ఒకదానితో మరొకటి అంతర్గత అనుసంధానం చేయడంతో పాటు, వాటిని నియంత్రించడం వల్ల అవి మరింత సమర్థవంతంగా పనిచేసి కొత్త పరిశ్రమల ఏర్పాటుకు దోహదం చేస్తాయి.

5జీ టెక్నాలజీ ఇంటర్నెట్ అఫ్‌థింగ్స్ (IOT), రోబోటిక్స్, మెషిన్ లర్నింగ్, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) తదితర సమకాలీన టెక్నాలజీలన్నిటికి వెన్నెముకగా వ్యవహరిస్తుంది. తద్వారా ఈ క్రింది రంగాల్లో బహుళ ప్రయోజనాలు చేకూరే అవకాశం ఉంది.

**ఆరోగ్యరంగం :**

5జీ ద్వారా ఔషధ తయారీ రంగంలోని పరిశోధన మరియు అభివృద్ధి ఖర్చులను తగ్గించవచ్చు. ప్రమాదకరం కానీ జబ్బుల చికిత్స కొరకు వైద్యులను ప్రత్యక్షంగా కాకుండా వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం ద్వారా కలిసి సలహాలు, సూచనలు పొందవచ్చు. రోబోటిక్స్ విధానంలో శస్త్రచికిత్సలను మరింత అభివృద్ధి పరచవచ్చు. శారీరక సామర్థ్యం మరియు ఆరోగ్య సూచికలను (Health and fitness moniters) మరింత సమర్థవంతంగా పరిశీలించవచ్చు.

**ఆకర్షణీయ నగరాలు మరియు గృహాలు :**

5జీ ద్వారా ఇంటి నుండే సుదూర ప్రాంతాల్లోని స్నేహితులు, బంధువులతో ఎలాంటి అవరోధాలు లేకుండా దృశ్యసహితంగా (వీడియోకాలింగ్) మాట్లాడు కోవచ్చు. ఇంటిలోని వివిధ వస్తువులను, పరికరాలను రిమోట్ ద్వారా నియంత్రించవచ్చు. 5జీ ఆధారిత టెలివిజన్ సెట్లు ఈనాటి హెచ్‌డీ, 4కే టీవీలకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ పిక్సెల్‌లతో నాణ్యమైన ప్రసారాలు అందిస్తాయి.

**రవాణా రంగం :**

వాహనాలను ట్రాఫిక్ సిగ్నల్స్ నుండి, రోడ్డు ప్రక్కనున్న సూచికల నుండి వచ్చే సమాచారాన్ని స్వీకరించే విధంగా అనుసంధానించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చు. మంచి సామర్థ్యంతో పనిచేసే ట్రాకర్స్ (మార్గ సూచీలు)తో 5జీని జీపీఆర్ఎస్ విధానంతో

అనుసంధానించి వాటిని విభిన్న వాహనాలకు అమర్చడం ద్వారా ప్రజాభద్రతను మెరుగుపరచవచ్చు.

వాహనం నుండి వాహనానికి, వాహనం నుండి వస్తువులకు సమాచారాన్ని 5జీ ద్వారా అనుసంధానించడం వల్ల డ్రైవర్ రహిత వాహనాలతో పాటు, అనేక ఇతర కొత్త ఆవిష్కరణలు వాస్తవరూపం దాలుస్తాయి. రోడ్డు భద్రతను కూడా గణనీయంగా మెరుగుపరచవచ్చు. గ్లోబల్ సిస్టమ్ ఫర్ మొబైల్ అసోసియేషన్ వారి (జీఎస్ఎమ్) అధ్యయనం, 5జీని ప్రవేశపెట్టడం ద్వారా ఇంటర్నెట్ ఆధారిత ఉపకరణాల సంఖ్య 2025 నాటికి ఇప్పుడున్న దానికి మూడురెట్లు అనగా 25 బిలియన్లకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

**అతి తక్కువ విద్యుత్ వినియోగం :**

అతి తక్కువ విద్యుత్ వినియోగంతో ఎక్కువ ఫలితాలు సాధించడం 5జీ విశిష్టత. ఉదాహరణకు 4జీతో 300 హెచ్‌డీ సినిమాలను డౌన్‌లోడ్ చేయడానికి ఒక కిలోవాట్ అవర్ (కేడబ్ల్యూహెచ్) విద్యుత్ అవసరమైతే 5 జీలో ఒక్క కేడబ్ల్యూహెచ్‌తోనే 5000 అల్ట్రా హెచ్‌డీ సినిమాలు డౌన్‌లోడ్ చేయవచ్చు.

**వ్యవసాయరంగం :**

నేలలో అమర్చే సెన్సర్లు 5జీ సాంకేతికతను వినియోగించుకొని భూసారాన్ని అంచనా వేస్తాయి. తెగుళ్ళను కూడా అరికడతాయి.

**విద్యారంగం :**

విద్యారంగంలో 5జీ రిమోట్ బోధనాభ్యాసాలను సులభతరం చేస్తుంది. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు సైతం తమ ఉపాధ్యాయులతో తక్షణం సంభాషించగలుగుతారు. అచ్చం తరగతి గదిలో ఉన్న అనుభూతిని 5జీ ఇస్తుంది. కాబట్టి కొత్త తరహా టెలీ బోధనాభ్యాసాలు అంకురిస్తాయి. దూరవిద్య కొత్త పుంతలు తొక్కుతుంది. వర్చువల్ రియాలిటీ విస్తరించి ఉపాధ్యాయుడు విద్యార్థుల మధ్య పటిష్టమైన సంబంధం ఏర్పడుతుంది.




**పర్యావరణ హితకారిణి :**

5జీ పర్యావరణానికి ఇతోధికంగా మేలు చేకూరుస్తుంది. నేటి ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో ప్రతి చిన్న పనికీ అంతర్జాలం అవసరమౌతోంది. రానున్న రోజుల్లో అంతర్జాల వినియోగం మరింత పెరగనుంది. ఈ గిరాకీని తీర్చేది 5జీ మాత్రమే. మొబైల్ ఫోన్ల ద్వారా సంభాషణకు, వేలాది పరికరాల అనుసంధానానికి 5జీ సేవలు అనివార్యం కానున్నాయి. ఈ సేవలు పర్యావరణానికి మేలు చేకూరుస్తాయి. వీటి వల్ల ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) విస్తరించి కర్బన ఉద్గారాలు తగ్గిపోతాయి. జల, వాయు కాలుష్యాలు తగ్గుతాయి. 5జీతో పనిచేసే ఐఓటీ 2030 కల్లా కర్బన ఉద్గారాలను 15 శాతం తగ్గిస్తుందని ఎరిక్‌సన్ నివేదిక తెలిపింది.

భారత్‌లో 5జీని ప్రవేశపెట్టేందుకు గాను తగు కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీ కమ్యూనికేషన్స్ **"ఎజె పాల్‌రాజ్"** అధ్యక్షతన ఒక కమిటీని 2017లో నియమించగా, ఈ కమిటీ 24 ఆగస్టు 2018 నివేదిక సమర్పించింది. 5జీని ప్రవేశపెట్టడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల మేరకు లబ్ధి కలిగే అవకాశం ఉందని ఈ కమిటీ తెలిపింది. టెలికాంగ్రూపు ఎరిక్‌సన్ వారి నివేదిక ప్రకారం 5జీ ఆధారిత డిజిటలైజేషన్ రెవెన్యూ 2026 నాటికి ఒక్క ఇండియాలోనే 27 బిలియన్ డాలర్లు ఉంటుందని తెలిపింది.

**ప్రతికూలతలు :**

**ఖర్చుతో కూడిన అవస్థాపక సౌకర్యాలు :**

5జీని వినియోగదారులకు అందించాలంటే క్షేత్ర స్థాయి నుండి సమాచార ప్రసార వ్యవస్థలో మౌలికమైన మార్పులు తీసుకురావాలి. సుదూర ప్రాంతాలకు 5జీ రూపంలో డేటాను ప్రసారం చెయ్యాలంటే మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందన్నది సాంకేతిక రంగ నిపుణుల అభిప్రాయం. గ్లోబల్ కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ నివేదిక 5జీకి కావలసిన ఆధునిక మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు 60–70 బిలియన్ డాలర్ల అదనపు పెట్టుబడులు అవసరమని పేర్కొంది. ఇవి మన దేశానికి ఆర్థికంగా మరింత భారంగా మారవచ్చు.

**సంక్లిష్టమైన నిర్వహణావ్యవస్థ :**

5జీ నిర్వహణలో ఎన్నో విస్తృతమైన అనువర్తనాలు (Aplications) ఉన్నాయి. వాటి నిర్వహణ ఎన్నో సవాళ్ళతో కూడుకున్నది. ఈ కారణంగానే 5జీలో కొన్నిసార్లు నెట్‌వర్క్ విఫలం కావడం, నెట్‌వర్క్‌ను అదుపులోకి తీసుకొని సైబర్ దాడులకు పాల్పడడం వంటి హానికరమైన దుష్పరిణామాలు సంభవించే అవకాశం ఉంది. 5జీ నిర్వహణా వ్యవస్థలో విభిన్న రకాల యంత్రాలు, వాటి విడి భాగాలు (Body of Systems), నెట్‌వర్క్లు మరియు వాటికి సంబంధించిన మౌలిక వసతులనేవి నిరంతర రాయంగా సేవలందిస్తూ ఒకదేశం యొక్క ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజారోగాన్ని మరియు భద్రతను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

5జీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రపంచ వ్యాప్తంగా సింహభాగం చైనాకు సంబంధించిన కంపెనీలే నియంత్రిస్తున్నాయి. ఇలాంటి కీలక సాంకేతిక పరిజ్ఞానం విషయంలో చైనాపై ఆధారపడినట్లయితే దేశ భద్రత విషయంలో రాజీ పడినట్లేనన్న ఉద్దేశ్యంతో అమెరికా, చైనాకు చెందిన హువావి కంపెనీకి చెందిన 5జీ కాంట్రాక్టులన్నీ తమ దేశంలో రద్దు చేసింది. మన దేశం కూడా ఇటువంటి సున్నితమైన విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాల్సిన

| ఎల్టీఈ (LTE) | వీ ఓఎల్టీఈ (VOLTE) |
|---|---|
| • ఎల్టీఈ అనగా "లాంగ్‌టెర్మ్ ఎవల్యూషన్".<br>• ఎల్టీఈ 4జీ నెట్‌వర్క్ యొక్క ప్రమాణం (Standard).<br>• అత్యధిక వేగంతో డేటా సేవలు అందుతాయి.<br>• ఈ నెట్‌వర్క్‌లో ఎవరైనా మన స్మార్ట్‌ఫోన్‌కు కాల్ చేసినపుడు డేటా సేవలు నిలిచిపోతాయి.<br>• ఎల్టీఈలో వీడియోకాల్స్ చేయాలంటే వాట్సాప్, ఫేస్‌బుక్ మెసెంజెర్, స్కైప్‌లాంటి అదనపు అనువర్తనాలు (Aplications)అవసరం.<br>• 3జీ నెట్‌వర్క్‌కు ఎల్టీఈ ద్వారా కాల్ కలువడానికి 7 సెకన్ల సమయం పడుతుంది.<br>• మొదటిసారిగా 2012లో ఎయిర్‌టెల్ దీనిని మన దేశంలో ప్రవేశపెట్టింది. | • వీఓఎల్టీఈ అనగా 'వాయిస్ ఓవర్ లాంగ్ టెర్మ్ ఎవల్యూషన్'.<br>• వీఓఎల్టీఈ కూడా 4జీ నెట్‌వర్క్ ప్రమాణమే నని (Standard) చెప్పవచ్చు.<br>• అత్యధిక వేగంతో డేటా సేవలు అందుతాయి.<br>• ఈ నెట్‌వర్క్‌లో ఏకకాలంలో డేటా మరియు వాయిస్ కాల్స్ సేవలు కొనసాగుతాయి.<br>• ఇందులో వీడియో కాల్స్ చేయాలంటే కేవలం ఫోన్ నెంబర్ మాత్రమే ఉంటే సరిపోతుంది. బయటి నుండి ఎలాంటి అప్లికేషన్స్, సాఫ్ట్‌వేర్ దిగుమతి (Download) చేసుకోవాల్సిన అవసరం లేదు.<br>• ఇరువైపులా వీఓఎల్టీఈ వినియోగదారులైతే కాల్ కలువడానికి 1 సెకన్ సమయం మాత్రమే పడుతుంది.<br>• మొదటిసారిగా జియో, 2016లో దీనిని మనదేశంలో ప్రవేశపెట్టింది. |

అవసరముంది.

**ఆర్థికపరమైన అవరోధాలు :**

సెల్యూలర్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (COAI) 5జీ వల్ల టెలికాంరంగ ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించే ప్రమాద ముందన్న ఆందోళనను వ్యక్తీకరించింది.

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన 5జీ సాంకేతిక పరిజ్ఞానం పొందాలంటే దక్షిణ కొరియా, అమెరికాలతో పోలిస్తే మనదేశంలో 30 నుండి 40% అధిక ధరను వెచ్చించాలని సీఓఏఐ (COAI) పేర్కొనడం గమనార్హం.

అసలే అప్పుల్లో మునిగిన భారతీయ టెలికాంరంగ ఆర్థికవ్యవస్థ మరింత భారాన్ని ఎలా మోయగలదన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**పెరగనున్న మొబైల్ ఫోన్ల ధరలు :**

ప్రస్తుతమున్న 4జీ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మొబైల్ ఫోన్ల కన్నా మరింత మెరుగైన ప్రత్యేకతలు అనగా 5జీ ఫోన్లలో అగుమెంటెడ్ రియాలిటీస్ (AR), వర్చువల్ రియాలిటీస్ (VR) అనువర్తనాల (Applications)తో పనిచేసేందుకు అదనపు కెమెరాలు మరియు సెన్సార్లు అవసరం. తద్వారా 5జీ ఫోన్లు 4జీ ఫోన్ల కన్నా మరింత ప్రియం కానున్నాయి.

ఇంటర్నేషన్ టెలికాం యూనియన్ (ITU) 1శాతం మొబైల్ బ్రాడ్ బాండ్ ధరలు పెరిగినట్లయితే తత్ఫలితంగా 0.13% దత్తత రేటు (adoption rate) తగ్గిపోతుంది. (దత్తత రేటు అనగా ఒక కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలు సంపాదించి ఉపయోగించుకునే వేగం) అదేవిధంగా మొబైల్ బ్రాడ్‌బ్రాండ్ దత్తతరేటు 1శాతం తగ్గితే 0.19శాతం జీడీపీలో తలసరి ఆదాయం తగ్గుతుందని తెలిపింది.

5జీని ప్రవేశపెట్టడం వల్ల 30-50 శాతం ధరలు పెరిగినట్లయితే 3.9-6.5 శాతం వరకు మొబైల్ బ్రాడ్‌బాండ్ దత్తత రేటు క్షీణిస్తుంది. తత్ఫలితంగా జీడీపీలో తలసరి ఆదాయం 0.7-1.2% వరకూ తగ్గిపోయే అవకాశం ఉందన్నది ఐటీయూ అంచనా.

**చివరిగా :**

భారతదేశంలోని టెలికాం నియంత్రణా సంస్థలు, 5జీ ద్వారా ఎదురయ్యే సరికొత్త భద్రతాపరమైన సవాళ్ళను ఎదుర్కొనేందుకు వీలుగా రూపాంతరం చెందాలి. ఇందుకొరకు ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకు రావాల్సిన అవసరముంది. 5జీ ద్వారా అందించే సేవలను మరియు మౌళిక వసతులను సమగ్రపరిచేందుకు సార్వజనీన ప్రమాణాలను, ప్రక్రియలను రూపొందించాలి.

5జీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే కంపెనీలు భారతదేశ భద్రతకు సంబంధించిన ఎటువంటి సమాచారాన్నైనా ఇతరులకు అక్రమంగా చేరవేయమని, తమద్వారా ఎలాంటి గూఢాచర్య కార్యకలాపాలు జరగవని నిర్ధారిస్తూ భారత ప్రభుత్వంతో "No-Back Door" ఒప్పందంపై సంతకం చేయాలి.

5జీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ప్రారంభంలో కలిగే అధిక ఆర్థిక భారాన్ని తగ్గించడానికి డ్రోన్లు మరియు బెలూన్ల ద్వారా బేస్ స్టేషన్లు ఏర్పాటు చేసి అంతర్జాల సదుపాయం అన్నిచోట్లకూ విస్తరించే విధంగా చర్యలు చేపట్టాలి.

5జీ సాంకేతిక పరిజ్ఞానికి సంబంధించిన క్లిష్టమైన మౌళిక వసతులు మరియు పరికరాలను దేశీయంగానే అభివృద్ధి పరిచేవిధంగా పరిశోధన మరియు అభివృద్ధి రంగానికి ప్రభుత్వం మరింత మెరుగైన ఉద్దీపన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

**-పుట్టా పెద్ద ఓబులేసు,**
m : 9550290047
e : obu.jmd@gmail.com

# నగర పాలనలో మన పాత్ర

ఎన్నికల్లో ఓట్లు వేసి కార్పోరేటర్లను గెలిపించాం. మమ్మల్ని పాలించండి! మా బాధలు పట్టించుకోండి! మా ఆకాంక్షలు గమనించండి అని చెప్పి ఓటిచ్చాం. ఓట్ల కోసం వచ్చినప్పుడు మళ్ళీ వచ్చారని, ఎన్నాళ్ళకో కనబడుతున్నారని, ఇంతకాలం మేం బాధలు పడుతుంటే పట్టించు కోలేదని మనలో మనమే గులుగుకున్నాము. కనీసం ఇప్పుడైనా మనం నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తపడి, మనకున్న అధికారాలు, హక్కుల గురించి తెలుసుకుని నగర పరిపాలనలో మనం ఎట్లా పాలుపంచుకోవాలో, ఎట్లా నిర్ణయాధికారాల్లో భాగం కావాలో, ఏ విధంగా మన ఆకాంక్షలకు ఒక క్రియారూపం ఇవ్వాలో ఆలోచించు కోవడం చాలా అవసరం.

మనది ప్రజాస్వామిక దేశం. రాజ్యాంగంలో నిర్దేశించిన సూత్రాల కు అనుగుణంగా పాలన సాగాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఓట్లు వేసి తమ ప్రతినిధులను చట్టసభల్లో కూర్చోబెట్టడమేనా? లేక పాలనలో, నిర్ణయాలలో ప్రజలు ఎట్లా పాల్గొనాలె అనే అంశాలపై చాలా చర్చ జరిగి, 73,74వ రాజ్యాంగ సవరణలు వచ్చాయి. దీనికి అనుగుణంగానే 'గ్రామ సభలు', ఆ సభల్లో ప్రజలు పాలు పంచుకోవడం, తీర్మానాలు ప్రవేశ పెట్టడం, గ్రామానికి సంబంధించిన అన్ని అంశాలపై సూచనలు చేయడం లాంటి విషయాలకు ప్రభుత్వ పాలనలో చట్టబద్ధత వచ్చింది.



నగర పాలనలో కూడా ఇటువంటి ప్రజాస్వామిక ప్రక్రియకు సంబంధించి ప్రాంతీయ సభలు (ఏరియా సభ), వార్డు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని 2005 సంవత్సరంలో 'పరిపాలన సంస్కరణల కమీషన్-2' సూచించింది. అయినా, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోలేదు. రాష్ట్రాలలో నగరాల అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం జేఎన్ యూఆర్ ఎం పథకం ప్రవేశపెట్టినప్పుడు ఆ పథకం కింద గ్రాంట్లు పొందాలంటే తప్పనిసరిగా వార్డు కమిటీలు, ఏరియా సభల ప్రాంతీయ సభల ద్వారా నగర పాలన జరగాలని షరతు విధించింది. 2010 సంవత్సరంలో మున్సిపల్ పరిపాలన శాఖ జీవో నెం.57 ద్వారా వార్డు కమిటీలు, ఏరియా సభల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. కానీ, ఈ ప్రక్రియ కాగితాలకే పరిమితమైంది. జీహెచ్ఎంసీ ఈ సంస్థల ద్వారా, నగర పాలనను ప్రజాస్వామికంగా పాలించే ప్రయత్నం చేయలేదు. జంటనగరాలలోని 25 స్వచ్ఛందసంస్థలు 2012 సంవత్సరంలో ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వార్డు కమిటీలు, ఏరియా సభల ఏర్పాటు, నిర్వహణ విషయంలో జీహెచ్ఎంసీకి నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

చట్టప్రకారంగా ఏరియా సభలను, వార్డు కమిటీలను ఏర్పరచడం తప్పనిసరి. ఈ రెండు సంస్థల ద్వారా ప్రజలు వాళ్ళ మౌలిక వసతులకు సంబంధించిన అన్ని అంశాలు జీహెచ్ఎంసీ దృష్టికి తేవలసి ఉంటుంది. ఈ సభల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రతిపాదనలు, సూచనలతో పాటు నగర పాలక సంస్థ తలపెట్టిన ఇతర అంశాలు మహానగర పాలక మండలి (జీహెచ్ఎంసీ కౌన్సిల్) సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.


**ప్రాంతీయ సభ:**

ప్రతి వార్డు కమిటీ కింద జనాభాను బట్టి 6 నుంచి 10 ప్రాంతీయ సభలను ఏర్పరచాలి. ప్రాంతీయసభ నిర్వహించే బా ధ్యత ఒక జీహెచ్ఎంసీ ఉద్యోగికి అప్ప జెప్పబడుతుంది. జీహెచ్ఎంసీ ఈ సభకు సభ్యులను నియమిం చాల్సి ఉంటుంది. కాలనీ అసోసి యేషన్ అధ్యక్షుడు / కార్యదర్శి పన్నుల చెల్లింపుదార్ల అసోసియేషన్ ప్రతి నిధి, కిరాయిదార్ల సంఘం ప్రతి నిధి, మురికివాడల ఫెడరేషన్ ప్రతినిధి (వార్డులో మురికివాడలు లేకుంటే స్వయంసహాయక బృందం ప్రతినిధి). రిజిస్టర్ చేయబడ్డ స్వచ్ఛంద సంస్థ (ఎన్జీవో ప్రతినిధి), ఆ వార్డులో ఉండే ఒక గౌరవప్రదమైన పెద్దమనిషి. ఓటరు లిస్టులో పేర్లున్న పది మంది పౌరులతో ప్రాంతీయ సభను ఏర్పరచాలి. ఇందులో 50 శాతం మహిళలు ఉండాలి.

**వార్డు కమిటీ:**

వార్డు కమిటీలో అన్ని ప్రాంతీయ సభల ప్రతినిధు లతో పాటు జీహెచ్ఎంసీ ప్రతిపాదించిన నమోదిత ఓటర్లు ఉంటారు. దీనికి కూడా పైన సూచించిన నిబంధనల ప్రకారమే నియామకాలు జరపాల్సి ఉంటుంది. ఏరియా సభలో, వార్డు సభల్లో సభ్యులుగా నియ మించ బడకున్నా, ఓటరు లిస్టులో పేరున్న ఏ పౌరుడైనా ఏరియా సభ సమావేశానికి హాజరు కావచ్చు. ఏరియా సభ మూడు నెలలకు ఒక సారి, వార్డు కమిటీ రెండు నెలలకు ఒకసారి సమావేశం కావాలి. ఏరియా సభ నిర్వహించడానికి కనీసం 50 మందికి తక్కువ గాకుండా సభ్యులు హాజరు కావాలి. వార్డు కార్పొరేటరు తప్పనిసరిగా ఏరియా

సభ కు హాజరు కావాల్సిన అవసరం లేదు. ఒకవేళ ఆయన హాజరు అయితే ఇతర ఓటరు సభ్యుల మాదిరిగానే సమావేశంలో కూర్చుంటారు. జీహెచ్ఎంసీ అధికారి ఒకరు ఏరియా సభను నిర్వహిస్తారు. ఈ సమావేశాన్ని నడిపి, అధ్యక్షత వహించడానికి సభలో నుండి ఒక సహాయ కార్యదర్శిని, ప్రతినిధిని ఆయన నామినేట్ చేయాలి. సభలోని తీర్మానాలు, నిర్ణయాలు, మినిట్స్ రాయడానికి ఒకరిని ప్రతిపాదించాలి. రెండు నెలలకు ఒకసారి జరిగే వార్డు సభలో ఏరియా సభల నుండి వచ్చిన ప్రతిపాదనలు, సూచనలు చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి. వార్డు కమిటీ సమావేశంలో వార్డు లోని రోడ్ల పరిస్థితి, పార్కులు, తాగు నీటి సరఫరా, పాఠశాలలు, ఆరోగ్యం, విద్యుత్ సరఫరా లాంటి ప్రజల మౌలిక అవసరాల పరిస్థితిని సమీక్షించాలి. వీటితో పాటు ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్ధిదారుల ఎంపిక, పన్ను వసూళ్ళ సమీక్ష, వార్డు అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు లాంటివి ప్రణాళికలో చేర్చ డానికి నిర్ణయం తీసుకోబడుతుంది. ప్రజలు గ్రామం లో గ్రామసభలో కూర్చుని చర్చించు కున్నట్లు ప్రాంతీయ సభల్లో సభ్యులు చర్చించి సూచించిన అన్ని విష యాలు వార్డు కమిటీ పరిగణ నలోకి తీసుకోవాలి. కార్పొరేటరు తప్పని సరిగా వార్డు కమిటీ సమావేశంలో పాల్గొనాలి.



ప్రభుత్వం జారీ చేసిన (పైన పేర్కొన్న) ఆదేశాలలో వార్డు కమిటీ సభ్యుల ఎన్నిక గురించి, కమిటీల పనివిధానం గురించి, వాటి అధికారాల గురించి, పర్యవేక్షణ గురించి పూర్తి వివరాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైన కొన్ని అంశాలను మనం తప్పకుండా తెలుసుకో వాలి.

**రూల్ 25(1), (ఐ-ఎ):**

వార్డుల్లో పారిశుద్ధ్యం కార్యక్రమం, వీధి దీపాల నిర్వహణ, పర్యవేక్షణ గురించి ఈ రూల్ చెబుతుంది.

**రూల్ 25 (జి)(4):**

వితంతు, వికలాంగుల, వృద్ధాప్యపు పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ముందు ప్రాంతీయ సభలో ప్రతి పాదించాలి. తర్వాత వార్డు కమిటీలో అంతిమ నిర్ణయం జరుగుతుంది.

**రూల్ 28 (4):**

ఏరియా సభ, వార్డు కమిటీ, సంస్థలు ఎట్లా నిర్వహించాలి? మినిట్స్ ఎట్లా నమోదు చేయాలి? వార్డు డెవలప్‌మెంట్ ప్రణాళికను ఎట్లా తయారు చేయాలి? వార్డులో జరిగే రోడ్డు రిపేరులు, వివిధ రకాలైన కొత్త నిర్మాణాల పర్యవేక్షణ గురించి సూచిస్తుంది. వార్డులో చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్యత పరిశీలించి వార్డు కమిటీ నివేదిక తయారు చేయాలి. నివేదిక ఆమోదించిన తర్వాతే మంజూరు... నివేదిక జతపరిస్తేగాని కాంట్రాక్టరుకు బిల్లు మంజూరు కాదు.

**సెక్షన్ 28:**

వార్డుకు కేటాయించిన నిధుల్లో 20 శాతం నిధులు వార్డు కమిటీ పరిధిలో ఉంటాయి. సత్వరం చేపట్టాల్సిన పనులకు వార్డు కమిటీ ఈ నిధుల నుంచి ఖర్చు పెట్టవచ్చు.

వార్డు కమిటీలో చేసే తీర్మానాలు, ప్రతిపాదనలు మహానగర పాలక మండలి (జీహెచ్ఎంసీ కౌన్సిల్) సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్ట బడుతాయి. నిర్మాణాలు, పనులకు సంబంధించిన ప్రతిపాదనలను స్టాండింగ్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన తరువాత నిధుల కేటాయింపు జరుగుతుంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే తెలంగాణ మునిసి పల్ శాఖ మంత్రిగారు ప్రకటించిన వందరోజుల ప్రణాళికలో ప్రాంతీయ సభలు, వార్డు కమిటీల ఏర్పాటు మొదటి అంశంగా నిర్ణయించారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిద్దాం.

ఇంతటి వ్యవహారం ప్రజా స్వామిక ప్రక్రియ ఉన్న నగర పాలనను మనం పూర్తిగా ఓట్లకే కుదించాం. ఓటు వేస్తే మన బాధ్యత తీరిపో యిందను కుం టున్నాం. గెలిచిన వ్యక్తి కనబడడం లేదని మనలో మనమే ననుక్కుం టున్నాం. చాయ్ దుకా ణాల దగ్గర, ఫంక్షన్లలో కలిసినప్పుడు కార్పో రేటరు ఎంత పెద్ద కారు కొన్నాడో, ఆయన చుట్టూ తిరిగే చిన్న లీడర్లు ఎట్లా సంపాదించుకుంటున్నారో రసవత్తరంగా ముచ్చట్లు పెట్టుకుంటాం. మనం మౌనంగాఉండి నాకేందిలే అని అనుకుంటే పరిస్థితి ఎప్పటిలాగే ఉంటుంది. వార్డు కమిటీలు, ఏరియా సభలు పారదర్శకంగా, నిర్మాణాత్మకంగా పని చేయడానికి మన పాత్రను పోషిద్దాం. మనమందరం మౌలికవసతుల ఏర్పాటు కోసం మునిసి పాలిటీకి పన్నులు కడుతున్నాం. మనం చెల్లించే ఇంటిపన్నులో, రోడ్లు, పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, వీధి దీపాలు, ఆరోగ్యం, పోలీసు సేవలు లాంటివి భాగంగా ఉంటాయి. ఇవే గాకుండా లైబ్రరీ అందుబాటులో ఉండడానికి అదనంగా పన్ను కూడా కడుతున్నాం. తాగునీరుకు ప్రత్యేక బిల్లు చెల్లిస్తున్నాం. ఇప్పుడు కొత్తగా స్వచ్ఛ భారత్ సెస్ పేరిట కొన్ని సేవలలో వసూలు చేస్తున్నారు.

మనం చెల్లించే పన్నులతో పాటు కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులు మునిసిపల్ కార్పోరేషన్ బడ్జెట్ అవుతుంది. ఈ బడ్జెట్‌ను సరిగా వినియోగించుకునే విషయంలో మన బాధ్యత చాలా ఉంటుంది. ఈ నగర పౌరులుగా మనం జాగరూ కతతో ఉందాం. చట్టబద్ధ పాలన, నియమబద్ధ పాలన, ప్రజాస్వామిక ప్రక్రియ అమలు కోసం మన పాత్రను బాధ్యతతో పోషిద్దాం.

**- మానవ హక్కుల వేదిక, జంటనగరాల కమిటీ**



# పవనశక్తిని వాడుదాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ప్రపంచ పవన శక్తి సంస్థ ఆధ్వర్యంలో పిల్లలు, యువత మరియు పెద్దలకు పర్యావరణ హితమైన పవన శక్తి ఉత్పత్తి మరియు వినియోగ ఆవశ్యకతను వివరించే ప్రయత్నాలు చేస్తున్నది. సాంప్రదాయేతర తరగని పునరుత్పత్తి చేయగల శక్తి వనరులలో ముఖ్యమైనదిగా పవన శక్తిని భవిష్యత్ శక్తి వనరుగా భావించి వినియోగించుకోవలసిన మార్గాలను అన్వేషించాల్సిన సమయం ఆసన్నమైంది. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఆన్‌షోర్ మరియు ఆఫ్‌షోర్ పవన శక్తి ఉత్పత్తి కేంద్రాలు, పవనశక్తి ఉపయోగాలు, ఉత్పత్తి సవాళ్ళు మరియు సదుపాయాలు, సెమినార్‌లు, విద్యాలయాలలో అవగాహనలు, పవన శక్తి ప్రదర్శనలు, పవన టర్బైన్‌ల వినియోగం, పవన శక్తి అదనపు ఆకర్షణలు లాంటి పలు అంశాలలో సంపూర్ణ అవగాహనలు కల్పిస్తారు. సాంప్రదాయ శిలాజ తరిగే ఇంధనాల వినియోగంలో దాగి ఉన్న పర్యావరణ సమస్యలకు సరైన సమాధానంగా సాంప్రదాయేతర పవన, అలల, సౌర శక్తులను ఆచరణలోకి తీసుకురావలసి ఉంది. పవన శక్తిని భవిష్యత్ అవసరాలకు వాడుకోవాలనే సదుద్దేశంతో 2015లో ప్రపంచవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్లు ఖర్చు చేయడం జరిగింది. పవన శక్తి ఉత్పత్తిని ప్రోత్సాహించేలా ప్రభుత్వ, స్వచ్ఛంధ మరియు పౌర సమాజానికి పలు సౌకర్యాలను కల్పిస్తూ, రాయితీలను ప్రకటించడం కూడా జరుగుతోంది.

వీచే గాలిలో శక్తి దాగి ఉంటుంది. ఎక్కువ వాతావరణ పీడనం ఉన్న ప్రదేశం నుండి తక్కువ పీడనం గల ప్రదేశానికి గాలి వేగంగా వ్యాపిస్తుంది. ఈ రెండు ప్రదేశాల వాతావరణ పీడనాల వ్యత్యాసాలు పెరిగితే గాలి వేగంగా ప్రయాణిస్తూ శక్తి వనరుగా పని మారుతుంది. భూమిపై వివిధ ప్రదేశాలలో సూర్యరశ్మి తేడాలతో ఉష్ణోగ్రతలు వేరు వేరుగా ఉండటంతో వాతావరణ పీడనాలలో వ్యత్యాసాలు జనిస్తాయి. దీని ఫలితంగా గాలి వీస్తూ, పవన శక్తికి ఉత్పత్తికి దారిని సుగమం చేస్తాయి. సాధారణ పవనాలతో పాటు తుఫానులు, సునామీలు, హరికేన్‌లు, టార్నిడోల సందర్భాలలో గంటకు వందల కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ప్రకృతి ప్రళయాలు జరిగినపుడు పవన శక్తిని తట్టుకోలేక ఇండ్లు, చెట్లు, విద్యుత్తు లైన్‌లు కూలిపోవడం కూడా జరుగుతుంది.వేగంగా విస్తరిస్తున్న పవన శక్తి వినియోగంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పే చర్యలకు అన్ని దేశాలు ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. కర్బన ఉద్గార ఇంధన వినియోగాన్ని తగ్గించుటలో పవన శక్తి మనకు మంచి ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నది. విశ్వవ్యాప్తంగా 651 జిడబ్ల్యు (గీగాబైట్) యూనిట్ల పవన శక్తి ఉత్పత్తి అవుతోంది. ఇందులో 2019లోనే ప్రపంచ వ్యాప్తంగా 60 జిడబ్ల్యు యూనిట్ల పవన శక్తి ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పడం జరిగింది. ప్రపంచ దేశాలలో చైనా, అమెరికా, జర్మనీ, ఇండియా, స్పేయిన్, బ్రజిల్, ఫ్రాన్స్ మరియు కెనడాలు పవన శక్తి ఉత్పత్తి జాబితాలో ముందున్నాయి. ప్రపంచంలోనే "కంట్రీ ఆఫ్ విండ్స్"గా డెన్మార్క్ పిలువబడుతోంది.

గత 25 సంవత్సరాలుగా పవన శక్తి ఉత్పత్తికి భారత్ చేస్తున్న కృషిలో భాగంగా ప్రపంచ జాబితాలో నాలుగవ స్థానాన్ని ఆక్రమించి దూసుకుపోతోంది. 2020 గణాంకాల ప్రకారం భారత దేశంలో 37.7 జిడబ్ల్యు యూనిట్ల పవనశక్తి ఉత్పత్తి జరుగుతోంది. దక్షిణ, పశ్చిమ మరియు ఉత్తర భారతదేశ ప్రాంతాలలో పవన శక్తి ఉత్పత్తి అధికంగా జరుగుతోంది. దినదినం పవన శక్తి ఉత్పత్తి పెట్టుబడి

ఖర్చు తగ్గుట వలన చవకగా వినియోగదారులకు అందుబాటులోకి వస్తోంది. మన దేశంలో అన్ని శక్తి ఉత్పత్తిలో 10 శాతం పవన శక్తి అందుబాటులోకి రావాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పవన శక్తిలో 70 శాతం మే – సెప్టెంబర్ మాసాలలో ఉత్పత్తి చేయుటకు వాతావరణం అనుకూలిస్తున్నది. భారత దేశంలో తమిళనాడు రాష్ట్రం 9232 మెగావాట్ల పవన శక్తి ఉత్పత్తితో ముందంజలో ఉంది. గుజరాత్ (7204 మెగావాట్), మహారాష్ట్రా (4794 మెగావాట్), కర్నాటక (4753 మెగావాట్), రాజస్థాన్ (4300 మెగావాట్), ఆంధ్రప్రదేశ్ (4077 మెగావాట్), మధ్యప్రదేశ్ (2520 మెగావాట్) మరియు తెలంగాణ (128 మెగావాట్) ఉత్పత్తుల జాబితాలో ముందున్నాయి. దేశంలోనే అత్యధిక సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసే రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండటం హర్షదాయకం. పెనుగొండ, నల్లకొండ ప్రాంతాలలో పవన శక్తి మిల్లుల ద్వారా ఉత్పత్తి అధికంగా జరుగుతోంది. తెలంగాణలో పవన మరియు సౌరశక్తులను ఉత్పత్తి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు.



పవన శక్తి ఉపయోగాలు అమూల్యమైనవి. పునరుత్పాదక శక్తిగా పవన శక్తి ఎన్నటికీ తరగని ప్రత్యామ్నాయ శక్తి వనరుగా భవిష్యత్తులో ఎల్లవేళల అందుబాటులో ఉండే వనరుగా గుర్తించబడింది. పర్యావరణానికి ఎలాంటి చేటు చేయని పవనశక్తి కాలుష్యాన్ని కలిగించదు. పర్యావరణానికి హాని చేసే శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించుటలో పవనశక్తి సహకరిస్తుంది. అందరికి పవనశక్తి ఉచితంగా అందుబాటులో ఉంటుంది. పవన టర్బైన్‌లు తక్కువ స్థలాన్ని ఆక్రమిస్తాయి. గుట్టలు, కొండలు, పర్వతాలు, సముద్రాలలో కూడా పవనశక్తిని ఉత్పత్తి చేయవచ్చు. పరిశ్రమల మరియు గృహ వినియోగానికి పవన శక్తిని వాడవచ్చు. దేశ మారుమూల ప్రాంతాలకు పవనశక్తిని అందుబాటులోకి తీసుకురావచ్చు. పవన శక్తి సాంకేతిక పరికరాలు చవకగా అందుబాటులో ఉన్నాయి. పవన టర్బైన్‌ల మెంటెనెన్స్ ఖర్చు చాలా తక్కువ. పవన శక్తి ఉత్పత్తి సులభం కాబట్టి చవకగా లభిస్తుంది. భవిష్యత్తులో ఉత్తమ శక్తి వనరుగా వాడే అవకాశం ఎక్కువ. భవిష్యత్తులో శక్తి భద్రతలో పవన శక్తి పాత్ర విశిష్టమైంది. పవనశక్తి రంగంలో లక్షల సంఖ్యతో ఉద్యోగాలు లభిస్తాయి.

పవన శక్తి ఉత్పత్తి మరియు వినియోగంలో కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. పవన శక్తి గాలి వ్యాప్తి మీదనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి నిరంతరం స్థిరంగా అందుబాటులో ఉండక హెచ్చు తగ్గులు ఉంటాయి. పవన టర్బైన్‌ల స్థాపనలో ఆర్థిక భారం ఎక్కువ. పవన టర్బైన్‌లు ఎక్కువ వేడిని మరియు శబ్దాన్ని చేయటంతో వన్యప్రాణులకు హాని కలుగవచ్చు. శబ్దకాలుష్యానికి కారణమైన పవన టర్బైన్‌లతో చూపరులకు దృశ్యకాలుష్యం కూడా జరుగవచ్చు. భూతాపానికి కారణమైన హరిత గృహ ప్రభావానికి దూరంగా, సులభంగా ఉత్పత్తి మరియు వినియోగించుకోగల పవన శక్తి ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతోంది. పునరుత్పత్తి చేయగల ప్రకృతి పవనం మనందరి జీవన ప్రమాణాలను పెంచుటలో దోహద పడుతుందని ఆశిద్దాం. భవిష్యత్తు ప్రత్యామ్నాయ తరగని శక్తి వనరుగా పవన శక్తిని ప్రోత్సహిద్దాం.

–డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
m : 99497 00037
e : burramsreddy@gmail.com

చందాదారులుగా చేరండి! **దక్కన్ ల్యాండ్** చందాదారులను చేర్పించండి!

'ఎం.వేదకుమార్ సంపాదకత్వంలో ప్రజాఉద్యమాల వేదికగా ఆరంభమైన 'దక్కన్‌ల్యాండ్' తెలుగు సామాజిక రాజకీయ మాసపత్రిక పర్యావరణం, వారసత్వం, విపత్తునివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వృత్తి కులాలు, వారి నైపుణ్యత, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూలతో పాఠకులకు మరింత చేరువ అవుతుంది. పత్రిక మరిన్ని వర్గాలకు చేరడంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, మేధావుల అమూల్య సహకారాన్ని కోరుతున్నాం. చందాదారులుగా చేరడంతోపాటు తమకు తెలిసినవారిని చందాదారులుగా చేర్పించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

**మా చిరునామా**
DECCAN LAND
**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029. Mob: 9030626288
E-mail:desk.deccan@gmail.com, www.deccanland.com

**చందా వివరాలు:**
వార్షిక చందా : రూ. 300
2 సం॥లకు : రూ. 600
*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎంఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

# సీడీఎఫ్‌డీ

# జన్యు పరీక్షలకు కీలకం

**హైదరాబాద్ నగరం పలు పరిశోధన కేంద్రాలకు కూడా నిలయం. ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రజలకు లబ్ధి చేకూర్చే పరిశోధనలను, సేవలను ఇవి అందిస్తున్నాయి. ఇలాంటి ముఖ్యమైన పరిశోధన సంస్థల్లో సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సీడీఎఫ్‌డీ) ఒకటి.**

సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ స్వయంప్రతిపత్తి గల సంస్థ. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ నుంచి ఇది నిధులు పొందుతోంది. వివిధ కొలాబొరేటివ్ ప్రాజెక్టుల ద్వారా కూడా ఇది నిధులను సమకూర్చుకుంటోంది. అంతేగాకుండా, తన ఇతర కార్యకలాపాల ద్వారా కూడా కొంత మేరకు నిధులను పొందు తుంటుంది. లైఫ్ సైన్సెస్‌లో విద్యార్థులు పీహెచ్‌డీ చేసేందుకు గాను ఇది యూని వర్సిటీ ఆఫ్ హైదరాబాద్ గుర్తింపును కూడా పొందింది. అత్యాధునిక అంతర్జాతీయ స్థాయి సదుపాయాలను, ఉపకరణాలను ఇది కలిగిఉంది.

**సంస్థ చిరునామా:** ఉప్పల్ వాటర్ ట్యాంక్ ఎదురుగా, బీఎస్ఎన్ఎల్ టీఈ బిల్డింగ్ పక్కన, ఉప్పల్, హైదరాబాద్

**లేబొరేటరీ బ్లాక్:** తుల్జాగూడ కాంప్లెక్స్ (ఎం.జె మార్కెట్ ఎదురుగా), నాంపల్లి, హైదరాబాద్




**అందించే సేవలు**

**అపెడా – సీడీఎఫ్‌డీ సెంటర్ ఫర్ బాస్మతి డీఎన్ఏ అనాలిసిస్:** అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రోడక్ట్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అ థారిటీ (అపెడా)సీడీఎఫ్‌డీ సెంటర్ ఫర్ బాస్మతి డీఎన్ఏ అనాలిసిస్‌ను బాస్మతి బియ్యం నమూనాలను డీఎన్ఏ ప్రొటొకాల్ ఉపయోగించి పరీక్షించేందుకు గాను సీడీఎఫ్‌డీలో ఏర్పాటు చేశారు. ఈ ప్రొటొ కాల్‌ను సీడీఎఫ్‌డీ అభివృద్ధి చేసింది. ఈ ల్యాబ్ ఏర్పాటుకు అవసరమైన నిధులను మొదట్లో అపెడా ఆధ్వర్యంలోని బాస్మతి ఎక్స్‌పోర్ట్ డెవలప్ మెంట్ ఫౌండేషన్ (బీఈడీఎఫ్) సమకూర్చింది. బాస్మతి బియ్యం స్వచ్ఛతను ఇక్కడ నిర్ధారిస్తారు. ఎగుమతిదారులకు, దిగుమతిదారు లకు ఇది తన సేవలను అందిస్తోంది.

**బయోఇన్ఫార్మాటిక్స్ సేవలు:**

బయో మాలిక్యులర్ సీక్వెన్స్ డేటాబ్యాంక్స్, మాక్రోమాలిక్యులర్ స్ట్రక్చర్ డేటా బ్యాంక్స్, జినోమ్, ఇతర ఉపయుక్త డేటా బేస్‌లకు సంబంధించిన సేవలను ఇది అందిస్తుంది. సీక్వెన్స్ / స్ట్రక్చర్ / జినోమ్ డేటా కంపారిజన్, విశ్లేషణ, ప్రొటీన్ 3-డి మోడలింగ్, మాలిక్యులర్ గ్రాఫిక్స్ లకు సంబంధించిన సేవలను దీని ద్వారా పొందవచ్చు. యురోపియన్ మాలిక్యులర్ బయాలజీ నెట్‌వర్క్‌కు సంబంధించి ఇది మన దేశం తరపున నేషనల్ నోడ్‌గా ఉంది.

**డయాగ్నస్టిక్స్:**

సీడీఎఫ్‌డీలోని జెనెటిక్ డయాగ్నస్టిక్ లేబొరేటరీ జన్యుపరమైన వ్యాధులకు సం బంధించిన సమగ్ర డయాగ్నసిస్ (సైటో జెనిక్, బయోకెమికల్, మాలిక్యులర్)ను అందిస్తుంది. క్రోమోజోముల అసాధారణతకు సంబంధించి ప్రినాటల్ డయాగ్నసిస్, సింగిల్ జీన్ డిజార్డర్స్, మెటబాలిజం ఇన్‌బార్న్ ఎర్రర్స్‌ను కూడా ఇది అందిస్తుంది. సీడీఎఫ్‌డీ, నిమ్స్‌ల మధ్య ఒప్పందంతో నిమ్స్‌లో మెడికల్ జెనెటిక్స్ డిపార్ట్‌మెంట్ ఏర్పడింది. జన్యువ్యాధులు ఉన్న పిల్లలు, కుటుంబాలకు ఇది తన సేవలను అందిస్తోంది.

క్లినికల్ జెనెటిక్స్, సైటో జెనెటిక్స్, మాలిక్యులర్ జెనెటిక్స్, బయోకెమికల్ జెనెటిక్స్, ఫెటల్ మెడిసిన్ తదితరాల్లో ఈ విభాగం తన సేవలను అందిస్తోంది. ఇందుకోసం నిమ్స్‌లో సోమవారం నుంచి శుక్రవారం దాకా ప్రత్యేకంగా ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా ఓపీడీ కూడా పని చేస్తోంది.

**డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్:**

తల్లిదండ్రుల నిర్ధారణ, ఇమ్మిగ్రేషన్, అవయవదానం, ఆస్తి సంబంధ వివాదాల్లో రక్తసంబంధాన్ని నిర్ధారించడం, తప్పిపోయిన పిల్లలు, ఆసుపత్రుల్లో పిల్లలు తారుమారు కావడం వంటి సందర్భాల్లో తల్లిదండ్రుల నిర్ధారణ, హత్య కేసుల్లో హతుల గుర్తింపు తదితర అంశాల్లో ఈ కేంద్రం సేవలను పొందవచ్చు. మరిన్ని వివరాల కోసం సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

–సువేగా, m : 9030 6262 88
e: desk.deccan@gmail.com



## తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే

# గురుకుల పాఠశాలలు బలోపేతం

### రెసిడెన్షియల్ స్కూళ్లపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ

### తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రక్షాళన చేసి బలోపేతం చేశామని మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. ***గురుకుల పాఠశాలలపై సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మంచి ఫలితాలు వస్తున్నాయి అని మంత్రి తెలిపారు.*** తెలంగాణ ఏర్పడిన తర్వాత 603 కొత్త గురుకుల పాఠశాలలు ప్రారంభించాం. ఈ పాఠశాలల కోసం అద్దెకు తీసుకున్న భవనాల కోసం రూ. 174 కోట్ల 25 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్స్ 104, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్ 53, మైనార్టీ వెల్ఫేర్ స్కూల్స్ 204, బీసీ వెల్ఫేర్ స్కూల్స్ 242 ప్రారంభించామన్నారు. ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వార్షికంగా ఒక్కో విద్యార్థిపై రూ. 57,282 ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

ఉమ్మడి జిల్లానే ప్రామాణికంగా తీసుకుని రెసిడెన్షియల్ స్కూళ్లల్లో ప్రవేశాలను కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 970 రెసిడెన్షియల్స్ స్కూల్స్ ఉన్నాయి. ఈ పాఠశాలల్లో మొత్తం 4 లక్షలకు పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 71 మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను ఇంటర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఒకే ఒక్క సైనిక్ స్కూలు ఉండే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీల కోసం మూడు సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేశామన్నారు. కంప్యూటర్ సైన్స్, రోబోటిక్ ల్యాబ్స్‌ను గురుకుల పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. నాసా, అంతరిక్ష ప్రయోగాల్లో గురుకుల విద్యార్థులు పాల్గొంటున్నారు. మెడికల్ సీట్లను అత్యధిక స్థాయిలో సాధిస్తున్నారు. అసాధారణమైన ప్రతిభ కనబరుస్తున్నారు అని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.



**ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుంది. ఒకవైపు వారి ప్రాథమిక అవసరాలైన విద్యా రంగంలో అనేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తూనే మరోవైపు వారి అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతుంది.**

సమాజం ఎంతగా అభివృద్ధి చెందుతున్నా ఎస్సీలు మాత్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. తరాలు మారుతున్నా వీరి తలరాతలు మారడంలేదు. గత 20 ఏళ్లుగా షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్ వంటివి అమలులో ఉన్నప్పటికీ వీరు ఆశించిన స్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం లేదు.

అనేక విషయాలను పరిశీలించిన తర్వాత... ఈ ప్రణాళికలు సరిగ్గా అమలుకాలేదన్న విషయం స్పష్టమవుతుంది. అందుకే దేశం అభివృద్ధిపథం వైపు దూసుకెళుతున్నప్పటికీ... దళితులు అలాగే ఉండిపోయారు. వీరిలో అక్షరాస్యతా శాతం కూడా చాలా తక్కువ. షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కూడా... ప్రణాళికల వల్ల ప్రయోజనాలు చేకూరకపోవడానికి కారణాలుగా చెప్పవచ్చు. ఎస్సీ అభివృద్ధి, సామాజిక న్యాయం జరగాలన్న లక్ష్యంతో షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్‌ను ఏర్పాటు చేశారు. దేశంలోని షెడ్యూల్డ్ కులాల ఆర్థికాభివృద్ధి, సామాజిక అభివృద్ధి జరగాలన్న ఉద్దేశంతో ఆరవ పంచవర్ష ప్రణాళికలో స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ ఏర్పాటు చేశారు. దళితులను వృద్ధిలోకి తీసుకునిరావాలన్న లక్ష్యంతో... 1980 వరకు జరిగిన ఉద్యమాల ఫలితంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. దీని ప్రకారం, కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాలు.. ఎస్సీల అభివృద్ధి కోసం వారి జనాభా ప్రాతిపదికన తమ బడ్జెట్‌లలో ప్రత్యేక నిధులు కేటాయించారు.




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం విశేష కృషి చేస్తుంది. ఒకవైపు వారి ప్రాథమిక అవసరాలైన విద్యా రంగంలో అనేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తూనే మరోవైపు వారి అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేపడుతుంది.

**స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ చరిత్ర :**

సాధారణ బడ్జెట్‌లో కేటాయింపులవల్ల ఎస్సీలకు తగినరీతిలో న్యాయం జరగడంలేదని 1970లోనే ప్రభుత్వం గుర్తించింది. వారి అభివృద్ధి కోసం జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయిస్తేనే వారి అభివృద్ధి సాధ్యమని అనుకున్నారు. అప్పుడు మాత్రమే భారత్‌లోని ఇతర సామాజిక వర్గాలతో సమానంగా వారిని కూడా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చని నాటి ప్రభుత్వం భావించింది. అయితే ఆరవ పంచవర్ష ప్రణాళికకు ముందు.. వారి కోసం ప్రత్యేక కేటాయింపులతో ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేయలేదు. కానీ జానాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపులపై నిర్ణయాలు మాత్రం తీసుకున్నారు. 1979లో సామాజిక ఆర్థిక, విద్యా అభివృద్ధితోపాటు పని పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెంచాలన్న లక్ష్యంతో షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్‌కు అంకురార్పణ జరిగింది. అప్పటి వరకు ఉన్న షెడ్యూల్డ్ కాస్ట్ ప్లాన్ పేరును ట్రైబల్ సబ్ ప్లాన్ మాదిరిగా షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్‌గా మార్చారు. దీంతో.. ఎస్సీల సామాజిక, విద్యాభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, వారి పని పరిస్థితులు మెరుగుపరిచేందుకు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవాలన్నది లక్ష్యం.

జనాభా ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ప్రణాళికా సంఘం సూచించింది. ప్రత్యేక బడ్జెట్‌కు అధికారులు, వారికి అనుబంధంగా ఇతర సిబ్బందిని కేటాయించడం, ఆ నిధులను ఇతర పనులకు





కేటాయించకుండా చేయడం... షెడ్యూల్డ్ సబ్ ప్లాన్ పనులు స్పష్టంగా జరిగేలా.. కేంద్ర మంత్రులు, వివిధ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలు నిర్వర్తించేలా నిబంధనలు రూపొందించారు.

### ఎస్సీల కోసం సబ్ ప్లాన్ చట్టం :

ఎస్సీల సబ్ ప్లాన్ కోసం కేటాయిస్తున్న నిధుల వినియోగం సరిగ్గా లేనందున సబ్ ప్లాన్ చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, ఖర్చు చేయడంపై ప్రణాళికా సంఘం సూచనలను పక్కనపెట్టి గత ప్రభుత్వాలు వారి ఇష్టానుసారంగా వ్యవహరించాయి. ఎస్సీలకు కేటాయించిన నిధులను వేరే వాటికి మళ్లించడం జరుగుతుండేవి. దీంతో నియమనిబంధనల సాధనలో ప్రత్యేకచట్టం ఉంటేనే లక్ష్యం నెరవేరుతుందని నాటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. జానాభా ప్రాతిపదికన.. 16.23 శాతం నిధులు ఎస్సీల కోసం బడ్జెట్‌లో కేటాయించారు. ఈ నిధుల కేటాంపు కేవలం పేపర్లపై మాత్రమే కనిపించేవి. వాటిని ఇతర కార్యక్రమాల నిర్వహణ కోసం ప్రభుత్వాలు ఖర్చు చేశాయి. అయితే సబ్ ప్లాన్ నిధులను ఇతర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల కోసం వాడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక బిల్లును రూపొందించింది. దీని ప్రకారం బడ్జెట్‌లో సబ్ ప్లాన్ కోసం నిధులు కేటాయించారు. వారికి కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం అయ్యేలా చూడాల్సిన బాధ్యత సబ్‌ప్లాన్ చట్టంపై ఉంది. ముఖ్యమంత్రి సారధ్యం వహించే రాష్ట్ర సంఘం నిధులను కేటాయిస్తుంది. రాష్ట్ర సంఘం ఏడాదిలో రెండు సార్లు సమావేశం కావాలి. రాష్ట్ర స్థాయితోపాటు జిల్లా స్థాయి ఎస్సీ సబ్ ప్లాన్‌లను ఏర్పాటు చేశారు. సమాజంలోని ఇతర వర్గాల అభివృద్ధితో సమానంగా... ఎస్సీల అభివృద్ధి జరగాలన్న లక్ష్యంతో చట్టాన్ని రూపొందించారు.

### గురుకుల పాఠశాలల ప్రవేశాల్లో ఎమ్మెల్యేల కోటా :

సాంఘిక సంక్షేమ నివాస పాఠశాలల్లో ప్రవేశ ప్రక్రియలో ఎమ్మెల్యే కోటా కలిగి ఉండాలన్న సభ్యుల అభ్యర్థనను పరిశీలిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రవేశానికి ఎమ్మెల్యే కోటా పెట్టాలని పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి మంత్రి తెలంగాణ ఏర్పడిన తరువాత 603 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించామని, ఇందులో షెడ్యూల్డ్ కులాలకు 104, షెడ్యూల్డ్ తెగలకు 53, మైనారిటీలకు 204, వెనుకబడిన తరగతులకు 242 ఉన్నాయి. ప్రభుత్వం కొత్త నివాస పాఠశాలలను ప్రారంభించబోతోందని, పాఠశాలల సంఖ్య పెరగడంతో నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుంటామని చెప్పారు. ఇందులో ఎమ్మెల్యేల కోటా వుండేటట్లు చూస్తామన్నారు.

***మనదేశంలోని దళితులపై సుదీర్ఘ కాలంగా... ఆర్థిక దోపిడీలు, సామాజిక అణచివేత జరుగుతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ... ప్రభుత్వాలు అనేక పథకాలు, కార్యక్రమాలు, చర్యలు చేపడుతున్నప్పటికీ... ఎస్సీలను అభివృద్ధిలోకి తీసుకునిరావడంలో విఫలమయ్యాయి. వారిపై జరుగుతున్న వివక్షను ఆపలేకపోయాయి. దీంతో ఎస్సీ సబ్ ప్లాన్ రూపకల్పన జరిగింది. దళితుల అభివృద్ధి కోసం... ప్రత్యేకంగా రూపొందించిన బడ్జెటే ఎస్సీ సబ్ ప్లాన్. సాధారణ బడ్జెట్ ద్వారా వారి అభివృద్ధి సాధ్యంకానపుడే... ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేశారు.***

### సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ :

సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్‌ను సీనియర్ దళిత జర్నలిస్టు అయిన మల్లేపల్లి లక్ష్మయ్య 1999లో ఏర్పాటు చేశారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ ఫర్ ఎస్సీ అంశంపై.. మార్చి 29, 2001న వార్త దినపత్రికలో మల్లేపల్లి లక్ష్మయ్య తన తొలి వ్యాసాన్ని రాశారు. దీనికి అప్పటి వార్త ఎడిటర్ కె.రామచంద్రమూర్తి సహాయం అందించారు. దివంగత ఐఏఎస్ అధికారి ఎస్.ఆర్.శంకరన్ అధ్యక్షతన.. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లపై 2001లో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్( సీడీఎస్) అనేక చర్చలను నిర్వహించింది. 2002-03 సంవత్సరాల్లో సీడీఎస్, మానవ హక్కుల సంస్థ సాక్షి సంయుక్తంగా... క్షేత్రస్థాయిలో దళిత సంఘాలకు శిక్షణా కార్యక్రమాలతోపాటు... 2005లో ఎస్సీ, ఎస్టీ శాసనసభ సభ్యులతో అనేక చర్చలను నిర్వహించాయి.

2002లో సెంటర్ ఫర్ రూరల్ స్టడీస్ అండ్ డెవలప్‌మెంట్, దళిత్ డెస్క్ ఆఫ్ సెంటర్ ఫర్ వరల్డ్ సొలిడారిటీ, దళిత్ బహుజన్ ఫ్రంట్, నేషనల్ దళిత్ ఫోరం, ఆర్.పి.ఐ. వంటి సంస్థలతోపాటు ఇతర సామాజికవేత్తలంతా కలిసి.. ఎస్సీల అభివృద్ధికై ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరగాలని సీడీఎస్ ఆధ్వర్యంలో తమ గళాన్ని వినిపించాయి. సీడీఎస్‌తోపాటు ఇతర సంఘాలు చేసిన కృషి



ఫలితంగా 2007లో సీపీఐ-ఎం మద్దతిస్తున్న కుల వ్యతిరేక పోరాట సంఘం ముందుకొచ్చి వారి ప్రయత్నాలకు అండగా నిలిచింది. దళితుల జీవితాలు బాగుచేయాలన్న లక్ష్యంతో అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ... నాటి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి బి. రాఘవులు.. నిరాహార దీక్ష చేపట్టారు. ఆ ప్రయత్నం విజయవంతమై నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్... అక్టోబర్ 2007లో.. ఎస్సీల కోసం ప్రత్యేక కేటాయింపులు చేస్తామని అసెంబ్లీలో ప్రకటన చేశారు.

## 2011లో రిటైర్డ్ ఐఏఎస్ కాకి మాధవరావు చైర్మన్‌గా :

సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి కె.రామస్వామి అడ్వైజర్‌గా... 100 మంది ప్రముఖులు, పలు ఎన్జీవోలు ఒకే వేదికపై చేరి.. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల సాధనా ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడ్డాయి. షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని, కమిటీలోని పలువురు కలిసి ఒక డ్రాఫ్ట్ రూపొందించారు. డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన డ్రాఫ్ట్ బిల్లును భారత ప్రణాళికా సంఘానికి సమర్పించారు. దీని ప్రకారం... రాష్ట్రంలో ఎస్సీలకు సమానంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలి. సాధారణ బడ్జెట్‌తోపాటు గానే దీన్ని కూడా ప్రవేశపెట్టాలి. ఎస్సీల కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్‌ను విడిగానే ఉంచాలి. సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేయడం కోసం.. ప్రత్యేక కార్యక్రమాలకు పర్యవేక్షణ సంస్థ (అథారిటీ) ఉండాలి. అభివృద్ధి కార్యక్రమాల కోసం నిధుల వినియోగంపై పర్యవేక్షణ అధికారాన్ని అథారిటీకి ఇవ్వాలి. సబ్ ప్లాన్ నిధులు ఒక ఆర్థిక సంవత్సరంలో మిగిలి పోయినప్పటికీ.. వాటిని ఆ తర్వాత ఆర్థిక సంవత్సరంలో కొత్త కేటాయింపులకు కలపాలి. ముఖ్యంగా ఆ నిధులను ఏ ఇతర పథకాలకు, కార్యక్రమాలకు కేటాయించరాదు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల సాధనా ఐక్య కార్యాచరణ కోర్ కమిటీ ప్రతినిధులు... రాష్ట్రంలోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను కలిసి... ఉద్యమానికి మద్దతును కోరాయి.

సబ్ ప్లాన్ నిధుల సాధనా ఐక్య కార్యాచరణ కమిటీ.. హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద మార్చి 23, 2012 నుంచి 72 గంటల నిరాహారదీక్షకు పిలుపునిచ్చింది. వివిధ సంఘాలతో పాటు 72 మంది దళిత, ఆదివాసీ, బహుజన నేతలు రోజుకు కొందరు చొప్పున రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ప్రజా సంఘాలతోపాటు పలు పౌరహక్కుల సంఘాలు కూడా... ధర్నా చౌక్‌కు వచ్చి... దీక్షకు

### కేజీ-పీజీ మిషన్ :

TSWREIS ప్రారంభించిన అనేక రకాల పాఠ్య మరియు వినూత్న విద్యార్థి సాధికారత కార్యక్రమాలను పరిశీలించారు. కేజీ-పీజీ మిషన్ కింద రాబోయే సంవత్సరాల్లో రాష్ట్రంలోని అన్ని నివాస పాఠశాలలను అత్యాధునిక పాఠశాలలుగా మారుస్తున్నామని మంత్రి చెప్పారు. “వినయపూర్వకమైన కుటుంబ నేపథ్యాలు ఉన్నప్పటికీ విద్యార్థులు ఎంతో నమ్మకంతో ఇంగ్లీషులో కమ్యూనికేట్ చేయడం ఆశ్చర్యంగా ఉంది” అని మంత్రి వ్యాఖ్యానించారు. రెసిడెన్షియల్ పాఠశాలలను మార్చడంలో అంకితభావంతో కృషి చేసిన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అతని సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ పడుతున్నారని, ఇది తెలంగాణలోని ప్రభుత్వ నివాస పాఠశాలల్లో తల్లిదండ్రులు మరియు విద్యార్థుల విశ్వాసాన్ని సూచిస్తుందని మంత్రి అన్నారు. పేద పిల్లలకు సాధ్యమైనంత ఉత్తమమైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందించడంలో రెసిడెన్షియల్ పాఠశాలలు సరైన దిశలో పయనిస్తున్నాయని మంత్రి చెప్పారు. బంగారు తెలంగాణను తయారుచేసే ప్రయత్నంలో సమాజంలోని అన్ని వర్గాల పిల్లలను తీర్చడానికి పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.





మద్దతిచ్చాయి. ఉద్యమంలా సాగిన ఈ ప్రయత్నంలో.. సెంటర్ ఫర్ దళిత స్టడీస్ అన్ని పార్టీల నేతలను కలిసి మద్దతు కూడగట్టడంలో కీలక పాత్ర పోషించారు.

మార్చి 26, 2012న సబ్ ప్లాన్ నిధుల సాధనా ఐక్యకార్యాచరణ కమిటీ.. ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించింది. అన్ని ముఖ్య పార్టీల నేతలతో పాటు... పలు ప్రజా సంఘాలు అంతా కలిసి సుమారు 30 వేల మంది తరలివచ్చారు. ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా... నిరసనకారులంతా అసెంబ్లీ వైపు కదులుతుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. కమిటీ చైర్మన్, ఇతర కోర్ కమిటీ సభ్యులను సీడీఎస్ వ్యవస్థాకులను పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత సీఎం, డిప్యూటీ సీఎం తరపున ప్రతినిధులు వచ్చి కమిటీ సభ్యులతో భేటీ అయి... ఛలో అసెంబ్లీని విరమించుకోవాలని కోరారు. తమ డిమాండ్లపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేసేవరకు వెనక్కి తగ్గేది లేదని... కోర్ కమిటీ సభ్యులు తేల్చి చెప్పారు.

మార్చి 26, 2012న నాటి దళిత డిప్యూటీ సీఎం, డిప్యూటీ స్పీకర్, ఇతర ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ ముఖ్యమంత్రిని కలిసి... సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తూ ప్రకటన ఇవ్వాల్సిందిగా కోరారు. దీంతో షెడ్యూల్డ్ క్యాస్ట్ ప్లాన్, షెడ్యూల్డ్ ట్రైబల్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని... దీనిపై రెండు రోజులపాటు అసెంబ్లీ సెషన్ కూడా నిర్వహిస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలా.. నవంబర్ 30 నుంచి రెండు రోజులపాటు ప్రత్యేక అసెంబ్లీ సమావేశపరచి... ఏకగ్రీవంగా బిల్లును పాస్ చేసి చట్టం చేయడం జరిగింది. షెడ్యూల్డ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడాన్ని... దళితుల సంఘాలు స్వాగతించాయి.

**వక్ఫ్ భూముల పరిరక్షణ :**

వక్ఫ్ ఆస్తులను రక్షించడానికి ప్రభుత్వం అన్ని చర్యలను ప్రారంభిస్తుందని మరియు ఆస్తులు చట్టవిరుద్ధంగా ఆక్రమించబడకుండా చూసుకోవాలని మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణను సమీక్షించడానికి వక్ఫ్ బోర్డులో సర్వే విభాగాన్ని రూపొందించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. తద్వారా ఆస్తులను సర్వే చేసి, వాటి రక్షణకు మార్గం సుగమం చేస్తుంది. సర్వే సెటిల్మెంట్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారిని డిప్యుటేషన్‌పై వక్ఫ్ బోర్డు వద్దకు తీసుకెళ్తామన్నారు. హైదరాబాద్‌ను కేస్ స్టడీగా తీసుకొని అన్ని వక్ఫ్ ఆస్తులను సర్వే చేయిస్తామని వారు తెలిపారు. మైనారిటీల నివాస పాఠశాలలను ప్రారంభించడానికి భూమి స్థలాలను గుర్తిస్తున్నట్లు వివరించారు.

**ఉమ్మడి రాష్ట్రం ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం :**

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ చట్టం... జనవరి 24, 2013 నుంచి అమలు చేయబడింది. వచ్చే పదేళ్లలో ఎస్సీలను ఆర్థికంగా, సామాజికంగా, విద్యపరంగా అభివృద్ధి దిశలో నడిపించడం.. వారికి సామాజిక గౌరవాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో.. చట్టం రూపొందించారు. దీంతో వారి జనాభా ప్రాతిపదికన వారికి బడ్జెట్ కేటాయింపులు సాధ్యమయ్యాయి. ఈ చట్టంతో... సమాజంలో వారి హక్కులను పరిరక్షించడంతోపాటు... వారు సమగ్రమైన అభివృద్ధిలోకి రావడానికి అవకాశం కల్పించినట్టయింది.

**తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎస్సీ సబ్ ప్లాన్ :**

జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక... తెలంగాణలో 15.44 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చింది. సాంఘిక సంక్షేమ శాఖను.. ఎస్సీ డెవలంప్‌మెంట్ శాఖగా మార్చింది. వారి అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పకనే చెప్పింది. షెడ్యూల్ కులాల కుటుంబాల కోసం భూమి కొనుగోలు, కళ్యాణ లక్ష్మి, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి వంటి ప్రత్యేక పథకాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**తెలంగాణలో ఎస్సీల కోసం ప్రవేశపెట్టిన పథకాలు :**

1. దళితులకు భూ పంపిణీ
2. ఎస్సీ వధువులకు కళ్యాణ లక్ష్మి పథకం అమలు
3. విదేశాల్లో ఉన్నతవిద్య చదువుకోవాలనుకునే విద్యార్థులకు రూ. 20 లక్షల వరకు ఆర్థిక సాయం అందించే అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి
4. నెలకు 50 యూనిట్లకంటే తక్కువ వాడే వారికి ఉచిత విద్యుత్
5. సాంఘిక సంక్షేమ, రెసిడెన్షియల్ హాస్టళ్ల కోసం ఉచితంగా సన్నబియ్యం పంపిణీ
6. సాంఘిక సంక్షేమ, రెసిడెన్షియల్ స్కూళ్ల హాస్టల్ భవనాల మరమ్మత్తులకు పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు
7. కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం
8. నిరుపేద ఎస్సీలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం
9. ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు నిధుల పెంపు
10. ఎస్సీ విద్యార్థులకిచ్చే మెస్ చార్జీల పెంపు

2014-15 ఆర్థిక సంవత్స రంలో... షెడ్యూల్డ్ కాస్ట్ సబ్ ప్లాన్ కోసం రూ. 7579 కోట్లు కేటాయించారు. ఉమ్మడి





**ఎస్సీలకు అధికారం ఇవ్వడానికి**

**రూ.786 కోట్ల ప్రణాళిక**

- రాష్ట్రంలోని 18,525 మంది ఎస్సీ యువతను, ప్రజలను శక్తివంతం చేసేందుకు 2020-21 సంవత్సరానికి ఎస్సీ ప్రణాళికను తెలంగాణ ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు.
- హరిత ప్లాన్‌లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ. 786.23 కోట్ల ఎస్సీ ప్రణాళికను మంత్రి విడుదల చేశారు. వీటిని ఎస్సీలు ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని కోరారు.
- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల లబ్ధిదారులకు మొబైల్ టిఫిన్ యూనిట్ల వాహనాలను పంపిణీ చేశారు. ఇదే ఇతర జిల్లాలకు కూడా విస్తరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ, 40 శాతం రుణాలు ఇస్తుంది. ఎస్సీ అభివృద్ధి, సాధికారత కోసం ఎస్సీ కార్పొరేషన్ రూ.500 కోట్లు ఇస్తుందని మంత్రి తెలిపారు.
- అర్హతగల ఎస్సీ యువకులు ఈ పథకాన్ని ఉపయోగించుకుంటారని, భవిష్యత్తులో ఆర్థికంగా సాధికారత సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సీ అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీనికోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.
- ఈ నిధుల కేటాయింపు తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ సమాజంలో 18,285 మంది యువతకు మరియు అర్హతగల విద్యావంతులకు సహాయం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు రాష్ట్రంలోని ఎస్సీల సర్వవ్యాప్త అభివృద్ధికి, కొత్త పథకం వృద్ధి నూతన శకానికి తోడ్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.
- తగినన్ని నిధులు ఇవ్వడం ద్వారా మరియు ప్రణాళికలను అమలు చేయడం ద్వారా అన్ని రంగాలలో ఎస్సీ సమాజాన్ని శక్తివంతం చేసే ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నాయని ఆయన తెలిపారు. ఇతర పథకాలు భూములు, విద్యుత్, నీరు, రోడ్లు, ఇతర సౌకర్యాలకు 100 శాతం సబ్సిడీ ఇస్తాయని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కేటాయింపులకంటే... ఇది చాలా అధికమనే చెప్పాలి. వారికి కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

సోషల్, రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాల మరమ్మత్తులు, కొత్త నిర్మాణాల కోసం... సబ్ ప్లాన్‌లో అధిక మొత్తంలో కేటాయింపులు చేశారు. ఎస్సీ వధువుల కోసం కళ్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టారు. వివాహ ఖర్చుల కోసం రూ. 51,000 లను ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందిస్తున్నారు. అక్టోబర్ 2014 నుంచి ఈ పథకం నేటికీ అమల్లో ఉంది. ఆ తర్వాతి కాలంలో ఆ మొత్తాన్ని రూ. 1,16,000 లకు పెంచారు. ఇలాంటి పథకాలను ఎస్సీలు తమ హక్కుగా భావించి ఉపయోగించు కునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం వల్ల... తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీలపై అద్భుత ప్రభావం పడింది. షెడ్యూల్ కులాలతో పాటు బలహీనవర్గాల విద్యాభివృద్ధి కోసం వీటిని నెలకొల్పారు. సొసైటీ కింద రాష్ట్రంలో 238 స్కూళ్లు, 30 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. తెలంగాణ ఏర్పాటుకు ముందు... 134 రెసిడె న్షియల్ స్కూళ్లు ఉండగా... ప్రస్తుతం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే... 238 స్కూళ్లు 2017 నుంచి పని చేస్తున్నాయి.

పేద విద్యార్థుల కోసం గతంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉండేవి కావు. దీంతో ప్రయివేటు కాలేజీల్లో ఖర్చును భరించలేని వారు... తమ పిల్లలను బలవంతంగా మధ్యలోనే చదువు మాన్పించే వారు. ప్రత్యేకంగా ఆడపిల్లల విషయంలో... మైనర్ వివాహాలు ఎక్కువగా జరిగే ప్రమాదం ఉండేది. ఇలాంటి పరిస్థితుల్లో... తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీలు వారి బాధ్యతలు తీసుకుని ఇంటర్ వరకు చదివిస్తున్నాయి. అట్టడుగు వర్గాల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సొసైటీ చేస్తున్న కృషిని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహిస్తోంది. డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్... 103 కొత్త రెసిడెన్షియల్ స్కూళ్లను... ప్రత్యేకంగా ఆడపిల్లల కోసం 30 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారు. ఇవన్నీ 2016-17 విద్యా సంవత్సరం నుంచి నడుస్తున్నాయి...

**ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి ఏర్పాటులో**

**సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ పాత్ర :**

ఎస్సీ సబ్ ప్లాన్‌పై చర్చించేందుకు... రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎస్సీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో జనవరి 27, 2017న

**కులాన్ని మూలధనంతోనే రూపుమావచ్చు : మంత్రి కేటీఆర్**

ఎస్సీ ఎస్టీ కమీషన్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమావేశ మందిరంతో పాటు వెబ్ సైట్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి కేటీఆర్ తన ఆలోచనలను పంచుకున్నారు. దేశంలో కులాన్ని మూలధనం తోనే రూపుమాపే అవకాశం ఉన్నదని, ఆ దిశగా సాధ్యమైనంత ఎక్కువ మంది దళిత, గిరిజన వర్గాల నుంచి యువకులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే టీ ప్రైడ్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున ఈ రెండు వర్గాల యువకులకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సుమారు రెండు వర్గాల్లో కలిపి ఇప్పటికే 36 వేల మందికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు యూనిట్లు ఇచ్చామని తెలిపారు. వీరందరికి త్వరలోనే సబ్సీడీలను అందిస్తామన్నారు. సుమారు 2,000 మందికి అవసరం అయిన 100 కోట్ల సబ్సీడీ మొత్తాన్ని పరిశ్రమల శాఖ తరపున విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు మంత్రులు చెక్కులను అందించారు.

సమాజంలో ఉన్న వాడు లేదు లేనివారు అనే తేడా ప్రధానంగా మారిందని ఆర్థికంగా అవకాశాలు లేని వారికి అవకాశాలు కల్పించే విధంగా పని చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎడ్యుకేషన్, ఏంటర్‌ప్రెన్యూర్ షిప్, ఎంప్లాయిమెంట్ అనే “3%” సూత్రంతో నిమ్న వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టిన భారీ ప్రాజెక్టులు, ఇతర పాలన సంస్కరణ కార్యక్రమాలతో దేశంలోనే అగ్రగామిగా ఉన్నదని తెలిపిన కేటిఆర్, దళిత, గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా, పెట్టుబడి అవకాశాలు కల్పించే విషయంలోనూ అంతే ఆదర్శంగా ఉండాలి అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అవలంభిస్తున్న కార్యక్రమాలు, చర్యలను పున సమీక్షించి, దేశంలో ఇతర రాష్ట్రాల అవలంభిస్తున్న కార్యక్రమాలపై అధ్యయనం చేసి దేశంలోనే ఆదర్శవంతమైన విధానంతో ముందుకు రావాలని అధికారులకు



మంత్రి కేటిఆర్ సూచనలు చేశారు.

తన పరిధిలో ఉన్న పరిశ్రమల శాఖ, మరియు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ లు కలిసి ఈ దిశగా పని చేయాలన్నారు. వినూత్నమైన విధానాలతో ముందుకు వస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతితో మరింత ప్రభావవంతమైన పాలసీలతో ముందుకు పోదామని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పడిన నాటి నుంచి చేపట్టిన చర్యలను మంత్రి కేటిఆర్ అభినందించారు. ముఖ్యంగా దళిత గిరిజనులపైన జరుగుతున్న అట్రాసిటీ కేసులను పరిష్కరించి, వారికి తక్షణ సహకారం అందించడం వంటి చర్యలను ప్రశంసించారు. తమకు అప్పజెప్పిన బాధ్యతలను నిబద్ధతతో ముందుకు తీసుకుపోతున్న కమిషన్ చైర్మన్, సభ్యులను కొనియాడారు. ముఖ్యంగా ఈ విషయంలో కమిషన్ సభ్యులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవడాన్ని మంత్రి అభినందించారు

గతంలో కూడా కమిషన్లు ఉన్నా, మొక్కుబడిగా ఉండేవని, రాజకీయ నాయకుల పునరావాసంగా ఉండేవని, కానీ సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు నేడు ఈ కమిషన్ పని చేయడం సంతోషంగా ఉందన్నారు మంత్రి కొప్పుల ఈశ్వర్.

ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ ప్రత్యేక సమా వేశం ఏర్పాటు చేశారు. ఆ సమయం లోనే... బడ్జెట్ ప్రణాళికపై... సీడీఎస్ కొన్ని మార్గదర్శకాలను రూపొందిం చింది. పాత ఎస్సీ సబ్ ప్లాన్‌కు మార్పులు అనివార్య మయ్యాయి. దీనికోసం వివరణాత్మకంగా చర్చ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఎస్సీ ప్రతినిధుల చేసిన సూచన లన్నింటినీ పరిగణలోకి తీసుకుంటామని.. సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందు కోసం ఎన్నికైన ప్రజాప్రతి నిధులతో... ఎస్సీ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వచ్చే బడ్జెట్ సెషన్‌లో.. సబ్ ప్లాన్ నిధుల కేటాయిం పులు ఎలా ఉండాలనేదానిపై ఎస్సీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అధ్యక్షతన ఎస్సీ కమిటీలు ఏర్పాటు అయ్యాయి. ఆ తర్వాత... ప్రభుత్వం 4 సమావేశాలు ఏర్పాటు చేసి... అందరి ఆమోదంతో.. ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టాన్ని రూపొందించింది.

**చట్టం రూపొందడానికి ముందు :**

కొత్తగా తెచ్చే చట్టం... ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేసి, నీతి ఆయోగ్ చెప్పినట్టుగా బడ్జెట్ తీరుతెన్నులు వంటివి ఉండాలని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచనలు




Anti Gravity Above Infinity

**మిగులు నిధులు క్యారీఫార్వర్డ్ :**

ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి కింద కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయకుంటే వాటిని క్యారీఫార్వర్డ్ చేయాలని చట్టంలో పొందుపర్చామన్నారు. అందులో భాగంగా తాజా బడ్జెట్‌లో రూ.419.94 కోట్లు క్యారీఫార్వర్డ్ చేసినట్లు చెప్పారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి రూ.134 కోట్లు, 2018-19 సంవత్సరానికి సంబంధించి రూ.285.94 కోట్లు మిగిలిపోయాయని, వీటిని తాజా బడ్జెట్‌లో క్యారీఫార్వర్డ్ చేసినట్లు చెప్పారు. ఆర్థిక మాంద్యం నేపథ్యంలో బడ్జెట్ కేటాయింపులు తగ్గినప్పటికీ ఎస్సీ అభివృద్ధి శాఖకు మాత్రం అదనంగా రూ.350 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం ప్రకారం 15.45 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 16.48 శాతం నిధులు కేటాయించిందని వెల్లడించారు. ప్రతి జిల్లాకో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశామని, వీటికి పూర్తిస్థాయి భవనాలను నిర్మించి మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు.

చేసింది. ఆ మొత్తం ప్రక్రియలో సీడీఎస్ ప్రముఖ పాత్ర పోషించింది. మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, దళిత మేధావులు, ఇతర సామాజికవేత్తలతో.. సీడీఎస్ వ్యవస్థాపకులు మల్లేపల్లి లక్ష్మయ్య పలు దఫాల చర్చలు నిర్వహించారు. సీడీఎస్ వ్యక్తపరచిన దాదాపు అన్ని సూచనలను చట్టం రూపొందించే క్రమంలో ప్రభుత్వం స్వీకరించింది.

**చట్టంలోని ప్రధానాంశాలు :**

1. పాత చట్టంలో ఉన్న పదేళ్ల కాలపరిమితిని తొలగించారు.
2. ఎస్సీల ప్రత్యేక అభివృద్ధి నిధి పూర్తిగా 100 శాతం వారి ప్రయోజనాలకే వినియోగిస్తారు.
3. ఏదైనా సంవత్సరంలో బడ్జెట్‌లో నిధులు వినియోగం కాకుండా మిగిలిపోతే... మళ్లీ వచ్చే ఏడాది పద్దుకు ఆ మొత్తాన్ని కలుపుతారు. ఇది ప్రగతి పద్దులో కేటాయింపులకు అదనం.
4. నిధుల అమలు, కేటాయింపుల బాధ్యత ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి నిర్వహిస్తారు..
5. ప్రభుత్వ పథకాలు రూపొందించడం... ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు... చట్టం అమలులో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు కూడా ఉంటాయి.

**సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ప్రయత్నం :**

దళిత వర్గం ప్రయోజనాలు పొందే ఉద్దేశంతో.. దళిత ఉద్యమానికి పరిశోధనా సహాయంతోపాటు.. మేథో పరమైన మద్దతు ఇచ్చే లక్ష్యంతో... సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ (సీడీఎస్) ఏర్పాటు అయింది. కాలం గడిచే కొద్దీ సీడీఎస్ చేపట్టిన అనేక పరిశోధనలు న్యాయ పోరాటాలకు ఉపయోగపడ్డాయి. ఆ విధంగా సీడీఎస్ యాక్టివిస్ట్ ఆర్గనైజేషన్ గానూ మారింది. అయితే అది అనుకోకుండా జరిగిన పరిణామం. పేరుకు తగ్గట్టుగా పరిశోధనా, న్యాయపరమైన పోరాటం మాత్రమే ప్రాథమికంగా సంస్థ ఉద్దేశం. షెడ్యూల్డ్ క్యాస్ట్ ప్లాన్ ప్రాముఖ్యతను తెలుసు కోవడానికి బడ్జెట్ విశ్లేషణ, నోడల్ ఏజెన్సీ ఏర్పాటుతోపాటు ప్లాన్ రక్షణకు ఒక చట్టం ఆవశ్యకతను సీడీఎస్ గుర్తించింది. ఎస్సీ, ఎస్టీల కోసం 1992 నుంచి 2009 మద్య కేటాయింపుల్లో 20 వేల కోట్ల రూపాయలు దారిమళ్లాయి. బడ్జెట్ కేటాయింపుల చిక్కుల్ని అర్థం చేసుకోవడానికే రెండేళ్ల సమయం పట్టింది. ఇది ప్రజల్లోకి వెళ్లగానే పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్త మయ్యాయి. అణగారిన వర్గాలకు జరిగిన అన్యాయంపై రాజకీయ పార్టీలు విమర్శలు సంధించాయి. నిధుల మళ్లింపు జరగకపోయి ఉంటే.. అణగారిన వర్గాల అభివృద్ధి కొంతైనా జరిగి ఉండేదని భావించాయి. ఎస్సీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత ఉంటే బాగుంటుందని 2011లో డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే సాధారణ ఎన్జీవో వంటి సంస్థలు రాజకీయ నాయకులను ఎదుర్కొనే పరిస్థితి ఉండదు. అందుకనే ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే సీడీఎస్ చర్చా కార్యక్రమాలు చేపట్టింది. అలా... ఎస్సీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టం-2017 రూపకల్పనలో సీడీఎస్ తనవంతు పాత్ర పోషించి ప్రత్యేకతను చాటుకుంది.

– కట్టా ప్రభాకర్, m : 8106721111
e: akumarkatta@gmail.com






# భారతీయ సైన్యానికి సేవలందించిన

# గొంగడి (నల్లని ఉన్ని దుప్పటి)

ఒకప్పుడు భారత సాయుధ దళాలకు సేవలందించింది 'గొంగడి' (సాంప్రదాయ నల్లని ఉన్ని నుండి నేసిన దుప్పట్లు). సరిహద్దుల్లో కఠినమైన శీతాకాలంను తట్టుకునేందుకు గొంగడి ఎంతో ఉపయోగపడుతుంది. ప్రత్యేకమైన నల్ల-ఉన్ని డెక్కనీ గొర్రెల జాతిని కోల్పోవడం మరియు మారిన స్థానిక మార్కెట్ వల్ల గొంగడి క్రాఫ్ట్ కనుమరుగైంది. తెలంగాణలో అంతరించి పోతున్న గొంగడి సంప్రదాయాన్ని, తయారు చేసే విధానాన్ని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం గొర్రెల కాపరులు అయిన గొల్ల కురుమలుకు చేయూత నిచ్చేందుకు గొర్రెలను పంపిణీ చేసి తోడ్పాటును అందిస్తుంది. గొంగడి నేసే చేతి కళను (క్రాఫ్ట్) సజీవంగా ఉంచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సాహం అందిస్తున్నారు.



"స్థానికంగా లేని జాతులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నందున డెక్కనీ గొర్రెలు సంఖ్య పెరిగింది". ఎరుపు / గోధుమ గొర్రెలు చాలా ఉన్నాయి. ఇటువంటి గొర్రెలు ఉన్నికి పనికిరావు. ప్రభుత్వం ఈ జాతిని తీసివేసి, బ్యాంకెట్లకు అవసరమయ్యే డెక్కనీ గొర్రెలను అందిస్తే వాటి వెంట్రుకల నుండి గొంగడి తయారు చేయవచ్చు. గతంలో నల్ల డెక్కనీ గొర్రెలు 80 శాతం ఉమ్మడి మెదక్‌లో ఉండేవి. ప్రస్తుతం అవి 10 శాతం మాత్రమే ఉన్నాయి.

**తయారు చేయు విధానం :**

మహిళ ఒక చిన్న చెక్క బల్ల మీద కూర్చుని, కొన్ని కార్డ్ ఉన్ని తీసుకుంటుంది. ఆమె ఎడమ చేయి ఉన్నిని పట్టుకున్నప్పుడు, ఆమె కుడి తొడపై ఉంచిన కదురు, కుదురును, వేలితో ఉన్నిని ఖచ్చితంగా మెలితిప్పినట్లుగా మరియు నూలుగా మారుస్తుంది. తెలంగాణకు చెందిన సాంప్రదాయ ఉన్ని దుప్పటి అయిన గొంగడి యొక్క స్పిన్నర్లు నల్ల డెక్కనీ గొర్రెల జాతి ఉన్ని నుండి తయారు అవుతుంది.

గొర్రెలు సంవత్సరానికి రెండుసార్లు చేతితో కత్తిరించ బడతాయి. ఇక్కడ ఉన్ని రంగులతో క్రమబద్ధీకరించ బడుతుంది. స్త్రీలు సాంప్రదాయ ఎకుబద్దతో ఉన్నిని హ్యాండ్‌కార్డ్ చేసి, ఆపై ఉడుడిని కదురు (కుదురు) ఉపయోగించి నూలుగా తిప్పుతారు. నేయడం పురుషుల చేత చేయబడుతుంది. ప్రతి గొంగడి విడిగా వార్ప్‌డ్, నేసిన మరియు ఒక కడాతో పూర్తి అవుతుంది. నేయడానికి ముందు, నమూనాలను వార్ప్‌లో కలుపుతారు. ఆపై చింతపండు గింజలతో చేసిన పేస్ట్‌ను ఉపయోగించి వార్ప్ పరిమాణంలో ఉంటుంది. గుంటా మగ్గం (పిట్ లూమ్) సెట్ చేయబడింది. మరియు గొంగడి అల్లికం పూర్తయిన గొంగడి మగ్గం నుండి తీసివేయబడుతుంది. ఆపై కాడా తయారీదారులు పొడవాటి అంచులలో వక్రీకరించి కడను నేస్తారు.

జాతి మరియు ఉన్ని యొక్క పునరుజ్జీవనంతో, గొంగడి పునరుజ్జీవనం వచ్చింది. గొర్రెల కాపరులు, స్పిన్నర్లు, నేత కార్మికులు మరియు కడా తయారీదారులు గొంగడి యొక్క జ్ఞానం మరియు నైపుణ్యాన్ని నిలబెట్టుకుంటున్నారు.


Hand Spinning



## క్రాఫ్ట్

పూర్వం ప్రత్యేకంగా కురుమ సమాజమే గొంగడిని నేసేది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, ఇతరులు కూడా ఈ వృత్తిలోకి ప్రవేశించారు. కురుమ సమాజంలో గొంగడి లేకుండా ఏదైనా శుభ సంఘటన, వేడుక లేదా మతపరమైన కర్మలు చేస్తే అసంపూర్ణంగా పరిగణించబడతాయి. వారు గొంగడికి అంతటి ప్రాధాన్యత ఇచ్చేవారు.

కానీ దుప్పటి తయారీకి ఉన్నిని అందించే నల్ల డెక్కనీ గొర్రెల జాతి తొంభైల మధ్యకాలం తరువాత వేగంగా కనుమరుగు అయ్యింది.

జాతి కొరత ఏర్పడిన తరువాత, ప్రజల జ్ఞానం మరియు నైపుణ్యాలు క్రమంగా కోల్పోతున్నాయి. ఇది ఉన్ని క్రాఫ్ట్ అంతరించి పోవడానికి దారితీసింది. 'నల్ల గొర్రె' లేదా డెక్కనీ గొర్రెలతో పాటు గొంగడి దాదాపుగా కనుమరుగైంది.

డెక్కనీ గొర్రెలు అందుబాటులో లేనప్పుడు కురుమలు వృత్తిని మార్చుకోవలసి వస్తుంది. మొత్తం సమాజం ప్రత్యామ్నాయ ఉద్యోగాల కోసం నగరాలకు వలస వచ్చింది. అదృశ్యమైన కొన్ని సంవత్సరాల తరువాత మళ్లీ గొంగడి పునరుజ్జీవనాన్ని చూస్తుంది.

ఏదేమైనా, ఒక దశాబ్దం కాలంలో, సమిష్టి 'డెక్కని గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం ద్వారా, గొర్రెల పెంపక సమాజం చేసిన ప్రయత్నాల ద్వారా ప్రాచీన సంప్రదాయం పునరుద్ధరించబడింది.

గొంగడి తయారీ సృజనాత్మకత మరియు సహనాన్ని కోరుతుంది.

ప్రక్రియ నెమ్మదిగా ఉంటుంది కాని ఫలితం ప్రత్యేకంగా ఉంటుంది. గొంగడి దుప్పటి యొక్క ప్రత్యేక లక్షణాలలో ఒకటి గొంగడి క్షీణించదు. కాని చివరికి ముదురుతుంది. చాలా కాలం పాటు ఉంటుంది, ఎందుకంటే ఇది చేతిలో తయారు అవుతుంది.

నేత కార్మికులు దుప్పట్లే కాకుండా యోగా మాట్స్, బెడ్‌షీట్లు మరియు తివాచీలను ఆర్డర్ల ఆధారంగా తయారు చేస్తారు.

తెలంగాణలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాల్లో గొంగడి నేతలు 600 కుటుంబాలు ఉన్నాయి.

**తెలంగాణలోని మెదక్, సంగారెడ్డి, సిద్ది పేట మూడు జిల్లాల్లో గొంగడి నేతలు 600 కుటుంబాలు ఉన్నాయి. ఇంతకు ముందు ఈ సంప్రదాయం కురుమ సమాజానికి మాత్రమే పరిమితం చేయబడింది, కానీ ఇప్పుడు, గొంగడి పునరుద్ధరించబడిన తరువాత, అన్ని కుల అడ్డంకులను అధిగమించింది. ప్రతి కులం మరియు సమాజం ఇప్పుడు ఈ వృత్తిలో పాలుపంచుకున్నాయి.**

ఇంతకుముందు ఈ సంప్రదాయం కురుమ సమాజానికి మాత్రమే పరిమితం చేయబడింది, కానీ ఇప్పుడు, గొంగడి పునరుద్ధరించబడిన తరువాత, అన్ని కుల అడ్డంకులను అధిగమించింది. ప్రతి కులం మరియు సమాజం ఇప్పుడు ఈ వృత్తిలో పాలుపంచుకున్నాయి.

ప్రస్తుతం డెక్కనీ గొర్రె కొరత లేనప్పటికీ, తరువాతి తరం సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లకపోవచ్చని గొంగడి నేత కార్మికులు భయపడుతున్నారు.

ఈ వృత్తిలో 600 కుటుంబాలు ఉన్నాయి. వీరిలో 150 మంది మహిళలు స్పిన్నింగ్‌లో నైపుణ్యం కలిగి ఉన్నారు. ఏడుగురు కడా (సరిహద్దు) తయారీదారులు ఉన్నారు. అయితే ఈ సంప్రదాయాన్ని యువతరానికి అందించడం చాలా కష్టంగా ఉంది అని తయారీదారులు అంటున్నారు.

ఈ తరానికి సహనం లేదు. వారికి నేర్పించడం చాలా కష్టం. ఏదేమైనా ఈ సంప్రదాయంలో భాగ స్వామ్యం కావడానికి మరియు దానిని నేర్చుకోవడానికి సంగం యువతరానికి సహాయం చేస్తుంది.

మాంసం ఉత్పత్తిలో తెలంగాణ ముందు వరుసలో ఉంది. కోట్ల విలువైన మాంసాన్ని ఎగుమతి చేస్తుంది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) చొరవ కింద గొర్రెల పెంపకం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎనిమిది జిల్లాలకు రూ .398.88 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రయత్నంలో భాగంగా, పొరుగు రాష్ట్రాల నుండి స్వదేశీయేతర జాతులను తీసుకువచ్చారు. దీంతో జాతి మరియు హస్తకళల విలువ పెంచబడింది.

2004లో గొర్రెల కాపరులు డెక్కనీ జాతిని మరియు గొంగడి దుప్పట్లను కూడా పరిరక్షించే ప్రయత్నంతో డిజిఎంపిఎస్‌ను ఏర్పాటు చేశారు. తెలంగాణకు చెందిన బా బా బ్లాక్ షీప్‌ను పునరుద్ధరించడంతో గొంగడి దుప్పటి యొక్క నూలు సంప్రదాయం, డెక్కనీ గొర్రెలు పునరుజ్జీవనం పోసుకుంటున్నాయి.

– చరిత

# సైన్స్ - మానవత

ఈ భూగోళం మీద జీవం ఆవిర్భవించి దాదాపు రెండు కోట్ల సంవత్సరాలు అవుతోంది. ఈ సుదీర్ఘ కాలంలో ప్రాణికోటి నిదానంగా, నిలకడగా ఎన్నో పరిణామ దశలు దాటుకుంటూ వచ్చింది. ఈ పరిణామ క్రమంలో అత్యల్ప సూక్ష్మజీవులు మొదలుకొని భూచరాలైన చతుష్పాద జంతువులు, రెండుకాళ్ళ మనిషి దశవరకు మార్పు చెందడం అనేది ఒక వినూత్న శకాన్ని ఆవిష్కరించింది. దీనితో బాటు మానవుల భావ ప్రకటనకు అనువుగా భాష కూడా రూపొందడం మరో అద్భుత పరిణామం. ఇది మరెన్నో పరిణామాలకు నాంది పలికింది.

అనాది మానవునికి ప్రకృతి గురించి తెలిసింది అతి స్వల్పం. అతని మెదడు సరిగా వికసించకపోవడమే దానికి కారణం. అయితే, నిత్య జీవితంలో అతనికి ఎదురయ్యే ఎన్నో సంఘటనలు అర్థంకాని ప్రశ్నలుగా నిలిచాయి. కారు మబ్బు పట్టినపుడు వినపడే ఉరుములూ, కనపడే మెరుపులూ అతణ్ణి ఆశ్చర్యచకితుణ్ణి చేయడమే గాక అతనిలో భయభ్రాంతులు కలిగించాయి. మిట్టమధ్యాహ్నపు సూర్యకాంతిని చీకటిమయం చేసే సూర్యగ్రహణమూ, వెన్నెల వెలుగులో మసక చీకట్లను చిమ్మే చంద్రగ్రహణమూ అతనికి అయోమయంగా తోచాయి. అటువంటి భౌతిక సంఘటనలకు అతీత శక్తులే కారణమని అతను భావించాడు. అట్లాగే మనిషి పుట్టుకా, మరణమూ అతనికి అసలు అర్థం కాక ఎంతో గందరగోళాన్ని సృష్టించాయి. కాలగమనంలో క్రమేణా వీటి గురించి అతనికి ఉత్సుకత మొదలైంది. అతనికి అర్థం కాని వాటిని అతను పరిశీలించడం ప్రారంభించాడు. అటువంటి పరిశీలనతో మరిన్ని ప్రశ్నలు అతనికి ఎదురయ్యాయి. దానితో అతని ఆలోచనా వికసించింది. ఇటువంటి విశేషాలు అతనికి కొంచెం కొంచెం అవగతమవుతూ వచ్చాయి. ఆ విధంగా కాలక్రమేణా మనిషి తన కెదురయ్యే ప్రతి చిన్న విషయాన్ని ప్రశ్నిస్తూ తరచూ పరిశీలించడం అలవాటు చేసుకున్నాడు. ఇట్లాంటి ఆలోచనా రీతే విజ్ఞాన శాస్త్రానికీ, శాస్త్రీయ దృక్పథానికీ బాట వేసింది.




అయితే "సైన్స్" అనే పదాన్ని చాల కొద్దిమంది మాత్రమే సరైన రీతిలో అర్థం చేసుకుంటున్నారు. సైన్స్‌ను, టెక్నాలజీతో ముడివేసి రెండూ ఒకటేనని భావించకూడదు. ఉదాహరణకు విమానం తీసుకుందాం. అది కేవలం శాస్త్రం ఆధారంగా నిర్మించిన ఒక యంత్రం మాత్రమే! అట్లాగే ఇంజనీరు వేసిన ప్లానూ, దాని ఆధారంగా కట్టిన భవనమూ ఒకటి కావు. అదీ సైన్స్‌కీ, టెక్నాలజీకి వున్న తేడా!

టి.ఎ. థాంసన్ 'ఇంట్రడక్షన్ టు సైన్స్' అనే పుస్తకంలో సైన్స్ ఉద్దేశాన్ని ఇట్లా వివరిస్తారు. వీలైనంత ఖచ్చితంగా, సులువుగా, సంపూర్తిగా, మరలా మరలా పరీక్షించేందుకు వీలుగా వ్యక్తిగతం కానటువంటి విషయాలను వివరించడమే సైన్స్ ఉద్దేశం. ఒక భౌతిక సంఘటనను పరిశీలించిన శాస్త్రవేత్త దానిలోని సారూప్యతనూ, నిర్దిష్టతనూ గమనించి కొన్ని సర్వసాధారణ నియమాలను పేర్కొంటాడు. వాటి నుంచి ఫలితాలను రాబట్టి సూత్రీకరిస్తాడు. అంటే భౌతిక సంఘటనను గమనించి, హేతుబద్ధంగా సత్యాన్ని నిర్ధారించడంలో శాస్త్రం రూపుదిద్దుకొంటుంది. ప్రయోగానికీ, పరీక్షకూ నిలబడే గుణం అనేవి సైన్స్‌ని సంపూర్తి చేస్తాయి. సైన్స్ దేన్నయినా అంగీకరించేముందు దాన్ని శల్యపరీక్ష చేస్తుంది. ఆధారం, కారణం లేకుండా సైన్స్ దేన్నీ ఒప్పుకోదు. అత్యంత పురాతన పుస్తకంలోని మాట అని గానీ, ఒక గొప్ప వ్యక్తి అభిప్రాయమని గానీ శాస్త్రం అంగీకరించదు. ప్రతిదాన్నీ ప్రశ్నిస్తుంది, పరిశోధిస్తుంది. ఆ రకంగా సైన్స్ అభివృద్ధి చెందుతుంది. పరిశోధించే వ్యక్తి రాగద్వేషాల మీద సైన్స్ ఎంతమాత్రమూ ఆధారపడదు. అంటే సైన్స్ వ్యక్తిగతం కాదు. అది సార్వత్రికమైంది. అయితే సైన్స్‌లో అన్ని నిర్ధారణలూ సర్వకాలికమైనవి కావు. మరింత విషయ పరిజ్ఞానంతో, కొంగ్రొత్త ప్రాయోగిక అనుభవంలో సైన్స్ ఎప్పటికైనా మారవచ్చు. అభివృద్ధి చెందవచ్చు. ఈ పరిణామ పద్ధతినే శాస్త్రీయంగా సత్యశోధన జరపడం (శాస్త్రీయ దృక్పథం లేదా సైంటిఫిక్ టెంపర్మెంట్) అని అనవచ్చు. ఈ శాస్త్రీయ దృక్పథం పూర్తిగా సార్వత్రికమైంది.

అడుగడుగునా మత మౌఢ్యంతోనూ, పిడివాదంతోనూ పోరాడి, పోరాడి సైన్స్ ప్రస్తుత స్థానాన్ని అధిష్ఠించింది. దాని ప్రగతికీ, ప్రాచుర్యానికీ అడ్డుపడుతున్న ప్రతిదానితోనూ సమరం సాగిస్తోంది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మనం గణనీయ ప్రగతిని సాధించినా, దానికి తగ్గ శాస్త్రీయ దృక్పథాన్నీ, స్ఫూర్తినీ పెంపొందించ లేకపోయాం. మనిషి చంద్రుని మీదకు వెళ్ళి దిగ్విజయంగా తిరిగి వచ్చినా మన ఆలోచనాస్థాయీ, దృక్పథమూ ఇంకా అధ్వాన్నస్థితిలోనే వున్నాయి.

ఉదాహరణకు సూర్యగ్రహణానికి రెండు సిద్ధాంతాలు వున్నాయి. ఒకటి టీచర్ క్లాస్‌రూంలో బోధించడానికీ, మరొకటి తను ఇంట్లో పాటించడానికి. ఇంట్లో పాటించే విషయంలో అతని దృష్టిలో సూర్యచంద్రులు ఇంకా రాహు కేతువుల నుండి బయటపడలేదు. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని జీవశాస్త్ర ఆచార్యుడు చక్కగా బోధిస్తాడు. అయితే అతను మాత్రం తనకుతాను అశాస్త్రీయ సిద్ధాంతాన్ని గుడ్డిగా నమ్ముతాడు. అదే విధంగా ఒక ఫిజిక్స్ అధ్యాపకుడు పదార్థాన్ని సృష్టించడం కానీ, నశింపచేయటం కానీ సాధ్యపడదనే "నిత్యత్వనియమాన్ని" (లా ఆఫ్ కన్సర్వేషన్) క్లాసులో అతి చక్కగా వివరిస్తాడు. కానీ తను మాత్రం గాలిలోంచి గడియారం తీయడం సాధ్యమంటాడు. అట్లాగే ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు పూర్తిగా అసంబద్ధిత జ్యోతిష్యాన్ని నమ్మినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు. ఇటువంటి వారికి సైన్స్ పొట్ట కూటికి సాధనమవుతుందే కానీ వారి జీవిత మార్గం కాదు. అటువంటి వారు పరిశోధనలో, బోధనలో అత్యంత హేతుబద్ధంగా వున్నా, నిజ జీవితంలో మాత్రం ఎంతో హేతురహితంగా ప్రవర్తిస్తారు. పాపం అప్పుడు వారి ఆలోచనా, యింగితమూ అటకెక్కి సెలవు తీసుకుంటాయోమో!



సైన్స్ ఆటంబాంబు తయారు చేయడానికి తోడ్పడుతుంది. కానీ దానితో ఉత్పన్నమయ్యే శక్తిని సమాజానికి సద్వినియోగపడే విధంగా వాడుకోమనేటటువంటి నైతిక ఆదర్శాలను మాత్రం బోధించదు. అలాగే ఆటంబాంబు ప్రయోగించే మనిషి ఆలోచనను ప్రభావితం చెయ్యలేదు. కనుక మానవ సంపూర్ణాభివృద్ధి, సామాజిక సంక్షేమం అనేవి సైన్స్ కు పరమాదర్శాలు కావాలి.

నేడు ఎన్నో మతాలున్నాయి. వాటిని వివిధ కాలాల్లో, వివిధ దేశాల్లో స్థాపించారు. వాటి స్థాపనకు మూలకారణాలు ఏవైనా, ప్రస్తుత కాలంలో మతాలు మాత్రం మానవజాతిని చీల్చి చెండాడి, మానవుల ఐక్యతను మంటగలుపుతున్నాయి. వారి ప్రగతిని నాశనం చేస్తున్నాయి. ఒక మతం మరొక మతంపై కత్తిని దూసింది. నిజానికి ఒక మతానికి మరో మతాన్ని మించిన శత్రువు అంటూ ఏదీ లేదు. అది రెండు మూఢ సమూహాల మధ్య జరిగే యుద్ధం తప్ప మరొకటి కాదు. స్థూలంగా అన్ని మతాల మౌలిక సూత్రాలు ఒక్కటే ! వాటి ప్రకారం "దేవుడు" మాత్రం స్థిరంగా నెలకొని వున్నాడు. ప్రతి మతం అత్యద్భుతాలకూ, అసంగతాలకూ నిలయం. ఇవన్నీ ప్రకృతి సూత్రాలకు విరుద్ధం, వాస్తవానికి ఎంతో దూరం. ప్రతి మతానికి ఒక పవిత్ర గ్రంథముంటుంది. అయితే, ఏ మతగ్రంథంలోనూ ఈ భౌతిక ప్రపంచ ప్రవృత్తిని కానీ, దాని పోకడలను గానీ వివరించలేదు. ఆ పని కేవలం శాస్త్రపరిశోధనల ఫలితంగానే సాధ్యపడింది. ఒక వేళ, అట్లా ప్రయత్నించే మతం ఏదైనా వుంటే అది మోసానికి, వంచనకీ గురవుతూ వుంది.

మూఢనమ్మకమే ప్రతి మతానికీ పునాది. "నమ్మితే నమ్మూ.... లేకపోతే వదిలెయ్"– ఇదే ప్రతి మతం యొక్క మౌలిక దృక్పథం. మతం ఆలోచనను అసహ్యించు కుంటుంది. హేతువును వ్యతిరేకిస్తుంది. పరిశోధనను విసర్జిస్తుంది. ఈ విధంగా మానవ స్వేచ్ఛావలోకనాన్ని బంధించేదిగా మతం తయారయ్యింది. మూఢత్వాన్ని బలవంతంగా సంఘం నెత్తిన రుద్దడమే మతోన్మాదుల ముఖ్యమైన పనిగా అయ్యింది. స్వర్గం, నరకం అనే భావనలు కూడా మతమే కల్పించినవే.

మనిషి శిరస్సుపై మతం పైశాచిక నృత్యం చేసిన రోజులున్నాయి. అప్పుడు బూటకం, మోసం, వంచనా అనేవి అందలం ఎక్కితేటీ నిజాయితీ, స్వేచ్ఛా, ఆలోచనా అనేవి సంకెళ్ళ పాలయ్యాయి. మధ్యయుగకాలంలో ఆలోచించిన పాపానికి చర్చి జరిపిన దురాగతాలు తలచుకోవడమే ఎంతో విషాదకరం ! ప్రశ్నించడం నేర్పని ఆ చీకటి రోజుల్లో కేవలం ఆలోచించిన నేరానికి గెలీలియో, బ్రూనో వంటి వారిని బాధించి, వేధించి, వధించారు. అభ్యుదయానికి పాటుపడిన ప్రతి ఉద్యమాన్నీ మతాలు అడ్డుకున్నాయి.

మతానికీ, సైన్స్‌కూ పోరు సాగుతూనే వుంది. అవి రెండు జతపడటం సాధ్యం కాదు. గుడ్డి నమ్మకం, ఆలోచనా లేమి, హేతు రాహిత్యం అనేవి మతానికి మూలమైతే– హేతువాదం, అన్వేషణ, ప్రయోగం అనేవి సైన్స్ కు ఆధారం. మూఢత్వంతో సైన్స్ కాపురం చేయలేదు. మానవ వికాసానికీ, సంక్షేమానికీ ఎంతో పాటు పడుతున్నట్లు కనిపించినా మతం సైన్స్ కు సరైనజోడీ కానేకాదు.

అయినా, ఈ 'దేవుడు' అంటే ఏమిటి? దేవుడి గురించి వున్న భావనలలో ఏకాభిప్రాయం లేదు. దేవుడి గురించి ఒక్కోమతం ఒక్కోరకంగా నిర్వచిస్తుంది. కొన్ని మతాల ప్రకారం దేవుడు సాకారుడైతే, మరి కొన్నిటి ప్రకారం నిరాకారుడు. నిజానికి దేన్నైతే దైవశక్తిగా నిన్న భావించామో దాన్నే నేడు ప్రకృతి శక్తిగా లెక్కిస్తున్నాం. ఎక్కడయితే భౌతికశాస్త్రజ్ఞుడు విచారించి విషయాన్ని కనుక్కుంటాడో అక్కడ నుంచి పూజారి పలాయనం చిత్తగిస్తాడు. మనకు అర్థం కానిదీ, తెలియనిదీ 'దేవుని' గా చలామణీ అవుతుంది. నిక్కచ్చిగా చెప్పాలంటే అసలు అజ్ఞానం అనేది దేవుడికి సమానం అవుతుంది. సైన్స్ విస్తరించి, అభివృద్ధి చెందటంలో రోజురోజుకూ దేవుడి స్థానమూ, ప్రభావమూ కుంచించుకు పోతున్నాయి. సైన్స్ చేతిలో అసంగతమతం చావు దెబ్బలు తిన్నది, తింటోంది. కొన్ని సమయాల్లో సత్యమే దేవుడని పేర్కొన్నారు. ఇదే నిజమైన పక్షంలో కర్పూర నివాళులూ, ధూప దీపాలతో నిండిన దేవాలయం కన్నా సత్యశోధనలకు సతతం పాటుపడే ప్రయోగశాలలే ఎంతో అవసరం మనిషిని దేవుడు సృష్టించాడనేకన్నా,తత్వవేత్త వోల్టేరు చెప్పినట్లు ఈ మానవుడే 'దేవుడు' అన్న భావనను కల్పించాడనేది మరింత నిజమనిపిస్తుంది. సైన్స్ ప్రకారం ఏదీ కొత్తగా పుట్టుకురాదు. కానీ ఉన్న ప్రతీదీ మరో విధంగా

పరిణామం చెందుతుంది.

సైన్స్ దేవుడి గురించి ఏమీ పట్టించుకోదు. భౌతిక సంఘటనలు అర్థం చేసుకోవడంలో 'దేవుడ'నే భావన ఎంత మాత్రమూ సహకరించదు. అలాగే మానవతావాదం కూడా దేవుణ్ణి పట్టించుకోదు. ఒకవేళ దేవుడున్నా మనుషుల విషయాల్లో అతడికేమీ పాత్రలేదు. హేతువాదమే ప్రధాన మార్గంగా మానవ సమస్యలను పరిష్కరించటమే మానవతావాదం. మనిషి పెరుగుదలా, సాఫల్యమూ, సృజనాత్మకతా అనేవి మానవతావాదానికి ప్రధానం. ఈ మానవతావాదం ప్రకారం– మనిషి దైవ సాయం లేకుండా తన కాళ్ళ మీద తాను నిలబడి, తన కర్తవ్యం తాను చెయ్యాలి. తన విధికి తానే విధాత! తన భవిష్యత్‌కు తానే నిర్మాత!

ఇంకా ప్రార్థనల ద్వారా, పూజల ద్వారా విన్నపాలు చేసుకోవడం కూడా అర్థ రహితం. మనిషి ఆలోచన మీదా, అతడి అమోఘశక్తి సామర్థ్యాల మీదా నమ్మకం కలిగివుంటే చాలు. ఈ స్వర్గ–నరక భావనలూ, కర్మ సిద్ధాంతాలు, వర్ణ వ్యవస్థలూ, పునర్జన్మ వాదమూ, మోక్ష సాధన వంటివి సామాజిక అన్యాయానికీ, ఆర్థిక మోసాలకూ తోడ్పడతాయి. సామాజిక న్యాయానికై పోరాడేవారి మనో నిగ్రహాన్ని దెబ్బతీస్తుంది. కాబట్టి నమ్మకం చాటున, భయం నీడన కాకుండా హేతువాదపు వెలుగుల్లో ప్రయోగాల ఊతతో మానవతావాదం నిలబడుతుంది. ప్రకృతికీ, మానవ జీవితానికీ సైన్స్,



టెక్నాలజీలను అనువర్తించి పరిసరాల్ని అదుపు చేయవచ్చు. పేదరికాన్ని పారద్రోలవచ్చు. రోగాలను తగ్గించవచ్చు. మానవ ఆయుర్దాయాన్ని పెంచవచ్చు. విజ్ఞానవంతుని చేయవచ్చు. మనిషి పరిణామాన్నే మార్చవచ్చు! ఎన్నో వినూత్న శక్తులకు తలుపులు తెరచి మనిషికి విస్తృతమైన, అర్థవంతమైన జీవితాన్ని కల్పించవచ్చునని మానవతావాదం ఆశిస్తోంది.

సంప్రదాయక నీతిసూత్రాలూ, పద్ధతులూ (పురాతనమైనవైనా, ఆధునిక మైనవైనా) అవి మనిషి అవసరాలకు తగినంతగా సాయపడలేదు. మత సిద్ధాంతాల ప్రకారం నైతికత అనేది సాపేక్షికమైంది. నిన్న నీతికానిది నేడు నీతికావచ్చు. ఈ నీతిశాస్త్రం సాంఘికమైనది, స్వతంత్రమైనదీ, కాలంపై ఆధారపడనిదీ. దీనికి మత సంబంధమైన ఉత్తర్వు ఎంతమాత్రం అవసరం లేదు. మనం అబద్ధం, మోసం, దొంగతనం వంటి పనులకు పాల్పడకపోవటానికి బుద్ధుడో, కృష్ణుడో, క్రీస్తో, అల్లానో కారణం కాదు. అటువంటి పనులు తప్పు అనీ, అవి ఎవరికీ ఏ రకంగానూ తోడ్పడవనీ మనకు అనుభవ పూర్వకంగా తెలియడమే కారణం. నీతిసూత్రాలు, శీలగుణాలు అనేవాటికి దైవికమైన ఉత్తర్వు ఏదీ అవసరం లేదు. కాబట్టి మన ప్రవర్తనకు, మతానికీ సంబంధం లేదు. అందువల్ల మతాన్ని దూరంగా వుంచాల్సిన అవసరం ఎంతో వుంది. జాతి, దేశం, ప్రాంతం, రంగు, లింగం, పుట్టుక వంటి వాటి ఆధారంగా కాకుండా మనిషి శక్తి సామర్థ్యాలూ, మేథా, సహృదయతలను బట్టి మనిషి విలువను మానవతావాదం నిర్ణయిస్తుంది. మనిషి హుందాతనాన్ని కాపాడుతుంది.

ఈ రకంగా శాస్త్రీయ దృక్పథంలో, మానవతా వాదాలలో చాలా సామాన్య అంశాలున్నాయి. రెండూ పరిణామ బద్ధమైనవీ, సార్వత్రికమైనవీ, ప్రాయోగిక బద్ధమైనవీను. వాటికి హేతుబద్ధమైన ఆలోచనే పునాది. రెండింటిలో ఏదీ పిడివాదం కాదు. నిజాన్ని, నిజాయితీని గౌరవిస్తాయి. ఈ రెండూ నైసర్గికమైనవే కానీ దైవికమైనవి కావు. మనిషిని వ్యక్తిగా పెంపొందించడానికి ఈ రెండూ తోడ్పడతాయి. సామాజిక అన్యాయాలూ, అమానుషత్వాలూ, మోసాలు, ఆర్థిక అసమానతలూ, ప్రగతి నిరోధక వాదాలూ మొదలైన వాటిని రూపుమాపడానికి పాటుపడతాయి. కాబట్టి ఈ శాస్త్రీయ దృక్పథం, మానవతావాదాలు విద్యాప్రణాళికలో సమ్మిళితం అయితే, అప్పుడు సామాజిక ప్రగతి సాధ్యమవుతుంది.

సంప్రదాయాలూ, ఆచారాలు పేరుకున్న ఈ సమాజాన్ని మార్చడానికి సంప్రదాయిక సూత్రాలతో ఏర్పడిన విద్యా ప్రణాళిక మనకు సత్ఫలితాలనివ్వదు. పిడివాదం విషయంలో విశ్వవిద్యాలయాలు దేవాలయాలకన్నా తక్కువేం తినలేదు. ఈ విశ్వవిద్యాలయాలు గులకరాళ్ళకు మెరుగు పెట్టి, వజ్రాలను బొగ్గులుగా చేస్తాయి. ఒక్కోసారి గులకరాళ్ళకు మెరుగుపెట్టడం కూడా అనుమానాస్పదమే! నేటి మన విద్యా వ్యవస్థ అక్షరాస్య మూఢులనూ, చదువు వచ్చిన మతోన్మాదులనూ తయారు చేస్తున్నది. వీళ్ళు చాలా ప్రమాదకరం. చాలా మంది విద్యావేత్తలకి విద్య గమ్యం ఏమిటో తెలవదు. సామాజిక, ఆర్థిక సంస్కరణలకు విద్యను ప్రధాన ఆయుధంగా వాడుకోవాలి. విశ్వవిద్యాలయాల గురించి నెహ్రూ యిలా అంటారు.

"మానవతకు, హేతుబద్ధతకు, ఊహల సాహసాలకు విశ్వవిద్యాలయాలు ప్రతీకలు. అవి మానవ జాతి ఉత్కృష్ట లక్ష్యసాధనకై ప్రగతిమార్గంలో పయనించాలి. అప్పుడే దేశమూ, ప్రజలూ సవ్యంగా వుంటారు. సత్యావిష్కరణా, అన్వేషణా విశ్వవిద్యాలయ విధుల్లో ప్రధానమైనవి. పరీక్షకు, పరిశోధనకు నిలవనంత పవిత్రమైనవి ఏవీ లేవు. విశ్వవిద్యాలయాలు వాటి విధులను సక్రమంగా నిర్వర్తించాలంటే మన విద్యా ప్రణాళికలో సైన్స్, మానవతావాదాలు పడుగుపేకలు కావాలి!"

*(రచనా కాలం: 1976 కు ముందు,*
*అనువాద కాలం: 1986)*

ఆంగ్ల మూలం : డా. హెచ్. నరసింహయ్య
తెలుగు స్వేచ్ఛానువాదం : **డా. నాగసూరి వేణుగోపాల్**
m : 9440732392
e : venunagasuri@gmail.com




రకరకాల కారణాలతో తెలంగాణ ప్రముఖుల చరిత్రలు అంతగా వెలుగులోకి రాకుండా పోయాయి. ఆయా ప్రముఖులపై ప్రజలకు ఒక అవగాహన కల్పించేలా వివిధ వ్యాసాల సంకలనంతో మనిషి పేరిట తెలంగాణ రిసోర్స్ సెంటర్ కొన్ని పుస్తకాలను ప్రచురించింది.




పై పుస్తకాలు లభించు చిరునామా :

టీఆర్‌సి 3-6-712/2, స్ట్రీట్ నెం.12, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029

ఫోన్ : 9030 6262 88. Email: trchyd@gmail.com

## ప్రకృతే నియంత్రిస్తుంది! ప్రకృతే శాసిస్తుంది!!–6

# శాస్త్రీయ దృక్పథం – పద్ధతి!

## (Scientific Temper - Method)

ఇంతవరకు ప్రకృతి సూత్రాలలో జీవశాస్త్ర సంబంధమైన చివరి నాలుగు (15–18) సూత్రాలను చూసాం. జీవం పుట్టుకకు, నిర్జీవ పదార్థాలకు గల సంబంధాన్ని చూసాం. సూత్రప్రాయంగా సౌరకుటుంబం యొక్క ఆవిర్భావం, భూమి పుట్టుక గూర్చి కూడా తెలుసుకున్నాం. కరోనా నేపథ్యంలో వైరసుల చరిత్రను చూసాం. ఇదే కోవలో భౌతిక, రసాయన సంబంధమైన మొదటి 14 ప్రకృతి సూత్రాలను తెలుసుకునే ముందు, ఈ ప్రకృతి సూత్రాల సూత్రీకరణ ఎలా నిర్ధారిస్తారు, ఎలా రూపొందిస్తారు, అసలు ఈ సూత్రాలలోని శాస్త్రీయత ఎంత? వీటిని ఎలా నమ్మేది తదితర అంశాలను కూడా ఆకలింపు చేసుకోవాలి.



ముందుగా మానవ చరిత్రను, అభివృద్ధిని ఎలా విశ్లేషిస్తారో చూడాలి. భావవాదులు ఇతిహాసాల నేపథ్యంలో, మత గ్రంథాల ఆధారంతో భేరీజు వస్తే, చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలు, విజ్ఞాన శాస్త్రజ్ఞులు వివిధ దశలలో మానవ వికాసం, ఎదిగిన విధానం, మార్పులు, ఆయా కాలాలలో జరిగిన ఆవిష్కరణలను (నిప్పును గుర్తించడం నుంచి మొదలుకొని, రాతి, లోహపు పనిముట్లు, మొదటి సరళ యంత్రమైన చక్రం మొ॥), వివిధ ప్రాంతాల్లో గుహలలో, తవ్వకాల్లో లభించిన శిలజాల ఆధారంగా వాటి కాలాన్ని లెక్కించి (4వ కథనంలో చూసాం), చర్చించి, తగు ఉదాహరణలతో నిర్ధారిస్తారు. మంచుయుగం, రాతియుగం, లోహయుగమని, ఇప్పుడైతే ఆధునికయుగమని, వీటి మధ్యన అందయుగమని పేర్కొనడం, ఇక కచ్చితమైన కాలానికైతే క్రీస్తుకు పూర్వం, తర్వాత అంటూ మానవ విజ్ఞాన వికాసంతో భేరీజు వేయడం జరుగుతుంది. ఇవన్నీ ఒక క్రమానుగుణంగా జరిగినట్లు గుర్తించడం జరిగింది. టూకీగా చెప్పాలంటే, దాదాపు 1950 దాకా గల యావత్ భూమండలంపై ఉన్న సహజ, స్వతంత్ర పదార్థాల కన్నా (అంటే మానవ ప్రయత్నం లేకుండా ఏర్పడిన పదార్థాలు), గత 70 సం॥లలో మానవుడు లక్షలాది కొత్త పదా ర్థాలను ఆవిష్కరించాడు. ఈ సంపదంతా శూన్యం నుంచి తయారు చేసింది కాదు. భూమిపైన, లోపల, సముద్రంలో దొరికే సహజ, ముడి పదార్థాల వినియోగంతో చేసినవి మాత్రమే! ఇదంతా భగవంతుడి సృష్టి అని భావించేవారు వేలాది రకాల పదార్థాలు, వస్తువులు, యంత్రాలు, వాహనాలు, వినియోగ వస్తువులు, వివిధరకాల ప్రయాణ, ప్రసార సాధనాలు, భారీ పరిశ్రమలు, అధునాతన కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, వినోద సాధనాలు, ఒకటేమిటి ఆధునిక మానవుడు ఉపయోగించుతున్న సర్వసంపదలు ఎలా అందుబాటులోకి వచ్చాయో చెప్పలేరు. వారు చెప్పే జాతకాలు, గ్రహచారాలు అబద్దాల వాస్తు, కర్మకాండలు, పాపపుణ్యాలు, స్వర్గనరకాలు కంప్యూటర్ జనితాలుగా మారిపోయాయి. పైగా ఇలా సృష్టించబడుతున్న సమస్త వస్తుసంపద వేదాల్లో, ఇతిహాసాల్లో వున్నట్లు సమాజాన్ని బురిడీ కొట్టిస్తూ వుంటారు. మన ఇండియన్ సైన్సు కాంగ్రెస్ సమావేశాలే దీనికి చక్కని ఉదాహరణ.

**నిర్ధారణ (Establish) :**

ఉదాహరణకు రెండు వేర్వేరు ద్రవ్యరాశులున్న రాళ్ళను లేదా రెండు రకాల వస్తువుల్ని పైకి విసిరితే, ఏది ముందు కింద పడుతుందన్న ప్రశ్నకు ప్రఖ్యాత ఉపాధ్యాయుడు, శాస్త్రజ్ఞుడు **అరిస్టాటిల్** (క్రీ.పూ. 4వ శతాబ్దం) ముందు బరువైనదే కింద పడుతుందని చెప్పాడు. అయితే, ఇదో ఊహ మాత్రమే! ప్రయోగం జరగలేదు. కాని 2000 సం॥ తర్వాత అనగా 16వ శతాబ్దంలో **గెలీలియో** రెండు వస్తువులు ఒకేసారి భూమిని తాకుతాయని ప్రయోగ పూర్వకంగా చూపాడు. దీనికి కారణం భూమికి గల ఆకర్షణ శక్తిని, **న్యూటన్** చెప్పేదాకా, అలాగే భూమికి ఇతర గ్రహాలకు ఇలాంటి శక్తి ఉంటుందని తెలియదు. కాబట్టి సైన్సు ఎప్పుడు పిడివాదంతో కాకుండా, కొత్త ఆలోచనలతో, ఆవిష్కరణలతో, ఆధారాలతో ముందుకు సాగుతూనే వుంటుంది. అందుకే ఇంత అభివృద్ధి, ప్రగతి జరుగుతున్నది. ఈ నిర్ధారణలు ఎలా జరుగుతాయి?

**శాస్త్రీయ దృక్పథం (Scientific Temper) :**

ఇలా వేలాది సంవత్సరాలుగా పోగుపడిన విజ్ఞాన సంపదకు ఏ ఒక్క వ్యక్తో, శక్తో, శాస్త్రజ్ఞుడో ప్రదాతకాదు. నిప్పును గుర్తించి




దాని ప్రయోజనాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకున్న ఆదిమానవుడితో మొదలైన శాస్త్రీయ విధానం, పరిజ్ఞానం నిరంతరం కొనసాగుతూనే వుంది. కాబట్టి ఈ పరిజ్ఞానానికి సమస్త మానవజాతి కర్తలే అవుతారు. ఇదంతా మానవుల అవసరానికి అనుగుణంగా లేదా తనకు తాను రక్షించుకోవడానికై నిరంతరం ప్రకృతితో పోరాడి సాధించు కున్నదే! ఈ విధంగా పోగుపడిన జ్ఞానాన్ని కాలానుగుణంగా అనేక భాగాలుగా, శాఖలుగా విభజించడం జరిగింది. ఇందులో అతి ముఖ్యమైన భౌతిక, రసాయన, జీవ, భూగర్భ, ఖగోళ శాస్త్రాలు. తర్వాత వీటిలో అనేక ఉపశాఖలు ఏర్పడ్డాయి. జీవశాస్త్రంలో సూక్ష్మ జీవశాస్త్రం అలా ఏర్పడిందే! విజ్ఞానశాస్త్రం ఎన్ని శాఖలుగా వున్నా, అవి ఒకదానితో ఒకటి అనుబంధాన్ని కలిగి వుంటాయి. ఒక శాస్త్రం మరో శాస్త్రపు విజ్ఞానాన్ని వినియోగించుకొని గౌరవించుకుంటాయి. అలాగే శాస్త్రజ్ఞుల మధ్యన మానవీయ సంబంధాలుంటాయి. అందుకే సైన్సు అజరామరంగా విరాజిల్లుతున్నది. అదే భావవాదుల్లో, మతవాదుల్లో ఎన్ని వైరుధ్యాలో! ఒకరి దేవుడు మరొకరికి నచ్చడు. ఒకరి మతం మరొకరికి నచ్చకపోగా, ఒకే మతంలో అనేక వైరుధ్యాలుంటాయి. పైగా ఒకే పేరుతోగల దేవుడు, కులాల వారిగా, వర్గాల వారిగా, స్థలాల వారిగా ఆధిపత్య ధోరణిని కల్గివుంటాడు. అందుకే స్థానిక హన్మాండ్ల కన్నా, కొండగట్టు ఆంజనేయుడు గొప్ప! చిలుకూరి బాలాజీ, లార్డ్ఆఫ్ సెవెన్ హిల్స్ ఇచ్చే వరాల్లో తేడాలుంటాయట! ఇక వాస్తు శాస్త్రం గూర్చి, జ్యోతిష్యశాస్త్రం గూర్చి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. ఒక వాస్తు పండితుడికి, మరో పండితుడి వాస్తు తప్పుగా తోస్తుంది. అలాగే ఏ ఒక్క జ్యోతిష్యుడు మరో జ్యోతిష్యుడితో ఏకీభవించడు. ఇక గణపతి ప్రతిష్టాపనల్ని చూస్తూనే వున్నాం! అందుకే గణపతులలో గణపతులు వేరయా..!!

కాని, విజ్ఞానశాస్త్రం అలా కాదు. అర్కిటిక్ ఎస్కిమోలు, కుక్కలు, అంటార్కిటికా పెంగ్విన్‌లు, హిమాలయన్ ఎలుగుబంటి, నైలునది చేప, పసిఫిక్ మహాసముద్ర తిమింగలం ఆక్సిజన్‌ను మాత్రమే శ్వాసిస్తాయని చెబుతుంది. అంతేగాని, ఆక్సిజన్‌తో, కార్బన్ డయాక్సైడ్‌తో శ్వాసిస్తాయనే పరస్పర విరుద్ద సూత్రీకరణ లుండవు. ఇదే ప్రకృతి సత్యం! ఈ తాత్విక అవగాహననే **శాస్త్రీయ దృక్పథం** అని అంటారు. ఈ అవగాహన యావత్ భూమండలం మీదనే కాదు, విశ్వంలో, చివరికి ఇతర గ్రహాలపై కూడా ఇదే తార్కిక భావనల్ని కల్గివుంటుంది.

## ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌పై ప్రముఖుల స్పందన:

- ఇండియన్‌సైన్స్ కాంగ్రెస్ ఓ సర్కస్ లాంటిది. సైన్సు గూర్చి కాకుండా నాన్ సెన్స్ (nonsense) మాట్లాడుతుంది.
- సైన్సును వ్యతిరేకిస్తూ మొరిగే కుక్కలన్నీ చాందస, అజ్ఞాన, మూర్ఖత్వాలకు ప్రతినిధులు.

*– నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్*

- మారుమూల ప్రాంతాల్లో ఎందరో రామానుజాలు, రామన్‌లున్నా వారిని గుర్తించే స్థితిలో దేశం లేదు.

*–భారతరత్న సిఎన్ఆర్ రావు*

- పరిశోధన దృష్టితో కాకుండా, ప్రఖ్యాత సంస్థల్లో సీట్లు సంపాదించడానికే ఉన్నత విద్యలో సైన్సు ఓ సబ్జెక్టుగా మారింది.

*–సిఎస్ఐఆర్ మాజీ డైరక్టర్ సమీర్ బ్రహ్మచారి*

- సైన్సు అధోగతికి విద్యారంగమే ఓ ప్రతిబింబం.

*– టైమ్స్ ఆఫ్ ఇండియా –12/01/16*
*(2016లో జరిగిన సైన్స్ కాంగ్రెస్ సందర్భంగా)*

**శాస్త్రీయ పద్ధతి (Method of Science) :**

విజ్ఞానశాస్త్రం కేవలం పనిముట్లను, సరళ, భారీ యంత్రాలను, సందపలను, సౌకర్యాల్ని మాత్రమే అందించదు, తయారు చేయదు. వీనన్నింటితో పాటుగా ఓ శాస్త్రీయ ఆలోచనను, తాత్విక చింతనను కల్గిస్తుంది. ఈ తాత్విక చింతనే సత్యాన్వేషనకు దోహదపడుతుంది. ఈ విధమైన అన్వేషన, తార్కిక దృష్టినే **శాస్త్రీయ పద్ధతి** అని అంటారు.

**శాస్త్రీయ పద్ధతిలో ప్రధానంగా 4 మెట్లు (Steps) వుంటాయి:**

1. పరిశీలన (Observation)
2. ప్రశ్నించడం (Reasoning)
3. పరికల్పన (ఊహ) (Hypothesis)
4. ప్రయోగం (Experiment)


నేటి ప్రగతికి ఆదిమానవుడి నిశిత పరిశీలననే హేతుబద్ధ కారణం. నిరంతరం జరిగే ప్రకృతి మార్పులు, మళ్ళీ, మళ్ళీ సంభవించే సంఘటనలు, పగలు, రాత్రి, చంద్రకళలు, గ్రహణాలు నిర్ణీత కాలాల్లో రావడం, వర్షాలు, ఎండలు, చలి – వీటికి అనుకూలంగా ప్రకృతి స్పందించడం, మొక్కలు, చెట్లు కాలానుగుణంగా పుష్పించడం, పండడం, తిరిగి మళ్ళీ మొలకెత్తడం, పక్షులు, జంతువులు, జలచరాలు వీటికి అనుగుణంగా ప్రతిస్పందించడం మానవుడి తొలి పరిశీలనా మెట్లు. ఈ చర్విత దృగ్విషయాలపై ఆదిమానవుడి మెదడులో ఎన్ని ప్రశ్నలు చెలరేగాయో! ఎన్ని ఊహాలో, కలలో! ఎన్ని నిర్ధారణలో!

ఇలా నిత్యం జరిగే ప్రకృతి, భౌగోళిక విషయాలపై ఓ నిర్దిష్టమైన నిర్ణయానికి రావడానికి ఎన్ని సంవత్సరాలు పట్టిందో! నాటి మానవ మేధస్సు ఎంత ఘర్షణ పడిందో నేటి మేధస్సుకు అందని సత్యమే!

**వంకాయ ఎంపిక :**

మన విస్తరిలో దర్పంగా వెలిగే వంకాయ (ముద్ద / వేపుడు తదితర)ను తినడానికి యోగ్యమని గుర్తించడానికి ఎన్ని సంవత్సరాలు పట్టాయో నిర్ధారించడం కష్టమే! అలా వంటల్లో నూనెలు, పోపులు, ఉప్పు, కారం తదితర ద్రవ్యాలు వాడడం మానవుడి నిశిత దృష్టికి నిదర్శనం! ఈ లెక్కన నాడు ఎంతమందికి నోబెల్ అర్హత వుండేదో!

ఇలా ఏ విషయాన్ని చూసినా ప్రతిదానికి ఓ పెద్ద చరిత్రనే వుంటుంది. ప్రకృతిలో లక్షలాది మొక్కలు, ఆకులున్నా, ప్రపంచ వ్యాపితంగా తినే ఆకుకూరలు, కాయగూరలు లెక్కించే సంఖ్యలోనే వుండడం గమనార్హం. మరి వీటి ఎంపికకు మన ముత్తాత, ముత్తమ్మ, వీరి మత్తాతలు ఎంతగా జ్ఞాన సంపదను పోగు చేసుకోవాల్సి వచ్చిందో!



ఇదంతా నిరంతర పరిశీలనతో, జనించిన ప్రశ్నలతో, పొందిన సమాధానాలతో, వీటి చుట్టూ ఏర్పడిన పరికల్పనల (ఊహల)తో, పదేపదే జనించే ఎందుకు? ఎలా? ఎక్కడ? ఎప్పుడు? ఏమిటి? లాంటి జిజ్ఞాస ఆలోచనలే కారణం! సమాధానం దొరికితే సరే! లేనిచో తిరిగి అన్వేషించడం, శోధించడం, పరీక్షించడం, కారణం తెలుసుకోవడం, పోల్చుకోవడం, తప్పుల్ని గుర్తించడం లాంటి చర్యలన్నీ జరగాల్సిందే! కాబట్టి ఈ ప్రయోగాలు ఏ ఒక్క వ్యక్తికో, లేక సమూహానికో పరిమితం కాకుండా యావత్ మానవ సమాజానికి ఓ సిద్ధాంతంగా, విధానంగా అందుబాటులోకి తేవడం జరిగేది. కావున, పైన ప్రస్తావించిన నాలుగు మెట్ల శాస్త్రీయ పద్ధతి, వీటికి అనుబంధంగా ఏర్పడే మరికొన్ని ఉపమెట్లు విధిగా ఓ సూత్రీకరణకు, సిద్ధాంతానికి దారి తీస్తాయి. ప్రయోగానికి నిలబడినంత కాలం ఈ సిద్ధాంతాలే అక్షరసత్యాలు (Facts)గా, శిఖరాగ్ర సూత్రాలు (Caraclinals)గా నిలబడతాయి.

**శాస్త్రజ్ఞానం - బదలాయింపు : (Transfer of Knowledge)**

అనుభవపూర్వకంగా, ప్రయోగ పూర్వకంగా ఏర్పడిన జ్ఞాన సంపద తరతరాలుగా బదలాయించబడుతూనే వుంటుంది. మొదట అనుభవజ్ఞులైన వ్యక్తులచే (Shaman), తర్వాత వ్యవస్థలు ఏర్పర్చుకున్న పఠనా కేంద్రాలు అంటే పాఠశాలలు ఈ పాత్రను పోషించాయి. ఈ కేంద్రాల్లో గడించిన జ్ఞాన సంపదను చర్చల ద్వారా ఇతరులకు పంచడం జరిగేది. తర్వాతి కాలంలో కాగితం ఉనికిలోకి రావడం (క్రీ.శ. 25-220 కాగా 8వ శతాబ్దంలో పేపరు తయారి), జ్ఞాన సంపద లిఖించబడడం, తర్వాత జర్మనికి చెందిన **గూటెనబర్గ్** (Johannes Gutemberg - 1450) అచ్చు యంత్రానికి రూప మివ్వడంతో జ్ఞాన బదలాయింపుకు మార్గం సుగమమైంది. ఇదేకాలంలో రాజ్యం. పాఠశాల అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఒకప్పుడు పఠన కేంద్రాలుగా, జ్ఞానాన్ని పంచే (Transfer) ప్రదేశంగా వెలుగొందిన ఈ కేంద్రాలు రాజ్యం గుప్పిట్లోకి పోయాయి. ప్రజలకు శాస్త్రపరిజ్ఞానం ఒంటబట్టితే పాలకులను ప్రశ్నించే పరిస్థితి ఎదురైతుందని భావించి మనువాద సంస్కృతి ప్రతిరూపాలైన అశాస్త్రీయ ఇతిహాసాలాన్ని, భారత్‌లో అయితే వేద సంస్కృతిని బలవంతంగా ఈ కేంద్రాల్లో బోధనాంశాలుగా మార్చి, బ్రాహ్మణ వర్గమే వీటి బోధనకు అర్హులుగా, రాచరిక, బ్రాహ్మణ కుటుంబాల పిల్లలే విద్యార్థులుగా వుండాలనే ముద్ర వేసుకున్నారు. వీటికి ప్రత్యామ్నాయంగా ఆదిమ సమాజాల్లో, గణాల్లో జరిగే ప్రకృతి పరమైన బోధనను అనర్హతగా ప్రకటించారు. ఎవరైనా అధిగమించి జ్ఞానాన్ని (విద్య) పొందితే, వారికి శిక్షలు వేసేవారు.


తర్వాత ఏర్పడిన ప్రజాస్వామ్య వ్యవస్థలు పాఠ్య ప్రణాళికలను రూపొందించి, వారి ఉనికికి భంగం కలగకుండా, దైవం పేరున, పూర్వజన్మ సుకృతం పేరున, కర్మ పేరున పాఠ్యాంశాల్ని రూపొందించి, శాస్త్ర పరిజ్ఞానానికి సమాంతరంగా, ఇంకా చెప్పాలంటే కొంత ఎక్కువ మోతాదులోనే ప్రవేశపెట్టారు. ఇప్పటికీ ఈ వ్యవస్థ కొనసాగడమేకాక, భ్రష్టు పట్టిన వ్యవస్థీకృత, రాజకీయ, ఆర్థిక లోపాలకు ఇతిహాసాల బోధనే పరిష్కారమనే తప్పుడు భావాల్ని ఉపాధ్యాయుల్లో పెంపొందించి, అదే ఉపాధ్యాయ శిక్షణగా అభివర్ణిస్తున్నారు.

అయినా అన్ని అడ్డంకుల్ని అధిగమిస్తూ విజ్ఞాన శాస్త్రం అన్ని దిశలకు విస్తరించింది. విస్తరిస్తూనే వుంది. ప్రపంచంలో ఏమూల, ఏ ఆవిష్కరణ జరిగినా ప్రపంచ భాషలన్నింటిలోకి క్షణాలో అనువదించబడుతున్న ఏకైక జ్ఞాన సంపద విజ్ఞానమే! ప్రపంచ వ్యాపిత పాఠశాలల్లో పాఠ్యాంశాలుగా మారుతున్నాయి. చివరికి సైన్సు వ్యతిరేక భావజాలం గలవారు కూడా సైన్సును శ్వాసగా చేసుకుని బతుకుతున్నారు. (సెల్‌ఫోన్, లాప్‌టాప్, ప్రసార, ప్రయాణ సాధనాలు, కళ్ళద్దాలు, బిపి, షుగర్ పరీక్షలు, ఆరోగ్య పరమైన చికిత్సలు, శస్త్ర చికిత్సలు మొ॥ వీరే అధికంగా వాడుకుంటారు).

వీరి దాష్టికాలకు రెండు ఉదాహరణలు.

**శాస్త్రీయ పద్ధతి (Method of Science) ప్రదర్శన మూసివేత:**

ఎన్‌సిఇఆర్‌టి (NCERT) ఆధ్వర్యంలో ఢిల్లీలోని బాల్‌భవన్‌లో నడిచే శాస్త్రీయ పద్ధతి ప్రదర్శన జనతా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురై మూసివేయబడగా, సిసిఎంబి (CCMB) డైరక్టర్‌గా పని చేసిన పిఎం భార్గవ ప్రోద్బలంతో నాటి ముఖ్యమంత్రి **చెన్నారెడ్డి** వాటిని కొనుగోలు చేసి 1980లో హైదరాబాద్‌లోని కేంద్రగ్రంథాలయ ఆవరణ (అఫ్జల్‌గంజ్)లో ఏర్పాటు చేయడం జరిగింది. నిజానికి ఈ కేంద్రాన్ని తిరిగి అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ ప్రారంభించాలి. కాని కుదరలేదు. ఇందిర హత్య తర్వాత వారం రోజులకు మీనన్ (నాటి ప్రణాళిక సంఘం సభ్యుడు, భౌతిక శాస్త్రవేత్త) జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కేంద్రం ప్రారంభించడంతో ఆదిలోనే వివాదాలకు



కేంద్రమైంది. చివరికి పాలక పక్షంలోని భావవాదులు (చెన్నారెడ్డితో సహా) తమ పలుకుబడితో మూసివేయించారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(A) ప్రకారం శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకునే హక్కు వుందని, భార్గవ ఈ కేంద్రానికి రూపల్పన చేస్తే, మతతత్వవాదులు దశాబ్ద కాలం కూడా నడవకుండా చూసారు. దీని ప్రతిరూపమే బిర్లా సైన్స్ సెంటర్. పోతే దీనికి ముందే నిర్మితమైన బిర్లా మందిర్‌కున్న ప్రాధాన్యత ఈ సైన్సు కేంద్రానికి లేకుండా చేయడంలో నిర్వాహకుల చతురత ఓ కొసమెరుపు. అందుకే యువత మందిరాన్ని చుట్టి, పక్కన్ను సైన్సు కేంద్రాన్ని నిర్లక్ష్యం చేయడం తెలిసిందే! పాలకులకు కావల్సింది కూడా ఇదే!

**శాస్త్రీయ పద్ధతి ప్రసారాలపై తెరదించిన ఆకాశవాణి.**

తిరిగి కాంగీ ప్రభుత్వం అధికారంలోకి రావడం, కొంతమంది ఔత్సాహికుల కోరిక మేరకు, కేంద్ర ప్రభుత్వ సైన్సు అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో అహమ్మదాబాద్‌లోని విక్రమ్ సారాబాయి కమ్యూనిటి సెంటర్ (ASCSC) సహకారంతో ఆకాశవాణి 1989లో పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికని ఓ చక్కని కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రతి ఆదివారం ఉ॥ 8.30 గం॥లకు, తిరిగి ప్రతి సోమవారం సా॥ 6.15 గం॥ ప్రసారమయ్యేలా 13 భాగాల్ని (Episode) రూపొందించిది. అలా జూన్ 25 నుంచి సెప్టెంబర్ 24 దాకా సాగిన ఈ ప్రసారాల్ని పాఠశాల విద్యార్థులు ఆసక్తితో వినేలా, కృత్యాలను. పఠనసామాగ్రిని, పోస్టర్లను రూపొందించి, కార్యక్రమానికి నమోదు చేసుకున్న పిల్లలందరికి పంపిణీ చేసింది. దేశంలోని 50 ఆకాశవాణి కేంద్రాల ద్వారా ప్రసారమైన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్ని హేతుబద్ధంగా ఆలోచించేలా చేసాయి. చివరికి ఈ కార్యక్రమాల్ని కూడా పాలకవర్గాలు కొనసాగించని వైనం.

**సైన్సు కాంగ్రెస్ – ఓ సర్కస్ :**

1914 నుంచి ప్రతీ ఏటా జనవరిలో జరిగే సైన్సు కాంగ్రెస్ ఎంతో అపసవ్య దిశలో జరుగుతున్నాయో గత 2015 నుంచి చూస్తున్నాం. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2015లో ముంబాయిలో జరిగిన 102వ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రారంభించిన మోడీ శివుడే మొదటి శస్త్రచికిత్స నిపుణుడని ప్రస్తావించగా, విమానాల తయారి వేదాల్లోనే వుందని సమర్పించిన ఓ పత్రం (Paper) పై పెద్ద దుమారం లేపింది. అలాగే 2019లో జలంధర్‌లో జరిగిన 106వ సైన్స్ కాంగ్రెస్‌లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ మాట్లాడుతూ, స్టెమ్‌సెల్స్, టెస్టుట్యూబ్ గర్భధారణ, గైడెడ్ మిసైల్స్ అన్నీ వేల సం॥ క్రితమే భారత్‌కు తెలుసని ప్రస్తావించాడు. ఈ అంశం కూడా దేశ వ్యాపితంగా పెద్ద చర్చకు దారితీసి నమ్మకాల్ని, మత భావాల్ని సైన్సుతో జోడించ వద్దని, ఇది సైన్సు పురోగతికి పెద్ద అడ్డంకని సెలవిచ్చారు.

**సైన్సు పరిశోధన, అభివృద్ధి పట్ల ప్రభుత్వ వైఖరి**

**ఆర్ & డి పై జీడీపీలో ఖర్చు 2011(%)**

| | |
|---|---|
| అమెరికా – 2.8% | చైనా – 1.9% |
| బ్రిటన్ – 1.8% | ఇటలీ – 1.3% |
| బ్రెజిల్ – 1.2% | రష్యా – 1.1% |
| ఇండియా – 0.88% | |

**పరిశోధన పత్రాలు 2013 (వేలల్లో)**

| | |
|---|---|
| అమెరికా – 4,50,000 | చైనా – 3,25,000 |
| బ్రిటన్ – 1,25,000 | ఇండియా – 90,000 |

**పేటెంట్స్ 2013 (మి. జనాభాకు)**

| | |
|---|---|
| ద.కొరియా – 4,451 | జపాన్ – 3,716 |
| జర్మనీ – 2,288 | అమెరికా – 910 |
| చైనా – 541 | రష్యా – 237 |
| బ్రెజిల్ – 34 | ఇండియా – 17 |

*(తర్వాతి సం॥ల సమాచారం అందుబాటులో లేదు.)*

అందుకే మన తరగతి గదులు దేవుళ్ల ఫొటోలతో అలంకరించ బడితే, ఆవరణలన్నీ సరస్వతీ విగ్రహాలచే ఆక్రమిస్తున్నాయి. ప్రభుత్వాలు కూడా ఉపాధ్యాయుల నియమకాన్ని పట్టించుకోవడం లేదు.

అయినా, సైన్సు భావవాద వర్గపోరును. పాలకవర్గాల వ్యతిరేకతను ఎదుర్కుంటూనే నిరంతరం మానవ వికాసానికి అవిరాళంగా కృషి చేస్తూనే ఉంది.

**నోట్ : సర్ సివి రామన్, సర్ జగదీస్ చంద్రబోసుల పరిశోధనల్ని ఈ సందర్భంగా తెలుసుకోవాలి.**

***(వచ్చే సంచికలో త్యాగధనుల దారిలో విజ్ఞానశాస్త్ర విజయాల్ని చూద్దాం!)***

– డా॥ లచ్చయ్య గాండ్ల
m : 9440116162
e : drglachaiah@gmail.com



# శబ్ద కాలుష్యం-సమస్యలు- చట్టం

**పరిచయం :**

ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగా ప్రకృతి – సమాజాల మధ్య అగాధం పెరిగిపోయింది. కాలుష్యం ప్రధాన కారణం. జనాభా పెరుగుదల, అదనపు విలువను జమ చేయడానికి మనుష్యుల్లోని ఒక గ్రూపు చేసే చర్యల వలన కాలుష్యం పెరిగిపోయింది.

కాలుష్యం రెండు రకాలు.

(అ) కృత్రిమ కాలుష్యం

(ఆ) భావజాల కాలుష్యం

కృత్రిమ కాలుష్యం అనేది అగ్ని పర్వతాల ద్వారా, మనిషి చేసే చర్యల ద్వారా (వాహనాలు నడపడం ద్వారా వచ్చే $CO_2$ ద్వారా) కృత్రిమ కాలుష్యం ఏర్పడుతుంది.

తాత్వికమైన కాలుష్య భావజాలం

లేదా భావ జాల కాలుష్యం

మనుష్యుల్లో సాటి మనుషుల మీద ఆధిపత్యం చెలాయించడానికి వాడే కాలుష్యం. దీనిని భావ జాల కాలుష్యం అంటారు.

**ఉదా:** జర్మనీ హిట్లర్ వాడిన భావజాల కాలుష్యం. ఇటలీలో ముస్సోలిని వాడిన భావజాల కాలుష్యం.

ఈనాడు ముఖ్యంగా కృత్రిమ కాలుష్యాల వల్ల మనిషితో పాటు 83 కోట్ల జీవరాశులు ప్రమాదంలో పడడం జరిగింది.

అందువల్లనే ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ప్రభుత్వాలు శబ్ద కాలుష్య నియంత్రణకు చట్టాలు చేశాయి. అందులో భాగంగా మన భారతదేశం 2000 కాలుష్య నియంత్ర మండలి చట్టం చేసింది.

**ధ్వని కాలుష్య : నియంత్రణ నిబంధనలు**

ఈ చట్టాన్ని 2,000ల సంవత్సరంలో మన కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలను జారీ చేసింది. రోజురోజుకు ధ్వని కాలుష్యం పారిశ్రామిక కార్యకలాపాల వల్ల Generators వల్ల loud Speakers వల్ల బహిరంగ సమావేశాల వల్ల సంగీత వాయిద్యాల వల్ల, వాహనాల ధ్వనుల వల్ల మొదలైన కార్యకలాపాల వల్ల ధ్వని కాలుష్యం పెరిగిపోతుంది. ధ్వని కాలుష్యాన్ని నివారించడానికి కొన్ని నిబంధనలు జారీ చేయడం జరిగింది.

ప్రతి రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలోని ప్రాంతాలను పారిశ్రామిక ప్రాంతాలుగా, మండలాలుగా, వాణిజ్య మండలాలుగా, గృహ సమూదాయ మండలాలుగా, నిశబ్ద మండలాలుగా వర్గీకరించారు. ఎటువంటి మండలంలో ఎంత మేరకు ధ్వనిని అనుమతించవచ్చు అనే అంశం గురించి ప్రతీ రాష్ట్ర ప్రభుత్వం తప్పక తమ నిబంధనలను రూపుదిద్దుకోవాలని సూచించడం జరిగింది.

**ముఖ్యమైన నిబంధనలు :**

1. 277 సెక్షన్ ప్రకారం ఎవరైనా బుద్ధి పూర్వకంగా చెరువులను కానీ, బావులను కానీ, రిజర్వాయర్లను కానీ నీటిని కలుషితం చేసినట్టయితే శిక్షార్హమైన నేరంగా పరిగణించ బడుతుందని

ఈ Section తెలుపుతుంది.

2. 278 సెక్షన్ ప్రకారం కాలుష్యం ఒక ప్రాంతంలోని వాతావరణాన్ని విషతుల్యం చేస్తే ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి లేదా వ్యాపారం చేసుకుంటున్న వారికి ఆరోగ్యానికి హాని కలిగితే 500/–ల వరకు జరిమానా విధించవచ్చు. కానీ ఈ జరిమానా సరిపోదు. మన దేశంలో భౌతిక నేరానికి ఉన్న ప్రాముఖ్యత పర్యావరణ నేరానికి లేకపోవడం జరుగుతుంది.



3. సెక్షన్ 272 ప్రకారం ఆహార పానీయాలను విషతుల్యం చేయడం నేరం. ఎవరైనా ఆహార పానీయాలను కల్తీ చేసి వాటిని విక్రయించినట్లయితే ఆరు నెలల జైలు శిక్ష గానీ 1000/– వరకు జరిమానా వేయించవచ్చు. కానీ ఈ జరిమానా సరిపోదు.

4. ఈ మధ్య కాలంలో నీటిలో కల్తీ చెయ్యడం సాధారణమై పోయింది. మనదేశంలో ఇది విషతుల్యంగా రోజు రోజుకు వ్యాపిస్తుంది. దానికి అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఉంది.

5. 274 విషతుల్యమైన వస్తువుల ఎడల నిర్లక్ష్యత

ఎవరికైనా ప్రాణాపాయం గానీ, ప్రమాదం గానీ, సంభవించే అవకాశం ఉండే విధంగా విషతుల్యమైన వస్తువుల ఎడల నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వ్యవహరించితే ఆరు మాసాల వరకు జైలుశిక్ష లేదా రూ. 1000 వరకు జరిమానా లేదా రెండు కూడా విధించవచ్చు.

**సెక్షన్ 286 :**

ఈ సెక్షన్ ప్రకారం ఎవరికైనా హాని కలిగించిన లేదా గాయపరిచిన ఆరు మాసాల వరకు జైలు శిక్ష లేదా రూ. 1000/– వరకు జరిమానా లేదా రెండు కూడా విదించవచ్చు.

**సెక్షన్ 269 :** నిర్లక్ష్యంగా కావాలని రోగాలను వ్యాప్తి చేయుట.

కావాలని లేదా పనిలో భాగంగా నిర్లక్ష్యంగా రోగాలు వ్యాప్తి చెందితే ఆరు మాసాల వరకు జైలు శిక్ష గానీ లేక జరిమానా గానీ లేదా రెండు విధించవచ్చు.

**శబ్ద కాలుష్యాన్ని నివారించాలంటే మనం ఏం చేయాలి :**

- శబ్ద కాలుష్యాన్ని నివారించాలంటే మనం పైన ఉన్న చట్టంతో పాటు ప్రజల్లో శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు పౌరస్పృహను పెంచాలి. విధి నిర్వహణను అలవాటు చేయాలి.
- శబ్ద కాలుష్యం వల్ల మానవుడికి తీవ్రమైన గుండె, ఊపిరితిత్తులకు నష్టం కలుగుతుంది.
- శబ్ద కాలుష్యం వల్ల జరిగే నష్టం గురించి ప్రజల్లో అవగాహన కలిగించాలి.
- శబ్ద కాలుష్యం మీద వివిధ చర్చలు, ఉపన్యాసాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలి.
- శబ్ద కాలుష్యం 2000ల చట్టాన్ని ప్రజల్లో బాగా వ్యాప్తి చేయాలి.
- శబ్ద కాలుష్య నివారణ గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను, మేధావులను భాగస్వామ్యం చేసి శబ్ద కాలుష్యంపై ప్రజలకు అవగాహన కలిగించాలి.

**ముగింపు :**

శబ్ద కాలుష్యం పైన ప్రజల్లో అవగాహన కలిగించి “శబ్ద కాలుష్య రహిత” సమాజంగా మార్చాల్సిన అవసరం ఉంది. అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

– ముత్తన్నగారి రాజేందర్ రెడ్డి
m : 9908240768
e : aravindaravind6209@gmail.com




# మంటో కోపం

ప్రముఖ కథారచయిత సాదల్ హసన్ మంటో కథలు ఆటవికతని, వ్యభిచారాన్ని శవాలతో సంపర్కాన్ని చేస్తున్న విషయాలని ప్రతిబింబించాయి.

దానివల్ల అతను 'నీతిమంతులకి' శత్రువయ్యాడు. కోర్టుల బారిన పడ్డాడు. అతని కథల్లో అశ్లీలం వుందని శిక్ష కూడా పడింది. తన విమర్శకులని మంటో చీల్చి చెండాడాడు. ఈ వ్యాసం అతని కోపానికి అసంతృప్తికి వ్యంగ్య సమాధానం.

"ఈ కొత్త విషయం మీకు తెలుసా?"

–కొరియా నుంచి వచ్చిన విషయమా?

"కాదు. కాదు"

–జునాఘడ్ బేగం గురించా?

"కాదు.."

–సెన్సేషనల్ హత్య జరిగిందా మళ్ళీ?

"కాదు. సాదత్ హసన్ మంటో గురించి"

–ఏమిటీ? అతను చనిపోయినాడా?



"కాదు. పోలీసులు అతన్ని నిన్న అరెస్టు చేశారు"

–"అశ్లీల రాతల గురించా?"

'అవును. ఆయన ఇంటిని కూడా సోదా చేశారు'

–అక్కడేమైనా కొకోయన్ దొరికిందా? లేక ఏదైనా నిషిద్ధమైన వస్తువులు దొరికాయా?

'ఏమీ లేదు. చట్టవ్యతిరేకమైనవి అక్కడేవీ లభించినట్లు వార్తా పత్రికలో రాయలేదు'.

–ఆ చెత్తనా కొడుకే ఓ చట్టవ్యతిరేకి అని నేనంటాను.

"అవును"

–అలాంటప్పుడు అతనిపై నేరారోపణలు ఎందుకు చేయరు?

"ఆ విషయాలని మనం ప్రభుత్వానికి వదిలేద్దాం. ఎవరిని ఎలా ఇరికించాలో ప్రభుత్వానికి బాగా తెలుసు!"

–అవును, అందులో ఎలాంటి అనుమానం లేదు.

"మరి నువ్వు ఏమంటావ్. ఈ సారి మంటోని ఉరి తీస్తారని అనుకుంటాను."

–అలాగే జరుగుతుందని అనుకుంటాను. దాంతో వాడి పీడా విరగడవుతుంది.

"అవును నువ్వన్నది నిజం. 'చల్లబడిన మాంసం' కథ గురించి హైకోర్టు ఏమి చెప్పింది. అతనే ఉరిపెట్టుకుంటాడని అనుకుంటాను".

–ఉరివేసుకోవడంలో అతను విఫలమైతే.

"ఆత్మాహత్యానేరానికి అతని మీద కేసు పెడతారు. జైల్లో వేసేస్తారు."

–అందుకే అతను అలాంటి ప్రయత్నం చేయలేదని అనుకుంటాను. ఏమైనా అతనో అతివాది.

"అంటే అతను తన అశ్లీల రచనలు కొనసాగిస్తాడా?"

–అరే యార్! ఇది అతని మీద ఆయిదవ కేసు. అతను సరిగ్గా వుండాలని అనుకుంటే మొదటి కేసు తరువాత నుంచే జాగ్రత్తగా గౌరవ ప్రదంగా వుండేవాడు.

"అవును. ఓ ప్రభుత్వ ఉద్యోగిగానో లేక నెయ్యిని అమ్ముకుంటూనో వుండేవాడు. లేక గులామ్ అహ్మద్ మాదిరిగా నపుంసకత్వం తగ్గించే మందులని అమ్మేవాడు."

–అవును. గౌరవప్రదంగా వుండటానికి అతనికి ఎన్నో దారులు వున్నాయి. దైవభక్తి లేని వ్యక్తి. అతను మళ్ళీ అశ్లీల రచనలు కొనసాగిస్తాడు గుర్తుపెట్టుకో!

"చివరికి అతను ఏమవుతాడంటావ్?"

–నేను చాలా చెడ్డగా ఊహిస్తున్నాను.

"పంజాబ్‌లో అతనిపై ఆరుకేసులు వున్నాయి. కింద్‌లో నాలుగు, నార్త్ వెస్ట్ ఫ్రాంటీయర్‌లో మరో నాలుగు, పాకిస్తాన్‌లో మూడు కేసులు అతనిపై వున్నాయి. ఆ కేసుల వల్ల అతను పిచ్చివాడై పోతాడు".

–అతను ఇప్పటికే రెండుసార్లు పిచ్చివాడై పోయాడు ఆ మధ్య వార్తా పత్రికలో రాశారు కూడా.

"అదే జరుగుతుంది. ఇప్పటిదాకా అయ్యింది రిహార్సల్. చివరికి పిచ్చాసుపత్రిలో చేరతాడు. దానికి ఇప్పటికే అలవాటైపోయినాడు"

–అక్కడ అతనేం చేస్తాడు?

"పిచ్చి వాళ్ళని మంచిగ చేసే ప్రయత్నం చేస్తాడేమో"

–అది నేరమా?

"ఏమో చెప్పలేను. న్యాయవాది మాత్రమే జవాబు చెప్పగలడు. పాకిస్తాన్ పీనల్ కోడ్ (Pakistan penal code)లో ఏదో సెక్షన్ వుండే వుంటుంది. పిచ్చివున్న వాళ్ళని మంచిగా చేయడం సెక్షన్ 292 ప్రకారం శిక్షార్హమైన నేరం".

–"చల్లబడిన మాంసం (తండా ఘోష్) పై ఇచ్చిన తీర్పులో హైకోర్టు ఏమని అన్నదంటే రచయిత ఉద్దేశ్యంతో సంబంధంలేదు. అదే విధంగా అందులోని పాత్రతో కూడా సంబంధం లేదు. అతని రచనల్లో అశ్లీలం వుందా లేదానన్నదే ప్రధాన విషయం. ఇదే హైకోర్టు చెప్పింది.

"సంక్షిప్తంగా నేను చెబుతున్నది ఇదే. పిచ్చివాళ్ళని మంచి వాళ్ళుగా చేయడంలోని అతని ఉద్దేశంతో సంబంధం లేదు. అసహజ విషయమే ముఖ్యమైనది"

–ఇవన్నీ చట్టానికి సంబంధించినవి. కోర్టు పరిశీలనలో వున్నవి. వీటి గురించి మనం దూరంగా వుండాలి.

"అవును. బాగా గుర్తుచేశారు. ఈ విషయాలని ప్రైవేట్‌గా మాట్లాడటం, చర్చించడం కూడా నేరమే!"


–మంటో పిచ్చివాడైతే, అతని భార్యా పిల్లల సంగతి ఏమిటీ చెప్పు?

"నరకానికి పోనివ్వు వాళ్ళని. చట్టానికి ఏం సంబంధం వాళ్ళతో"

–అవును. వాళ్ళకి సహాయం చేయడం కోసం ప్రభుత్వం ఓ అడుగు వేస్తుందని అంటావా?

"ప్రభుత్వం ఏమైనా చేయాలి. ఆ విషయాన్ని పరిశీలిస్తున్నామని వార్తా పత్రికలకి తెలియ చేయాలి".

–అప్పటికి అన్ని విషయాలు స్థిరమైపోతాయి. చాలా గొప్ప ఆలోచన.



"అవును. ఇదే ప్రతిసారీ జరుగుతుంది"

–మంటో అతని కుటుంబం నరకానికి పోనివ్వు. హైకోర్టు రూలింగ్ వల్ల ఉర్దూ సాహిత్యానికి ఏమైనా జరుగుతుందంటావా?

"ఉర్దూ సాహిత్యం కూడా నరకానికి పోనియి."

–అలా అనకు. సాహిత్యం సంస్కృతులు దేశానికి ఆస్తులని నేను విన్నాను.

"డబ్బునే నేను ఆస్తి అనుకుంటాను. భౌతికంగా గానీ బ్యాంకులో గానీ వుండాలి".

–తెలివైన మాట. అదే ఒకవేళ నిజమైతే మోమిన్, మీర్ హసన్, సాధీ హాఫీజ్ లాంటి వాళ్ళ మీద వున్న 292 కేసులు తుడుచుకొని పోయినట్టేనా?

"అంతేనని అనుకుంటాను. లేకపోతే చట్టం ఎందుకు?"

–కవులూ రచయితలు తమ స్పృహలోకి వచ్చి గౌరవప్రదమైన వృత్తులని చేపట్టాలి.

'రాజకీయాల్లో చేరాలి'

–ముస్లింలీగ్ పార్టీలో చేరి కదా?

"అవును. వేరే పార్టీలో చేరితే మళ్ళీ అశ్లీలాన్ని ప్రచారం చేస్తారు".

–అవును. నిజంగా

"వాళ్ళు చాలా గౌరవప్రదమైన పనులు చేయవచ్చు. పోస్ట్ ఆఫీసుల దగ్గర కూర్చొని తమ టాలెంట్‌ని ఉపయోగించి అవసరమైన వ్యక్తులకి ఉత్తరాలు రాసిపెట్టవచ్చు. అదే విధంగా ప్రకటనలని కూడా రాయవచ్చు."

–ఖాళీగా భూములు చాలా వున్నాయి. వాటిని దున్నవచ్చు.

"రావి నది ప్రక్కన భూములని కొంతమది వ్యక్తులకి ప్రభుత్వం ఇస్తుందని విన్నాను. కవులని రచయితలని కూడా అందులో చేర్చాలి."

–చాలా మంచి ఆలోచన

"ఏం జరుగుతుందని అనుకుంటున్నావు"

–ఏం జరుగుతుంది. అక్కడున్న మట్టితో గోడలు కడుతారు.

"చాలా గొప్పగా వుంటుంది. తన చుట్టూ వున్న సామాగ్రితో మంటో ఆనందపడతాడు".

–వాడు వేశ్యల దగ్గర పడుకోకుండా వాళ్ళ గురించి రాస్తాడు మనకు కథలని అందిస్తాడు.

"నిజమే! భూమిని అతను ఏం చేస్తాడు. మనమందరం తుచ్ఛులుగా చూసే వ్యక్తులని గొప్పవాళ్ళుగా చేస్తాడు".

–అతని సోదరి ఇస్మత్ చుగ్తామ్ అంటుంది. అందరినీ దూరంగా నెట్టే వ్యక్తులను చూసి అతను ఆనందపడతాడు. ఎలాంటి మరకలేని తెల్లటి దుస్తుల్లో వున్న వ్యక్తి మీద బురదని అంటించి, న్యూసెన్స్ చేస్తాడు.

"ప్రతీ ఉదయం ఇలాంటి పనే చేస్తాడని అతని సోదరుడు ముంతాజ్ హుస్సేన్ అంటాడు"

–అది చాలా అశ్లీల

"తెల్లడి దుస్తుల్లో వున్న వాళ్ళ మీద పేడవేయడం గురించి ఏమంటావ్"

–అది అశ్లీలమే.

"ఇదంతా అతనికి ఎక్కడ నుంచి వస్తుంది?"

–తెలియదు. అతను ఎక్కడో దొరక బుచ్చుకుంటాడు.

"మనకి ఆ చెత్తని ఇవ్వమని ఆ దేవున్ని పార్థిస్తాం. అది మంటోకి కూడా మంచిది"

**వాళ్ళ ప్రార్థన:**

భగవంతుడా! సాదత్ హసన్ మంటోని ఈ ప్రపంచం నుంచి తీసుకొని వెళ్ళు. అతని వల్ల ఈ ప్రపంచానికి ఏ ఉపయోగమూ లేదు. వెలుతురిని చూసి అతను కళ్ళు మూసుకుంటాడు. చీకటి మూలల్లోకి వెళతాడు.

భార్యల్లో మంచిని చూడడు. వేశ్యల సాంగత్యం కోరతాడు. చెత్తతో స్నానం చేస్తాడు. గుడ్లగూబలా అరుస్తాడు. అతన్ని ఈ ప్రపంచం నుంచి తీసుకొని వెళ్ళు.

ఓ భగవంతుడా!

నువ్వు జాగ్రత్తగా వుండాలి. అతన్ని ఎప్పుడూ కనిపెట్టుకొని వుండు. అతను చాలా తెలివిగలవాడు. నీకు అన్నీ తెలుసు. అయినా మేం నీకు గుర్తుచేస్తున్నాం.

అతన్ని మా ప్రపంచం నుంచి తొలగించమని అడుగుతున్నాం. ఒకవేళ అతను వుంటే మా మాదిరిగా వుండాలి. మేం ప్రపంచం రోతని దాచిపెట్టి పవిత్రంగా వున్నట్టు ప్రమాణం చేస్తాం.

**–మంగారి రాజేందర్ (జింబో)**
m : 9440483001
e : rajenderzimbo@gmail.com

# పిచ్చయ్య గారి బస్సు

దాదాపు అర్థ శతాబ్దం కింద ఒకే ఒక్క ఎర్ర ప్రైవేటు బస్సు సర్వీసు సూర్యాపేటలో పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ నుండి మా ఊరు మీదుగా హుజూర్‌నగర్‌కు తిరిగి అదే బస్సు సూర్యాపేటకు నడిచేది. దానిని "పిచ్చయ్య బస్సు" అని ప్రసిద్ధి. అది సూర్యాపేటలో స్టేజీ మీదకు రావటం ఆలస్యం ప్రయాణీకులు ఒకరినొకరు తోసుకుంటూ మూటా ముల్లెతో ఎక్కేవారు. కొందరు కిటికీల నుండి చేతి రుమాలు లేదా నెత్తికి కట్టుకునే రుమాలు వేసి సీటు ఆపుకునే వారు. మరి కొంత మంది చిన్న పిల్లల్ని అద్దాలు లేని కిటికీల నుండి బస్సు లోపలికి తోసి సీటు రిజర్వ్ చేసుకునే వారు. బస్సు డ్రైవరు, కండక్టరు బస్సు దిగి ఆ ప్రక్కనే ఉండే ఛాయాదేవి టీ కొట్టుకి వెళ్లి చెరో సింగిల్ టీ

తాగి ఆ తర్వాత చార్మినార్ సిగరెట్ కాల్చటం ఆనవాయితీ. బస్సు ఆపిన దగ్గరి నుండి కదిలే దాకా మధ్య మధ్యలో బజ్జీలమ్మే శీను, బిస్కట్లమ్మే గిరి, గోలీ సోడా అమ్మే జానీ ఎక్కడం దిగడం షరా మామూలే. ఎండాకాలంలో సాదా సోడా, లెమన్ సోడాకి విపరీతమైన గిరాకీ ఉండేది. గోలీ సోడా కొడితే కీచుమని పెద్ద శబ్దం చేస్తే బాగా గ్యాసు ఉన్నట్టు తాగే వాడికి తృప్తి . అప్పుడప్పుడు కళ్ళు లేని నారాయణ కర్ర సహాయంతో బస్సు ఎక్కి "నడి రేయి ఏ జాములో" పాట లేదా "శేష శైలా వాసా శ్రీ వేంకటేశ" అని పాడుతూ "కళ్ళు లేని కబోది నయ్యా" అంటూ బిక్ష అడుక్కునే వాడు. స్వరం వినసొంపుగానే ఉండేది. జాలిపడ్డ ప్రయాణీకులు అతని చేతి లోని డబ్బాలో తోచినంత దానం చేసేవారు.



టికెట్లు తీసుకున్న ప్రయాణీకులంతా కూర్చున్నారని నిర్ధారించు కున్నాక ఆయిలు మరకల బట్టలతో ఉండే పన్నెండేళ్ళ అంజి రయ్ రయ్ అనగానే భారీ కాయాన్ని మోయలేక ఆపసోపాలు పడుతూ డ్రైవరు పిచ్చయ్య బస్సు ఎక్కి స్టార్ట్ చేసి మూడు నాలుగు సార్లు ఎక్సలేటర్ శబ్దం పెంచి హారన్ను రెండు సార్లు మోగించి ముందుకు ఉరికించేవాడు. గ్రహచారం బాగా లేక మధ్యలో టైరు పంక్చర్ అయితే గమ్యస్థానం ఏ టైముకు చేరుతామో తెలియని రోజులు. బస్సు ఇంజను ఆపితే, కొన్ని సార్లు మళ్లీ స్టార్ట్ అయ్యేది అనుమానమే.


మగ ప్రయాణీకులు బస్సు దిగి తలో చెయ్యి వేసి తొయ్యాల్సిందే. వర్షం కురిసిందంటే ఆ ఒక్క బస్సు రాక కూడా అనుమానమే. అన్నీ మట్టి రోడ్లే కావడం వలన వర్షాకాలంలో రోడ్లు బురదతో నిండేవి. ఎప్పుడైనా బస్సు బురదలో దిగబడిందంటే బురదలో రాళ్లు, ఇటుకలు వేసి బైటికి తీయడానికి ప్రయాణీకులంతా నానా యాతన పడాల్సి వచ్చేది. ప్రయాణీకుల కాళ్లు బురదతో, చేతులు మట్టితో నిండి పోయేది. కొన్ని సార్లు డ్రైవరు, కండక్టరుతో స్కూలు విద్యార్థులు గొడవ పడేవారు. అది మనసులో ఉంచుకొని మరుసటి రోజు విద్యార్థులు బస్సు పోకుండా రోడ్డుకు అడ్డంగా రాళ్లను, చెట్ల కొమ్మలను వేయడం, డ్రైవరు, కండక్టరు, క్లీనరు ప్రయాణీకుల సహాయంతో వాటిని తొలగించి ప్రయాణాన్ని కొనసాగించడం జరిగేది.

సూర్యాపేట నుండి హుజూర్ నగర్ కేవలం 48 కిలోమీటర్ల దూరం మాత్రమే. అయినా ఆ బస్సు యాత్ర మూడు గంటల పైనే పట్టేది. కిక్కిరిసిన ప్రయాణీకులతో చంటి పిల్లల ఏడ్పులతో బస్సు గందరగోళంగా ఉండేది. కొంత మంది వదిలే కార్బన్ డై ఆక్సైడ్ కంపు బస్సంతా నిండేది. స్త్రీలు చీర కొంగు ముక్కుకు అడ్డం పెట్టుకుంటే మగవారు రుమాలుతో ముక్కు మూసుకునే వారు. బస్తా మూటలు, బట్టల మూటలు, ఎండు మిరపకాయల మూటలు, మంచినూనె కొబ్బరినూనె సీసాలు, వ్యవసాయ పనిముట్లు, జీతగాండ్లకు ఇచ్చే ముల్లుకర్రలు, చంద్రాకోలలు, పైర్లకు వేసే క్రిమి సంహారక మందులు మొదలైన వాటితో నిండిపోయేది. నిరక్షరాశులైన ప్రయాణీకులు కొంత మంది చొక్కా లేకుండా కండువా లేదా గొంగడి లేదా దుప్పటి కప్పుకుని ప్రయాణించే వారు. ఆ రోజుల్లో మహిళలు ఎక్కువగా ఏడు గజాల చీరతో గోచీ కట్టే అలవాటు ఉండేది. పొగ తాగడం నేరం అని బస్సులో రాసిన విజ్ఞప్తిని పాటించేవారు శూన్యం. కొంత మంది మగవారు చుట్ట, బీడీ, సిగరెట్టు కాల్చటం, ఆడవారు గొడవ చేయటం సర్వ సాధారణం. పొగ తాగిన తరువాత కొంత మంది కాండ్రించి కిటికీ నుండి బయటికి ఉమ్మేయడం, గాలికి తుంపర్లు ప్రయాణీకుల ముఖాల మీద పడటం, వాళ్ళు కయ్ మని అరవటం పరిపాటి. మరి కొంత మంది ఎవరూ గమనించటం లేదనుకొని బస్సులోనే ఉమ్మేసి కాలితో తుడువటం మామూలే.

ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు బస్సు ప్రయాణం ఉచితం కాబట్టి కొంత మంది ప్రయాణీకులకు , కండక్టరుకు పిల్లల వయస్సు విషయంలో వాగ్వివాదం జరుగుతుండేది. కండక్టరు ఆర్డరు వేస్తే పది పన్నెండు సంవత్సరాల పిల్లలను కూడా వారి వారి కుటుంబ సభ్యులు మీద కూర్చో బెట్టుకోవాల్సిందే. ఆడవారి మధ్య తగవులాట విచిత్రంగా సాగేది. "కాలు తొక్కుతున్నవు కండ్లు కనబడ్త లేవా" అని ఒకరు, " నీ పిల్లగాన్ని మీద కూసోపెట్టుకో రాదమ్మా" అని ఇంకొకరు, "కూసింత జరిగి జాగ ఇయ్యొచ్చుగా" అని ఒకామె అంటే "జాగ ఏడ ఉందమ్మా" అని మరొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకునేది. కిక్కిరిసిన జనంతో ఎండా కాలంలో ఐతే నెత్తి నుండి చెమట కారేది. కిటికీలకు గ్లాసు అద్దాలు లేనందున వానాకాలంలో వర్షపు జల్లులతో ప్రయాణీకులు తడిసి పోయేవారు. తరచుగా ఆ బస్సులో ప్రయాణించే ఆసాములు, దొరలు పండుగల ఇనాము కింద కందులు, పెసలు, చింతపండు, మామిడి కాయలు, పల్లీలు డ్రైవరు, కండక్టరుకు ఇచ్చేవారు. ఎందుకంటే వారికి ముందు సీట్ల కేటాయింపు ప్రాధాన్యత ఉండేది.

అంతేగాక ఊర్లలో వారు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు వారి ఇంటి ముందు బస్సు ఆపటం ఆనవాయితీ. ఆ బస్సు ప్రయాణం తిట్ల దండకాలు, శాపనార్థాలు , కష్టాలు, సుఖాలతో ఒక యాత్ర లాగా జరిగేది. కొందరు నరక యాత్ర అంటే మరి కొందరేమో ఆ బస్సే లేక పోతే గమ్యం చేరేందుకు వేరే గత్యంతరం లేదు కదా అనే వారు. ఏది ఏమైనా బస్సు పోతుంటే రోడ్డుకు రెండు వైపులా పచ్చటి పైర్లు, మోట బావులు, పొలాలు దున్నే రైతులు, సాయంత్రం ఇండ్లకు చేరే పశువుల మందలు ఆహ్లాదం కలిగించేది. ఆ బస్సు ప్రయాణం పాత తరం వారు ఇప్పటికీ మరచిపోలేరు.


– తడకమళ్ళ మురళీధర్
m : 9848545970
e : muralidhartadakamalla@gmail.com




## శత మాసాలు పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్


మీ అందరి ఆదరాభిమానాలతో వంద మాసాలు పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్ మాసపత్రిక ఇక ముందు కూడా ఎప్పటిలాగే మీ సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటుంది.


– ఎడిటర్










**చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో** బాలచెలిమి ప్రచురించిన **'గాడిద తెలివి', 'అంతరిక్ష దొంగలు'** (2018 నవంబర్), **'గుల్లేరు బాలుడు', 'టంగ్ యంగ్'** (2018 డిసెంబర్) అనే నాలుగు కథల పుస్తకాలు వెలువడినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాము. ప్రతులు కావల్సిన వారు ఈ క్రింది చిరునామా నుండి పొందవచ్చును.

విడి ప్రతి వెల: రూ.30/-

'Bhoopathi Sadan' 3-6-716, Street No.12, Himayathnagar, Hyderabad-500029, Telangana. Mob: 9030626288

మరియు

- Nava Telangana
- Manchi Pustakam
- Nava Chetana
- Navodaya Book House

# ఏ1 మరియు ఏ2 పాలు

## మానవాళి ఆరోగ్యంపై ప్రభావము

పాలు సంపూర్ణ ఆహారం. ప్రకృతి మనకందించిన వరప్రసాదం. పాలు మరియు పాల పదార్థములను తగిన మోతాదుల్లో స్వీకరించడం వలన ఎముకలు మరియు పళ్ళు దృఢంగా అవుతాయి. ప్రతిదినము పాలు సేవించడం వలన గుండె సంబంధిత జబ్బులు, ఊబకాయం, కేన్సరు, టైప్-2 మధుమేహం వంటి జబ్బుల బారిన పడకుండా ఉండవచ్చును. పాలు 86% నీరు, 4.6% లాక్టోస్ షుగరు, 3.7% ట్రైగిసరైడ్లు, 2.8% ప్రోటీన్లు, 0.54% ఖనిజాలు మరియు 3.36% ఇతరత్ర ఘన పదార్థాలను కలిగి ఉండును. పాలలోని ప్రోటీన్లలో, 36% ఆల్ఫా-కేసిన్లు, 27% బీటా- కేసిన్లు, 9% కె-కేసిన్లు తతిమ 27% పెప్టైడ్లు మరియు అమైనో ఆమ్లముల రూపములో ఉండును. ఈ మధ్య కాలంలో పాలలోని బీటా-కేసిన్లు చాలా ప్రాముఖ్యత సంతరించు కున్నాయి. బీటా కేసిన్ల యొక్క జన్యువులు మరియు మానవాళి ఆరోగ్యంపై వాటి ప్రభావంపై జరుగుతున్న పరిశోధనలే దీనికి కారణం.




### ఎ1 మరియు ఎ2 పాల వివాదము

ఎ2 బీటా-కేసిన్ (బీటా-కేసిన్లు) కలిగిన పాలను ఆవుల నుంచి వేల సంవత్సరముల ముందు నుండే ఉత్పత్తి చేస్తున్నాయి. కాని కొన్ని వేల సంవత్సరముల కింద, జీవపరిణామ క్రమంలో యూరప్ ఖండంలోని కొన్ని పశు జాతులలో ఒక ఎ2 జన్యువు ఎ1 జన్యువుగా జన్యు పరివర్తన (మ్యుటేషన్) చెంది తరతరాలకు సంక్రమించి వృద్ధి చెందింది. ఈ జన్యపరివర్తన (మ్యుటేషన్) వలన యూరప్ ఖండంలోని కొన్ని పశు జాతులు ఎ1 బీటా కేసీన్లు కలిగిన పాలను ఉత్పత్తి చేయడం ప్రారంభించాయి. ఎ1 జన్యువులు కలిగిన పాలను ఎ1 పాలు మరియు ఎ2 జన్యువులు కలిగిన పాలను ఎ2 పాలు అని పిలుస్తారు. ఎ1 తరహా ప్రోటీను పాలు ఎక్కువగా హెూల్స్టిన్ ఫ్రీసియన్, జర్సీ వంటి యూరోపియన్ పశు జాతుల నుండి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఆసియా పశు జాతుల నుండి ఎ2 తరహా పాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది.

ఎ1 జన్యువు రిసెసివ్ కాబట్టి హానికరమని, వ్యాధికారణమని అభిప్రాయము ఉంది. న్యూజిలాండ్ దేశంలో 2007లో ప్రచురితమైన కెయిన్ వుడ్ ఫోర్డ్ పుస్తకం 'డెవిల్ ఇన్ మిల్క్'లో పాలలోని ఎ1 జెనెటిక్ మ్యుటేషన్ మనుషుల్లోని గుండె వ్యాధి, టైప్-1 మధుమేహం, ఆటిజం, స్కిజోఫ్రీనియా, ఇతర నరాల సమస్యలకు గల సంబంధం గురించి చర్చించారు. అయితే ఇంకా ఇది శాస్త్రీయతతో రుజువు కాలేదు. ఎ2 పాల వలన ఎ1 కన్నా లాభం ఉందని ఏకాభిప్రాయం లేదు.

ప్రోటీన్లు అమైనో ఆమ్లాల బందాలతో ఏర్పడి ఉంటాయి. ఆవులలోని బీటా కేసిన్ ప్రోటీన్లలో 209 అమైనో ఆమ్లాలుండను. ఎ1 మరియు ఎ2 పాల మధ్య తేడా ఒక అమైనో ఆమ్లములో మాత్రమే ఉంది. ఎ2లో 67వ అమైనో ఆమ్లము ప్రటీన్ కాగా, ఎ1 బీటా -కేసిన్‌లో ఇది హిస్టిడీన్‌తో ప్రతిక్షేపింపబడును. ఈ మార్పు జీర్ణకోశ ఎంజైముల జలవిశ్లేషణ చర్యకు ఎ1 బీటా కేసిన్ యొక్క గ్రహసచీలతను పెంచును. ఈ రసాయనిక చర్య వలన ఎ1 బీటా కేసిన్ వీగి పోయి ఏడు అమైనో ఆమ్లాలు కలిగిన బీటాకేసోమార్ఫిన్-7 (బీసీఎం) అను పెప్టైడ్ ఉత్పన్నం అగును. మనం ఎ1 బీటా-కేసిన్ జీర్ణించుకునేటప్పుడు ఉత్పత్తి అయే ఈ చిన్న పెప్టైడ్ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందిన అభిప్రాయం. కేసోమార్ఫిన్లు మత్తు కలిగించు లక్షణాలను కలిగి ఉంటాయి. అవి కొందరిలో పూర్తిగా జీర్ణింపబడవు. దీని వలన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి అని కొందరి వాదన.

### ఎ1 పాలు గుండె వ్యాధి, టైప్-1 మధుమేహం కలుగ చేస్తుందా?

మొదటగా మనము ఈ జబ్బులకు ఎ1 పాలు 'కారణమా' లేక ఈ జబ్బులు వచ్చే 'ప్రమాదాన్ని పెంచుతుందా' అని తర్కిస్తే, ప్రచురితమైన సర్వేలు మరియు గణాంక సమాచారం ఎ1 పాలు ఈ వ్యాధులు సంక్రమించే ప్రమాదాన్ని పెంచుతుంది అని చూపు తున్నప్పటికీ, ఈ సర్వేలు మరియు శాస్త్రీయ నివేదికలపై చాలా విమర్శలు వెల్లువెత్తాయి. దీనికి కారణం ఎ2 పాలను ఉత్పత్తి మరియు మార్కెటింగ్ చేసే సంస్థలు ఈ సర్వేలకు నిధులు సమకూర్చడం కూడా




ఒక కారణంగా చెప్పుకోవచ్చు. కొందరు వీటిపై 'ప్రయోజన వివాదాన్ని' ఎత్తిచూపుతూ, లాభాలు గడించడానికే ఇలాంటి అవాస్తవనీయ ప్రచారం చేస్తున్నారని వాదిస్తున్నారు. అయితే ఇది నిజమే అని తేలితే చాలా దేశాలలోని పశు మందులలో మార్పులురావల్సి వస్తుందని, దేశ ఆర్థిక స్థితిపైకూడా ఇది ప్రభావం చూపొచ్చునని కావాలనే కొందరు ఈ సర్వేలను విమర్శిస్తున్నారనే అభిప్రాయం కూడా ఉంది.

ఒకవైపు కొందరు శాస్త్రీయ పరిశోధకులు బీటాకే సోమార్ఫిన్-7 (బీసీఎం)ను వోపియాయిడ్, నార్కోటిక్ మరియు ఆక్సిడెంటుగా వర్ణిస్తూ, దీనివలన ఆరోగ్య సమస్యలు తలత్తే అవకాశము ఉందని చెప్పున్నారు. మరోవైపు ఇతర శాస్త్రీయ సమూహము దీనితో ఏకీభవించడం లేదు. బీటాకేసోమార్ఫిన్-7 (బీసీఎం)గుండె, మెదడు లేదా ఇతర అవయవంపైన జైవిక ప్రభావము కలుగచేయాలంటే, అది చిన్న ప్రేగుల గుండా యధాతంగా రక్త ప్రసరణ వ్యవస్థలోకి శోశించబడి, ఆపైన ఇతరత్ర అవయవాలపైన ప్రభావము చూపాలి. బీటాకేసోమార్ఫిన్-7 పై విధముగానే మానవ శరీరంలో చర్య జరుగుతున్నది అని చెప్పడానికి శాస్త్రీయ పరమైన ఆధారాలులేవు. సాధారణంగా ట్రైపెప్టైడ్ కన్నా పెద్ద పెప్టైడ్లు ఎంజైమాటిక్ చర్య ద్వారా విచ్ఛిన్నం కాబడి శోశించబడతాయి. కావున బీటాకేసోమార్ఫిన్-7 కూడా విచ్ఛిన్నం అయి తన స్వభావాన్ని కోల్పోతుంది అని వీరి అభిప్రాయం. అంతే కాకుండా ప్రయోగశాలలో జరిపిన పరిశోధనలను, సరియైన ఆధారాలు లేకుండా యథాతథంగా మానవ శరీరానికి అనునయించలేము అని వారి ఉద్దేశము.

వాదోపవాదాలు పక్కనపెడితే నేటికి ఎ1 పాల వలన గుండె వ్యాధి, టైప్-1 మధుమేహం, ఆటిజం, స్కిజోఫ్రీనియా ఇతర నరాల సమస్యలు తలెత్తున్నాయి అని భావించడానికి శ్రాస్త్రీయపరమైన ఆధారాలు లేవు మరియు ఎ2 పాలు తాగడం వలన ఈ వ్యాధుల బారిన పడకుండా ఉంటానడానికి రుజువు లేదు. ఈ సమస్యను అర్థం చేసుకోడానికి ఇంకా పరిశోధనలు జరగాల్సి ఉంది.

**మన దేశంలో పరిస్థితి :**

నేషనల్ బ్యూరో ఆఫ్ యానిమల్ జెనెటిక్ రిసోర్సెస్ (ఎన్‌బిఎజిఆర్), నేషనల్ డైరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌డిఆర్ఐ) వంటి ప్రఖ్యాత పరిశోధన సంస్థలు 2009 నుండే ఏ1, ఏ2 పాల విషయమై సర్వేలు జరుపుతున్నవి. వారి నివేదిక ప్రకారం మన దేశంలోని పశువులలో ఎ2 జన్యుప్రికేన్సి 98% మరియు గేదెలలో అత్యధికంగా ఎ2 రకములే కలవు. సంకర జాతి పశువులలో కూడా ఎక్కువ శాతం ఎ2 జన్యువలునే కలిగి ఉన్నవి. ఎన్‌డిఆర్ఐ, ఎన్‌బిఎజీఆర్ మరియు పంజాబ్ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేపట్టిన సంకర జాతి పశువుల పాలు - ఆరోగ్య భద్రత అను అధ్యయనాన్ని, ఏప్రిల్ 2015లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఎఆర్) ఆమోదించింది.

ప్రస్తుత పరిస్థితులలో భారతీయ శాస్త్రవేత్తలు ఈ ఎ1 లేదా ఎ2 వివాసము పైన క్రమానుగతముగా అప్రమత్తముగా ఉండటమే మేలు. కొంతకాలం నుండి పరిశోధకులు ఏవి మంచి పాలు అని పరిశోధనలు జరుపుచున్నారు. కాని దీని పై శాస్త్రీయ సమూహంలో ఏకాభిప్రాయము లేనందు వలన ఇంకా జంతువులు మరియు మనుషులపై పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉన్నది.మన దేశంలో ఈ సమస్య పెద్దగా లేదు. ఎందుకంటే దేశీయ ఆవుల్లో, గేదెల్లో, మేకల్లో ఎ2 జన్యువులే ఉంటాయి. అంతేకాకుండా మన దేశీ జాతి పశువులు మంచి రోగ నిరోధక శక్తి, వేడి సహనం లక్షణాలు కలిగి ఉండును. మన దేశి ఆవులలో ఉత్పాదకత పెంచే విధముగా బ్రీడింగ్ కార్యక్రమాలు చేపట్టాలి. రైతులచే శాస్త్రీయ పద్ధతులలో బ్రీడింగ్‌ని ప్రోత్సహించాలి. ఏది ఏమైనా ఎ1 బీటా కేసిన్ హానికారకమని, ఎ2 బీటా కేసిన్ లాభకరమని ఆఖరిమాటగా ఇంకా చెప్పబడలేదు మరియు శాస్త్రీయంగా రుజువు కాలేదు కావున అప్పటి వరకు వేచి చూడడమే మేలు.

-డా. కె.ప్రణయ్ కుమార్
*(పశు శరీర ధర్మ శాస్త్ర విభాము) ఐవిఆర్ఐ,*
*బరేలి, ఉత్తరప్రదేశ్*
-డా. సి. వినయ శ్రీ, *సహాయ ఆచార్యులు*
*(పశు శరీర ధర్మ శాస్త్ర విభాగము) పశువైద్య కళాశాల.*
*శ్రీ పి.వి. నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయము,*
*రాజేంద్రనగర్, హైదరాబాద్*

ద




# గిరిజన మ్యూజియం

పూర్వపు ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు చోట్ల గిరిజన సంగ్రహాలయాలున్నాయి. అవి:

1. నెహ్రూ శతజయంతి గిరిజన సంగ్రహాలయం, హైదరాబాద్.
2. చెంచులక్ష్మి గిరిజన సంగ్రహాలయం, మన్ననూర్, మహబూబ్ నగర్ జిల్లా.
3. చెంచులక్ష్మి గిరిజన సంగ్రహాలయం, శ్రీశైలం.
4. అరకు గిరిజన సంగ్రహాలయం, అరకులోయ, విశాఖపట్నం జిల్లా.

వీటన్నింటినీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి గిరిజన సంక్షేమ శాఖ నిర్వహిస్తూండేది. వీటిల్లో ఆ రాష్ట్రంలోని 35 రకాల తెగల జీవన విధానం, సంస్కృతులకు సంబంధించిన వస్తువులను భద్రపరిచి పర్యాటకులకు, పరిశోధకులకు, విద్యార్థులకు, సందర్శకులకు ప్రదర్శనకై అందుబాటులో ఉంచారు. ఇవి కాక శ్రీ రవీంద్రశర్మ అనే ఔత్సాహికులు వ్యక్తిగతంగా ఒక గ్రామీణ గిరిజన వస్తు సంగ్రహాలయాన్ని ఆదిలాబాద్‌లో ఏర్పరచి నిర్వహిస్తున్నారు. వీటన్నింటిలో ప్రధానమైన నెహ్రూ శతజయంతి గిరిజన సంగ్రహాలయం గురించి తెలుసుకుందాం.

## నెహ్రూ శతజయంతి గిరిజన సంగ్రహాలయం

క్రీ.శ.1962-63లో ఏర్పాటైన 'గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ'లో భాగంగా గిరిజన సంగ్రహాలయాన్ని ఏర్పరచారు. అప్పటినుండి గిరిజన వస్తు సామాగ్రిని సేకరిస్తూ వస్తున్నారు. 1989లో జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ శతజయంతిని పురస్కరించుకుని ఈ సంగ్రహాలయానికి 'నెహ్రూ శతజయంతి గిరిజన సంగ్రహాలయం' అని నామకరణం చేసి, భారత ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో మూడు అంతస్థుల భవనాన్ని 2003లో నిర్మించారు. రాష్ట్రంలోని అన్ని గిరిజన ప్రాంతాల నుంచి గిరిజన జీవనం, కళలకు సంబంధించిన అనేక వస్తువులను భారీగా సేకరించి, వాటిని వివిధ విభాగాలలో (గ్యాలరీలలో) అమర్చి ప్రదర్శనకు అందుబాటులో ఉంచారు. ఈ సంగ్రహాలయంలో కింది విభాగాలున్నాయి.

1. చెంచు / ఫోటోగ్రఫీ విభాగం.
2. గిరిజన గుడిసెల విభాగం.
3. గిరిజన జీవన / సాంస్కృతిక వస్తు విభాగం.
4. దృశ్య శ్రవణ విభాగం.
5. ప్రాంగణ ప్రదర్శన విభాగం.
6. గిరిజన కళా ప్రాంగణ విభాగం.

చెంచు గ్యాలరీలో చెంచు గిరిజన ప్రజలు కర్రతో అగ్ని పుట్టించుకునే విధం, గుడిసెలో వంట చేసుకోవడం, వస్తువులు అమర్చుకునే విధానం, వేటాడే విధానం, భూమిలో నుంచి గడ్డలు తవ్వుకునే విధానం, వారి బాణాలు, తేనె సేకరణ పనిముట్లు, తేనె సేకరణ విధానాలను దయోరమాలు (సూక్ష్మ ప్రతిరూపాలు), షోకేసుల్లో (గాజు గూళ్ళల్లో) ప్రదర్శించారు.

ఫోటోగ్రఫీ గ్యాలరీలో పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న 35 రకాల గిరిజన తెగల ప్రజల రూపు రేఖలు, వస్త్రాభరణాలు, నృత్యాలు, దేవతలు, పనులు, ఇళ్లు, పంటలు (పోడు వ్యవసాయం),





ఆధునిక సాగు విషయమై ప్రభుత్వం గిరిజనులకు అందజేస్తున్న సహాయ సహకారాలు, గిరిజన వార సంతలు (షాండీలు), గిరిజన సాంప్రదాయక వైద్య విధానం, ప్రభుత్వ వైద్య విధానం, ప్రభుత్వ విద్యా సౌకర్యాలు, ప్రభుత్వ గిడ్డంగులు, పాపికొండలు పర్యాటకం నిర్వహించుకునేందుకు ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులకు అందజేసిన పడవలు, తదితర విషయాల నిజమైన ఫోటోలు ప్రదర్శనకు పెట్టారు.

సంగ్రహాలయం మొదటి అంతస్థులో నిజమైన గిరిజన గుడిసెలను ప్రదర్శన నిమిత్తం నిర్మించారు. అలాంటివి ఇందులో సవర గుడిసె, చెంచు గుడిసె, బంజారా గుడిసె, కోయ గుడిసె, పోర్జ గుడిసె, బగత గుడిసె, ఎరుకల గుడిసె, యానాదుల గుడిసెలు వరుసగా కన్పిస్తాయి. ఆయా గుడిసెల్లో గిరిజనుల జీవన విధానం ప్రస్ఫుటంగా కన్పించే విధంగా అవసరమైన చోటల్లా గిరిజనుల విగ్రహాలు రకరకాల పనుల్లో నిమగ్నమైనట్లుగా శిల్పించారు. సవర గుడిసెల్లో సవరలు సాంప్రదాయకంగా పూజించే 'ఇదిసింగ్' (గోడ పెయింటింగ్) కన్పిస్తుంది. ఈ గుడిసెలను చూస్తే చాలు ఆయా గిరిజనుల జీవన విధానం, సంస్కృతులు ఎలా ఉంటాయో తెలుస్తాయి.



సాంస్కృతిక గ్యాలరీలో గిరిజనుల సంగీత పరికరాలు, చేపలు, పక్షులు, ఎలుకలు, కుందేళ్ళ వంటి చిన్న జంతువులను వలలు వేసి పట్టుకునే పరికరాలు, వేట పనిముట్లు, పోడు/వ్యవసాయ పనిముట్లు, ఇంటి పనిముట్లు, నృత్య వేషధారణ వస్తువులు, ముఖ తొడుగులు, బుట్టబొమ్మలు, లంబాడీ, కొలామీల సాంప్రదాయక ఆభరణాలు, షాండీ, గిరిజన పంచాయతీ విధానం, భీమాయక్, గుస్సాడ దేవత ఆలయాలు, సవరలు, గోండుల సమాధులు, ఇనుము, లక్క, కాల్చిన మట్టి (టెర్రకొట్ట), ఇత్తడి బొమ్మలు, నవరత్నాలను శుద్ధి చేసే పరికరాలు మొదలైనవి ప్రదర్శనలో ఉన్నాయి.

దృశ్య శ్రవణ విభాగంలో లఘు (చిత్ర) ప్రదర్శనశాల (మినీ ఆడిటోరియం), టచ్ స్క్రీన్ కంప్యూటర్ ఉన్నాయి. మినీ ఆడిటోరియంలో విద్యార్థులకు, అధికారులకు, శిక్షణలో ఉన్న ఐ.ఏ.ఎస్. (ఉన్నత) అధికారులకు ముందస్తు అనుమతితో 25–30 నిమిషాల నిడివి గల లఘు చిత్రాలను ప్రదర్శిస్తారు. ఇవి ఆయా గిరిజనుల జీవనశైలి, సాంస్కృతిక విశేషాల మీద చిత్రించినవి. దేశంలో 18 రాష్ట్రాల్లో ఉన్న గిరిజన సంగ్రహాలయాల్లో ప్రదర్శనకు ఉంచిన వస్తు విశేషాలను టచ్ స్క్రీన్ కంప్యూటర్‌లో ఎవరికి వారు చూసుకునే వెసులుబాటు కల్పించారు.

సంగ్రహాలయంలో ప్రవేశించగానే సందర్శకులను గోండు గిరిజనుల ఎద్దుల బండి స్వాగతిస్తుంది. ఆ తరువాత కనిపించే 'మేరియ బలి' దృశ్య రూపం ఆసక్తిని రేపేట్టుగా ఉంది. ఉత్తరాంధ్రలో నివసించే ఖోందులు రెండు శతాబ్దాల క్రితం రెండు సంవత్సరాలలోపు వయసుండే ఒక మాల బాలున్ని కొని 18 సంవత్సరాలు ఊరిలో పెంచి, తరువాత సంతానం, పాడి పంటల అభివృద్ధి కోసమని ఆ బాలున్ని బలిచ్చేవారట. ఆ సంస్కృతిని బ్రిటిష్‌వారే బహిష్కరించారు. సంగ్రహాలయం మూడవ అంతస్థులో 'సమాచార గ్యాలరీ' ఉంది. ఇందులో జిజ్ఞాసువులు, పరిశోధకులకు అవసరమైన రాష్ట్ర గిరిజనుల జనాభా, వారి వృత్తులు, ప్రాంతాలు తదితర అధికారిక అంకెల సమాచారం లభిస్తుంది. సంగ్రహాలయం మొదటి, రెండవ అంతస్థుల స్తంభాల నలుమూలలను వెదురు బద్దలతో అలంకరించి వాటి మధ్య గిరిజన జీవన సంస్కృతులకు సంబంధించిన ఫోటోలను, వేట విధానాలకు సంబంధించిన పెయింటింగ్‌లను ప్రదర్శనకు పెట్టారు. ఈ స్తంభాల మధ్యగల నాలుగేసి దూలాల స్థానంలో ఉత్తరాంధ్ర సవరలు తదితర గిరిజనులు పెళ్ళిళ్ళు, పండుగల్లో ఉపయోగించే ముఖతొడుగులను (మాస్కులు) అలంకరించారు. రెండవ అంతస్థు మెట్లు ఎక్కగానే నాయకపోడు గిరిజనుల మాస్కులు కన్పిస్తాయి.

సంగ్రహాలయం భవనం ముఖ ప్రాంగణం సవరల సాంప్రదాయక పెయింటింగ్‌లో కనిపించే వివిధ చిత్రాలతో అలంకరించబడింది. ప్రాంగణం కుడివైపు గోండుల గుస్సాడి నృత్యం, ఎడమవైపు కోయల కొమ్ము నృత్యం శిల్పాలు ప్రదర్శనకుంచారు. ముఖ ప్రాంగణం ముందున్న ఖాళీ స్థలంలో సమ్మక్క–సారలమ్మల గద్దెలు, మైసమ్మ, నిశాని దేవతలు, ఆకిపేన్, పెర్సాపేన్, పెదదేవుడు తదితర దేవతల నిజ ఆలయాల విగ్రహాల ప్రతిరూపాలను ప్రతిష్టించారు. కళా ప్రాంగణంలో 6 గిరిజన గుడిసెలు, కార్యక్రమాలు నిర్వహించుకునే షామియానా గద్దె, ఊయల, ముఖ్యమైన గిరిజనుల పరిచయ బోర్డులు తదితర ఏర్పాట్లున్నాయి.

– ద్యావనపల్లి సత్యనారాయణ, m : 94909 57078
e: dyavanapalli@gmail.com

*('తెలంగాణ కొత్త విహార స్థలాలు' పుస్తకం నుంచి)*

*ప్రతులకు: తెలంగాణ రిసోర్స్ సెంటర్, చంద్రం 490, వీధి నెం. 12, హిమాయత్‌నగర్, హైదరాబాద్–29. తెలంగాణ. వెల: రూ. 100*




అనగా అనగా ఒక ఊళ్ళో ఒక పేదవాడు ఉండేవాడు. ఒకసారి అతనికి వారం రోజులపాటు తినడానికి బుక్కెడు బువ్వకూడా దొరకలేదు. ఆకలితో నకనకలాడిపోయాడు. పొరుగునే ఉన్న ఒక ధనవంతుడి ఇంటికి వెళ్ళి...

"దొరా! కడుపు కాలుతోంది. తినడానికింత ఏదైనా పెట్టు" అన్నాడు. ఆ ధనవంతుడు విసుక్కుంటూ ఒక రొట్టెముక్క తెచ్చాడు. దానిని పేదవాడి మొహంమీదికి విసిరేస్తూ...

"ఇది తీసుకొని నరకానికి తగలడు" అన్నాడు.

ఆ పేదవాడు రొట్టెముక్క తీసుకొని నరకానికి వెళ్ళిపోయాడు. నరకం వీధి తలుపు ముందు ఒక ముసలి యమదూత కూర్చొని ఉన్నాడు. పేదవాడి చేతిలోని రొట్టెను చూడగానే యమదూతకు నోరూరింది. ఆ రొట్టె తన కియ్యమని అడిగాడు. పాపం పేదవాడు మారుమాట్లాడకుండా ఇచ్చేశాడు. ఆ యమదూత పేదవాడికి ఒక మర (గిర్ని)ను ఇచ్చాడు.

"ఇది మహిమగల మర. నువ్వు ఏది కోరుకుంటే అది ఇస్తుంది. మాట వరసకి నీకు అన్నం కావాలనుకో –

మహిమగల మరా, నాకు అన్నం కావాలి.

నా ఒక్కడికి అన్నం ఇయ్యి. తరవాత ఇంక ఆపెయ్యి"

అంటూ మెల్లగా గుసగుసలాడాలి. అయితే నీకు ఎంత కావాలో ఖచ్చితంగా చెప్పాలి. లేకపోతే చిక్కుల్లో పడతావు" అంటూ హెచ్చరించాడు యమదూత.

కొద్దికాలంలోనే ఆ పేదవాడి ఇల్లు కలకలలాడసాగింది. అతని ఇంట్లో దేనికీ కొదువ ఉండేదికాదు. ఒకనాడు అతని దగ్గరికి పొరుగింటి ధనవంతుడు వచ్చాడు.

"యాభై బంగారు నాణాలు ఇస్తాను. నీ మర నాకిచ్చెయ్" అన్నాడు. పేదవాడు మారుమాట లేకుండా ఇచ్చేశాడు. ఆ ధనవంతుడు మరను తీసుకొని పరుగులాంటి నడకతో ఇంటికి వచ్చాడు. అతనికి రొయ్య పులుసంటే ప్రాణం. మరను బల్లమీద



పెట్టి –

"రొయ్యల పులుసు ఇవ్వు" అంటూ గొంతు చించుకొని అరిచాడు.

మరలోంచి రొయ్యల పులుసు రాసాగింది. కొద్దిసేపట్లోనే అతని ఇల్లంతా రొయ్యల పులుసుతో నిండిపోయింది. ధనవంతుడు 'ఆపు – ఆపు' అని అరుస్తున్నా ఆ మర ఆపలేదు. ధనవంతుడు పులుసులో మునిగిపోసాగాడు. ఎలాగో లాగా ఈదుకుంటూ బయటపడ్డాడు. పేదవాడి దగ్గరకు పరిగెత్తుకెళ్ళి –

"నీ మర నాకొద్దు. తీసేసుకో" అన్నాడు.

పేదవాడు మారు మాటాడకుండా తీసేసుకున్నాడు.

ఈ మర మహిమ గురించి ఊరూర పాకిపోయింది. ఒకసారి ఒక సముద్ర వ్యాపారి పేదవాడి దగ్గరకు వచ్చాడు. అతడు ఓడలలో దేశ దేశాలు తిరిగి ఉప్పు వ్యాపారం చేస్తాడు.

"ఈ మర ఉప్పు అడిగితే ఇస్తుందా?" అని అడిగాడు.

"ఎందుకివ్వదు. నిక్షేపంగా ఇస్తుంది" అన్నాడు పేదవాడు.

"అయితే వెయ్యి బంగారు నాణాలు ఇస్తాను. ఈ మర నాకియ్యి" అన్నాడు.

పేదవాడు మారు మాటాడకుండా ఇచ్చేశాడు. ఆ వ్యాపారి మరను తీసుకొని తన నౌకలోకి వెళ్ళి పోయాడు. నౌకనిండా ఉప్పునింపుకుంటే బోలెడంత లాభం గడించవచ్చునని ఉబలాట పడ్డాడు. అతడు మరను చూసి –

"ఉప్పు తయారు చెయ్యి" అని గావుకేక పెట్టాడు.

మర తిరగసాగింది. ఓడంతా ఉప్పుతో నిండి పోతోంది. ఉప్పు బరువుకు ఓడ మెల్లగా మునిగిపోతోంది. వ్యాపారి ప్రాణభయంతో గజగజలాడి పోయాడు. 'ఆపు ఆపు' అని దిక్కులు పిక్కటిల్లేలా అరిచాడు. కానీ ఏం లాభం లేకపోయింది. చివరికి ఉప్పు బరువుకు ఓడ మునిగిపోయి, సముద్రం అడుగుకు చేరిపోయింది. అక్కడ ఆ మర ఇంకా తిరుగుతూనే ఉంది. ఎందుకంటే ఎంత ఉప్పు కావాలో దానికి ఆ వ్యాపారి మెల్లిగా చెప్పలేదు కదా! అందుకే సముద్రం నీరు ఉప్పుగా ఉంటుంది.

ఇది కట్టుకథ మాత్రమే! నిజమని నమ్మకండి! సముద్రం నీరు ఉప్పుగా ఎందుకుంటుదో మీకు మీ మాస్టారు చెప్పే ఉంటారు. ఆయన చెప్పిందే నిజం.

–ఎస్. శ్రీనివాసరావు

(ఒక జానపద కథ ఆధారంగా)



# డిసెంబర్ 2న కాలుష్య నియంత్రణ దినోత్సవం

పెరుగుతున్న కాలుష్యం వల్ల కలిగే సమస్యపై అవగాహన పెంచడానికి డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం జరుపుకుంటారు. 1984 డిసెంబర్ 2న భోపాల్ గ్యాస్ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం జరుపుతున్నారు.

నేడు ప్రపంచం మొత్తం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కాలుష్యం. పర్యావరణ కాలుష్యంతో ప్రపంచం పోరాడుతుంది. కాలుష్యాన్ని ఘన, ద్రవ, వాయువు లేదా పర్యావరణానికి వేడి, ధ్వని మొదలైన ఏ విధమైన శక్తితో అయినా కలిపి నిర్వచించవచ్చు. క్రాకర్లు పేలడం, రోడ్లపై నడుస్తున్న వాహనాలు, బాంబు పేలుడు, పరిశ్రమల ద్వారా వాయువుల లీకేజీ వంటి కాలుష్యానికి కారణమయ్యే అనేక అంశాలు ఉన్నాయి. కాలుష్య సమస్య రోజురోజుకు పెరుగుతోంది. కాలుష్యం స్థాయిని తగ్గించడానికి ప్రభుత్వం, ప్రజలు ఆలోచనలు, ప్రణాళికలను రూపొందించాలి. నీరు, గాలి, నేల, శబ్దం వంటి వివిధ కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమలలో ప్రజలకు అవగాహన కల్పించడం. పర్యావరణాన్ని ప్రభావితం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడు కోవడం ప్రధాన లక్ష్యం.



ప్రపంచంలో ఇప్పటి వరకు జరిగిన దారుణమైన విషాదం భోపాల్ గ్యాస్ లీకేజ్ ఘటన. ఇందులో విషపూరిత వాయువు 'మిథైల్ ఐసోసైనేట్ (ఎంఐసి)' లీకేజ్ అయ్యింది. 5,00,000 మందికి పైగా ప్రజలు విష వాయువుకు గురయ్యారు. సుమారు 2,259 మంది వెంటనే మరణించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం 25,000 మంది మరణించినట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్త చరిత్రలో ఇది అతిపెద్ద పారిశ్రామిక విపత్తుగా గుర్తించబడింది.

ఇటువంటి సంఘటలను ఎదుర్కోవడానికి ఢిల్లీలో భారత ప్రభుత్వం వివిధ చట్టాలు చేసింది. రహదారిపై నడుస్తున్న వాహనాలను తగ్గించింది. సరి, బేసి చేసింది. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి (ఎన్‌పిసిబి) ప్రధాన పాలకమండలి, పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను పాటిస్తున్నాయో లేదో తెలుసుకోవడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. పారిశ్రామిక విపత్తును నియంత్రించడం, కాలుష్య స్థాయిని తగ్గించడం. కాలుష్యాన్ని నియంత్రించడానికి, నిరోధించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు వివిధ చట్టాలను తయారు చేస్తున్నాయి.

### భారత ప్రభుత్వం తీసుకున్న నివారణ చర్యలు

భారతదేశంలో కాలుష్యాన్ని నియంత్రించడానికి, నివారించడానికి భారత ప్రభుత్వం వివిధ చర్యలు, నియమాలను ప్రారంభించింది.


- 1974 నీటి (కాలుష్య నివారణ – నియంత్రణ) చట్టం.
- నీరు 1977 (కాలుష్య నివారణ – నియంత్రణ) సెస్ చట్టం.
- గాలి (కాలుష్య నివారణ – నియంత్రణ) 1981 చట్టం
- పర్యావరణం (రక్షణ) 1986 నియమాలు
- 1986 పర్యావరణ (రక్షణ) చట్టం
- 1989 యొక్క ప్రమాదకర రసాయన నియమాల తయారీ, నిల్వ మరియు దిగుమతి
- 1989 యొక్క ప్రమాదకర వ్యర్థ (నిర్వహణ-నిర్వహణ) నియమాలు
- ప్రమాదకర సూక్ష్మ జీవుల తయారీ, నిల్వ, దిగుమతి, ఎగుమతి మరియు నిల్వ జన్యుపరంగా ఇంజనీరింగ్ చేసిన జీవులు లేదా కణాల నియమాలు 1989
- జాతీయ పర్యావరణ ట్రిబ్యునల్ చట్టం 1995
- రసాయన ప్రమాదాలు (అత్యవసర, ప్రణాళిక, సంసిద్ధత మరియు ప్రతిస్పందన) 1996 నియమాలు
- బయో మెడికల్ వేస్ట్ (మేనేజ్‌మెంట్-హ్యాండ్లింగ్) 1998 నియమాలు
- రీసైకిల్ ప్లాస్టిక్స్ తయారీ – వినియోగ నియమాలు 1999
- ఓజోన్ క్షీణించే పదార్థాలు (నియంత్రణ) 2000 నియమాలు
- శబ్దకాలుష్యం (నియంత్రణ – నియంత్రణ) 2000 నియమాలు
- మున్సిపల్ సాలిడ్ వేస్ట్ (మేనేజ్‌మెంట్ – హ్యాండ్లింగ్) 2000 నియమాలు
- బ్యాటరీలు (నిర్వహణ – నిర్వహణ) 2001 నియమాలు.
- 2006 మహారాష్ట్ర బయో-డిగ్రేడబుల్ గార్బేజ్ (కంట్రోల్) ఆర్డినెన్స్
- పర్యావరణ ప్రభావ అంచనా 2006 నోటిఫికేషన్

### కాలుష్యాన్ని తగ్గించడానికి వివిధ మార్గాలు


- ఘన వ్యర్థాలను శుద్ధి చేయడం మరియు నిర్వహించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు.
- జీవరసాయన వ్యర్థాల సౌకర్యం ద్వారా, వ్యర్థ కాలుష్యం యొక్క పునర్వినియోగాన్ని తగ్గించవచ్చు.
- ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శుద్ధి చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు.
- స్వచ్ఛమైన అభివృద్ధి యంత్రాంగం ప్రాజెక్టు ద్వారా పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించవచ్చు.

ఇందులో మనం కూడా పాల్గొని పర్యావరణాన్ని పరిశుభ్రంగా, వ్యాధి రహితంగా ఉంచుదాం. పరిశుభ్రమైన పర్యావరణం జీవితాన్ని సంతోషంగా గడపడానికి సహాయపడుతుంది.


– దక్కన్‌న్యూస్





**గాంధీజీ**
రచన : డా. నాగసూరి వేణుగోపాల్
ప్రచురణ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జన ప్రతిష్ఠాన్
వెల : రూ. 100
ప్రతులకు : నవోదయ బుక్ హైస్, కాచిగూడ,
ఫోన్ : 040-24652387




**Ensuring Sustainability in Forestry**
Writer : H S Gupta, M. Yadava . DK Sharma . AM Singh
Published : TERI
Copies Available with :
Ph : 24682100 or 41504900
teripress@teri.res.in
www.teriin.org



**మా బడి కతలు (బాల సాహిత్యం)**
రచన : గరిపెల్లి అశోక్
సంపాదకులు : డా. పత్తిపాక మోహన్
వెల : రూ. 80
ప్రతులకు : గరిపెల్లి సరోజని, 4040 ఎంఎల్ఆర్ రెసిడెన్సీ, సిద్ధార్థ స్కూల్ పక్కన, శ్రీనివాస్ నగర్, సిద్దిపేట . ఫోన్ : 9441701088





**Khas Mahal to Taj Mahal**
with over 250 Colour Illustrations
Published : World City Tourism Pvt. Ltd., Sana Apartment, Irram Manzil Colony, Near Taj Deccan Hotel, Hyderabad - 500082



**వేణు నాదం**
రచన : డా. నాగసూరి వేణుగోపాల్
ప్రచురణ : నాగసూరి డిజిటల్
వెల : రూ. 200
ప్రతులకు : నవోదయ బుక్ హైస్,
కాచిగూడ, ఫోన్ : 040-24652387




**Climate Resilient Urban Ecosystems**
Published : Telanana State Forest Department KBR National Park, Hyderabad Circle. Jubilee Hills, Hyderabad.
Ph : 040-23555463





**అర్ధళం (నా జీవనం నాటకరంగం)**
రచన : శేషభట్టర్ నరసింహాచార్యులు
ప్రచురణ : చిన్ని పబ్లికేషన్స్ - నాగర్ కర్నూల్
వెల : రూ. 100
ప్రతులకు : 949016755.
ప్రముఖ పుస్తక కేంద్రాలలో





**Gor Banjara**
Edited by : Dr. Dhananjay Naik Mood
Dr. Surya Dhananjay
Rs : 999
Copies Available with :
12-5-55/1/T-2, Samskruthi Heaven Apts, Vijayapuri, Tarnaka, Secunderabad - 500 017.
Ph : +91 99499 96902





**కథ - 2019**
సంపాదకులు : వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్
వెల : రూ. 125
ప్రచురణ : కథా సాహితీ
ప్రతులకు : విశాలాంధ్ర, నవచేతన, నవోదయ, నవతెలంగాణ
పుస్తక కేంద్రాలలో లభించును





**సెల్ఫ్ లాక్‌డౌన్ (కరోనా కవిత్వం)**
రచన : వనపట్ల సుబ్బయ్య
ప్రచురణ : నేల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక
వెల : రూ. 200
ప్రతులకు : భార్గవి హేయిర్ స్టైల్, నల్లవెల్లి రోడ్, బస్టాండ్ వద్ద, నాగర్ కర్నూల్.



**నిర్మల్ జిల్లా - సాహిత్య చరిత్ర**
రచన : తుమ్మల దేవరావ్
ప్రచురణ : తెలంగాణ సాహిత్య అకాడమి
వెల : రూ. 50
ప్రతులకు : కళాభవన్, రవీంద్రభారతి ప్రాంగణం, హైదరాబాద్ . ఫోన్ : 040-29703142




**సోవియట్ సాహిత్య భాస్కరులు**
రచన : డాక్టర్ యస్. జతిన్ కుమార్
ప్రచురణ : నిశాంత్ ప్రచురణలు - హైదరాబాద్
వెల : రూ. 150
ప్రతులకు : నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్
ఫోన్ : 040-24652387




# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ


హైదరాబాద్ (Regd. 720/1982)





## బాలచెలిమి

పిల్లల వికాస పత్రిక


### తెలంగాణ బడి పిల్లల కథలు




పిల్లలకు అత్యంత ఆనందానిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు – ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం. పిల్లలలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాల సాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. **'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ'** తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో వెలువరించింది.









10 పుస్తకాల సెట్ ధర రూ.330 • తగ్గింపు ధర రూ. 300


**ప్రతులకు**


అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.
మరియు
'భూపతి సదన్' 3-6-716,
స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88

*email: edit.chelimi@gmail.com*
*website : www.balachelimi.com*





## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు



DECCAN LAND, Telugu Monthly Magazine 1st - December - 2020, ISSN 2581-3188
Postal Dates: 28th & 29th Every Month
RNI Regn. No. APTEL/2012/46784
Postal Permission, RNP/HD/1167/2018-2020

# CENTRAL BOOK SHOP

**ABIDS**
5-9-186,Behind SBH(H.O)
Gunfoundry,Hyd-1.
Ph: 66468646,23203108

**AMEERPET**
Lane Opp.Green Park Hotel,
Hyderabad.
Ph: 2340 0789

CBS Global Service
CENTRAL BOOK SHOP
ABIDS / AMEERPET

- SCHOOL BOOKS
- GENERAL BOOKS
- STATIONARY & GIFTS




Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar